

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కరీంనగర్ : fb.com/vaartha Digital

Published from Karimnagar, Warangal, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-11-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 289 పేజీలు: 8+16 వెల: 6.50

చెక్‌బౌన్స్ కేసు.. బండ్ల గణేశ్‌కు యేడాది జైలు 3

ఆర్థిక సంక్షోభంలో భారత్: రాహుల్ 5

షెంజెన్‌లో పుతిన్‌కు రెడ్ కార్పెట్

ట్రంప్-జిన్‌పింగ్‌తో షేక్‌హ్యాండ్

నేడు రష్యా-చైనా-అమెరికా అధ్యక్షుల త్రైపాక్షిక భేటీ

ఆ ముగ్గురూ చేతులు కలిపారు!

షెంజెన్, నవంబరు 18: తమ అధికారిక చర్చలకు ముందు ఒక అద్భుతమైన దౌత్య క్షణంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ బుధవారం చైనాలో తొలిసారిగా కలిసి కనిపించారు. షెన్‌జెన్‌లో జరిగిన >>2



షెంజెన్‌లో బుధవారం అగ్రదేశాధినేతలు ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్

డీలిమిటేషన్ బిల్లు మరోసారి ప్రవేశపెట్టేయత్నం

ఈసారి మూడింట రెండు వంతుల మెజారిటీ లభించవచ్చని అంచనా

23 నుంచి 3 రోజులు ప్రత్యేక పార్లమెంటు?



న్యూఢిల్లీ, నవంబరు 18: నియోజకవర్గాల పునర్విభజన బిల్లునుమరోసారి పార్లమెంటు ముందుకు తెస్తోంది కేంద్రంలోని ఎన్డీయే సర్కారు. ఇందుకోసం ఈనెల 23,24,25 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి బిల్లును ఎలాగైనా ఆమోదింపచేసుకోవాలని తాపత్రయ పడుతోంది. గత ఏప్రిల్ 17న జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ బిల్లుకు ఆమోదం పొందలేకపోయిన ఎన్డీయే ప్రభుత్వం ఈసారి ఈమూడురోజుల సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసుకోవాలనిచూస్తోంది. ప్రస్తుతం రాష్ట్రాలస్థానాలను 50%పెంచే ఫార్ములాపైనే తర్జనబర్జనలు కొనసాగుతున్నాయి. >>2

ఎపి జలదోపిడికి

రేవంత్ సాయం

నాగార్జునసాగర్ నుంచి అనుమతి లేకుండా 9 టిఎంసిల నీరు తరలించే కుట్ర

యేడాదిగా సారంగం తవ్వుతున్నా తెలియదా?

ప్రజా ఉద్యమం తప్పదు: కెటిఆర్



బుధవారం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కెటిఆర్

హైదరాబాద్,నవంబరు18,ప్రభాతవార్త: నాగార్జున సాగర్‌లో భారీ సొరంగం నిర్మించి తెలంగాణ నీటి హక్కులను దెబ్బతీస్తూ ఆంధ్రప్రదేశ్ జలదోపిడీకి పాల్పడే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. తాగునీటి పథకం పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా డెడ్ స్టోరేజ్ నుంచి 9 టీఎంసీల నీటిని తరలించేందుకు కుట్ర జరుగుతున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన >>2

ఎపిని ఎప్పుడో అడ్డుకొన్నాం

సాగర్ నీటి తరలింపుపై అభ్యంతరాలు చెప్పాం

నెహ్రూ, సోనియాపై విమర్శలు చేయడమా?



అది కెటిఆర్ కృతఘ్నతారాహిత్యమే: మంత్రి ఉత్తమ్ బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయాన్ని విస్మరించి ఆమెపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ వ్యాఖ్యలు చేయడం కృతఘ్నతారాహిత్యం అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. సోనియా గాంధీ సంకల్పం లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదే కాదని, ఈ విషయాన్ని కెసిఆర్ కూడా శాసనసభలో చెప్పారని గుర్తుచేశారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన బీఆర్ఎస్ నాయకత్వం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. సోనియా గాంధీ పుస్తకంలో తెలంగాణ ప్రస్తావన ఉందా, లేదా అన్నది అసలు విషయం కాదు. తెలంగాణ ఏర్పాటు కోసం ఆమె తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని గుర్తుంచుకోవాలి. రాష్ట్రం ఏర్పడిన తరువాతే కేటీఆర్ కుటుంబానికి తెలంగాణలో పదవులు వచ్చాయి. ఆ విషయాన్ని మరిచి, తెలంగాణ ఇచ్చిన నాయకురాలిపై విమర్శలు చేయడం బీఆర్ఎస్ నాయకుల నైజాన్ని బయటపెడుతోంది అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు.మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూపై కెటిఆర్ చేసిన వ్యాఖ్యలనూ మంత్రి తప్పుబట్టారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన నెహ్రూ కృషిని కెటి ఆర్ తక్కువ చేసి మాట్లాడటం విడ్డూరమన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి సుమారు 21 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న నాగార్జునసాగర్ ఒక అద్భుతమైన >>2

చలి పంజా

సంగారెడ్డిలో 11.3°కి కనిష్ట ఉష్ణోగ్రత

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: తెలంగాణలో కనిష్ట ఉష్ణోగ్రతలు దారుణంగా నమోదవుతుండటంతో చలి తీవ్రత పెరిగిపోయింది. రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో 11.10 డిగ్రీలకు లోపుకు ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. అత్యల్పంగా సంగారెడ్డి జిల్లాలో



11.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే రంగారెడ్డిలో 11.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత >>2



బుధవారం కొలంబియా వర్సిటీలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ

రాజకీయాల్లో మోడీ ప్రత్యేకం

కొలంబియా వర్సిటీలో రాహుల్ కీలక వ్యాఖ్యలు

న్యూయార్క్, నవంబరు 18: రాజకీయ నాయకుల్లో నరేంద్రమోడీ అందరికన్నా భిన్నమైన వ్యక్తి, అందుకే ప్రత్యేక గుర్తింపు సాధించాడని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కొలంబియా యూనివర్సిటీలో విద్యార్థుల సమ్మేళనంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, రాజకీయాల్లో ఇతరులతో పోటీ పడటం కన్నా మనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సృష్టించుకోవడం ముఖ్యమని అన్నారు. ఇతర రాజకీయ నాయకుల కన్నా మోడీ భిన్నమైన వ్యక్తి అని వ్యాఖ్యానించారు. తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సృష్టించుకున్న రాజకీయ నాయకుడిగా మోడీని అభివర్ణించారు. తన భారత్ జోడో యాత్ర గురించి ప్రస్తావిస్తూ "మీరు నాతో పోటీ పడాలంటే 4000 కిలోమీటర్లు నడవాలి. అయితే, మీరు 4000 కిలోమీటర్లు నడిస్తే, నన్ను కాపీ చేసినట్లు ప్రజలు అంటార్ను" అని అన్నారు. రాజకీయాల్లో ప్రేమ, నిజాయితీ కూడా శక్తివంతమైన ఆయుధాలే అని అన్నారు.

ప్రత్యేక పార్లమెంటు?

>> 1971 జనాభా లెక్కల ప్రకారమే ఈ విభజన ఉండాలని రాష్ట్రాలుకూడా పట్టుబడుతున్నాయి.ఎన్డీయే కూడా ఇందుకు సుముఖంగానే ఉండటంతోప్రస్తుతం ఉన్న 543 నియోజకవర్గాలను 850 నియోజకవర్గాలకు పెంచేందుకుకేంద్రం కసరత్తులు పూర్తిచేసింది. అయితే మెజార్టీపరంగా పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదం పొందాలంటే ఎన్డీయేకు సంఖ్యాపరంగా మద్దతు అవసరం అవుతుంది. ప్రస్తుతం ఎన్డీయే బలం పార్లమెంటులో 320గా ఉంది. నియోజకవర్గాల సంఖ్యను పెంచేందుకు 361 మంది సభ్యుల మద్దతు అవసరం అవుతుంది. అందువల్ల కలిసివచ్చే విపక్షాలను కలుపుకునే పనిలో ఇపుడు పూర్తిస్తాయిలో ఎన్డీయే నిమగ్నం అయింది. ఈ నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకుఅ న్యాయం జరిగితే సహించేదిలేదని ఈ రాష్ట్రాలు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం చెన్నైలో దక్షిణాది రాష్ట్రాలన్నింటితోనూ ఆనాటి డిఎంకె ముఖ్యమంత్రి స్టాలిన్‌ప్రత్యేక సదస్సు నిర్వహించి ఏకాభిప్రాయ సాధన కూడా చేసారు. అలాగే దక్షిణాదిరాష్ట్రాల్లో ఉన్న స్థానాలను యదాత థంగా కొనసాగించే ప్రతిపాదన కూడా ఉంది. అయితే ఇందుకు దక్షిణాది రాష్ట్రాల అభిప్రాయం కూడా తప్పని సరి అవుతుంది.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమంలో ముందున్నాం

ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపించాం

రాజకీయంగా అవకాశాలు కల్పించాం

పార్లమెంటరీ కమిటీ సమావేశంలో సిఎం రేవంత్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు18: షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. బుధవారం ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో ముఖ్యమంత్రితో షెడ్యూల్డు కులాలు, తెగల సంక్షేమంపై ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ భేటీ అయింది. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ డాక్టర్ ఫగ్గన్ సింగ్ కులస్తేతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి గారు వివరించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు. శాసనసభ స్పీకర్‌గా, మంత్రులుగా దళితులకు రాజకీయంగా సముచిత అవకాశం కల్పించామన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో పాటు వివిధ కార్పొరేషన్లలో అనేక అవకాశాలు కల్పించిన విషయాలను ప్రస్తావించారు. వందేళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా దళితుడికి అవకాశం కల్పించామని, ఉస్మానియాతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ఐఐఐటీలలో ఎస్సీ, ఎస్టీలకు వీసీలుగా అవకాశాలు ఇచ్చామని వివరించారు. అర్హత, అవకాశం ఉన్న ప్రతి చోట ఎస్సీ, ఎస్టీలకు స్థానం కల్పించామని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలోనూ వారినే ప్రాధాన్యతగా తీసుకున్నామని వివరించారు. సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ నిధులకు సంబంధించి 50 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీల కోసం ఖర్చు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని గుర్తుచేశారు. వర్గీకరణ అమలు చేయడం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపై ముఖ్యమంత్రిని కమిటీ సభ్యులు అభినందించారు. సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు రవి, తాపీర్ గావ్, హరీశ్ చంద్ర మీనా, అనిల్ ఫిరోజియా, అరుణ్ కుమార్, దగ్గుమల్ల ప్రసాద రావుతో పాటు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీగణేశ్‌తో పాటు పలువురు శాసనసభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చలి పంజా

>>నమోదు అవుతుంది. కామారెడ్డి జిల్లాలో 11.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అటు వికారాబాద్‌లో 11.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మరో 25 జిల్లాల్లో 12 నుండి 15 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదే విధంగా మహబూబ్‌నగర్‌లో 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయింది. కాగా ఈ నెల 20 నుంచి రాష్ట్రంలో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలిగాలుల ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ శివారు ప్రాంతాలైన పటాన్‌చెరులో 12.4, రాజేంద్రనగర్‌లో 13.0 డిగ్రీలు నమోదయ్యాయి. అలాగే శివ్వంపేటలో 13.3, ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో 13.4, తిర్యాణిలో 13.6, కెరమెరి, వాంకిడి మండలాల్లో 15.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు పడిపోయాయి. తెల్లవారుజామున ప్రధాన రహదారులను దట్టమైన పొగమంచు కప్పేస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటల వరకు చలి తీవ్రత తగ్గకపోవడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు స్వెట్టర్లు, మాస్కులు ధరించి బయటకు వస్తున్నారు. పగటిపూట గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా తగ్గుముఖం పట్టడంతో మధ్యాహ్నం వేళల్లో సైతం చల్లని గాలులు వీస్తున్నాయి.

నేడు సిద్దిపేట జిల్లాలో సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

రూ.544.11 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

హైదరాబాద్,నవంబరు18,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం (నవంబర్ 19న) సిద్ధిపేట జిల్లాలో పర్యటించనున్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సిఎం ప్రారంభించనున్నారు. సిద్ధిపేట జిల్లా పర్యటనలో రూ.451.13 కోట్ల అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపనలు చేయనున్నారు. రూ..92.98 కోట్లతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. దుబ్బాక, సిద్ధిపేట నియోజకవర్గాల్లో రూ.200 కోట్ల చొప్పున నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సిఎం శంకుస్థాపన చేయనున్నారు. జిల్లాలోని ఏడు ప్రభుత్వ పాఠశాలల్లో రూ.15.44 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, రూ.13.50 కోట్లతో ఆరు తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. చిన్నకోడూరు మండలంలో రూ.7.50 కోట్లతో, దౌల్తాబాద్ మండలంలో రూ.7.80 కోట్లతో నిర్మించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూళ్లకు శంకుస్థాపన చేయనున్నారు. జనగామ నియోజకవర్గంలో రూ.6.89 కోట్లతో నిర్మించనున్న మూడు విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేయనున్నారు. సిద్ధిపేట జిల్లాలో రూ.54.67 కోట్లతో నిర్మించిన 14 విద్యుత్ సబ్ స్టేషన్లను సిఎం ప్రారంభించనున్నారు. కొమురవెల్లి మల్లన్న ఆలయంలో రూ.14.35 కోట్లతో నిర్మించిన వసతి సత్రాన్ని, రూ.12 కోట్లతో నిర్మించిన క్యూ కాంప్లెక్స్‌ను ప్రారంభించనున్నారు. రూ.6.50 కోట్లతో నిర్మించిన 53 గ్రామ మహిళా సంఘాల భవనాలను, రాయపోల్ మండలంలో రూ.3.87 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ భవనాన్ని, గజ్వేల్‌లో రూ.1.59 కోట్లతో నిర్మించిన విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయాన్ని సిఎం ప్రారంభించనున్నారు.

వారం - వర్జ్యం

19-11-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
కార్తీక మాసం, దక్షిణాయణం,
శరదృతువు, శుక్లపక్షం, విశాఖ కార్తె,
తి.నవమి ఉ.7.05, న. పూర్వాభాద్ర పూర్తి
వ.మ.12.47-మ.2.26
దు.ఉ.9.59 -ఉ.10.44,2.మ.2.31-మ.3.16,
రాహు.మ.1.30-3.00
శుభ స. ఉ.11.00-ఉ.11.30

వారఫలం

మేషం : జీవిత భాగస్వామితో విభేదాలు రాకుండా సామరస్యంగా ఉండేటట్లు మెలగడం అన్ని విధాలా మంచిది. వాహనయోగం.

వృషభం : ఇళ్లకు సంబంధించిన అగ్రిమెంట్లు విషయాలలో చాలా జాగ్రత్త వుండండి. ఆలోచించి ముందుకు వెళ్ళండి.

మిథునం : బాధ్యతలు సమర్థవంతంగా నెరవేర్చి పలువురి ప్రశంసలు పొందుతారు. నూతన పెట్టుబడులు వాయిదా వేయండి.

కర్కాటకం : ఆకస్మిక ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. అవి ఉపకరిస్తాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

సింహం : భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. చాకచక్యంగా వ్యవహరించి కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు.

కన్య : ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉంటుంది. ఆస్తి వివాదాలు ఏర్పడి చికాకులు పెడతాయి. వృత్తిలో ప్రోత్సాహం లభిస్తుంది.

తుల : సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. శ్రమకు తగిన ఫలితం కష్టమే. కోపతాపాలకు దూరంగా ఉండండి.

వృశ్చికం : ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి. షేర్లు క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

ధనుస్సు : గతంలో మీకు సహాయం చేసిన వారికి ఇప్పుడు మీరు మీ వంతు సహాయ సహకారాలు అందిస్తారు.

మకరం : కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు అనుకోకుండా బదిలీలు ఉంటాయి. తొందరపాటు నిర్ణయాలు వద్దు.

కుంభం : పారిశ్రామిక రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు ఉంటాయి. శుభవార్తలు అందుకుంటారు. పోటీ పరీక్షలలో పాల్గొంటారు.

మీనం : ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పుతుంది. దూర ప్రాంతాలలో ఉన్న మీ వారి క్షేమ సమాచారం అందుకుంటారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్

రేవంత్ సాయం

>> ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఏపీ జలదోపిడీకి సహకరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ వద్ద ఏడాదిగా సొరంగం తవ్వుతూ, విజయపురి సౌత్ వద్ద 510 అడుగుల దిగువన నీటిని తరలించేందుకు నిర్మాణాలు చేపడుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. 18 గంటలు పనిచేస్తానని చెప్పుకునే ముఖ్యమంత్రికి ఇంత పెద్ద ప్రాజెక్టు ఏడాదిగా జరుగుతున్న విషయం తెలియదా? ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారం ఇవ్వలేదా? నీటిపారుదల శాఖ అధికారులు నివేదికలు అందించలేదా? అని నిలదీశారు. ప్రభుత్వానికి తెలిసే ఈ వ్యవహారం జరుగుతోందని, తెలంగాణ నీటి ప్రయోజనాలను తాకట్టు పెట్టి చంద్రబాబు, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు.తాగునీటి పథకం పేరుతో 1,650 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మించి 9 టీఎంసీల నీటిని తరలించే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. పేరుకు తాగునీటి పథకమైనప్పటికీ, దాని ముసుగులో సాగునీటిని కూడా తరలించేందుకు కుట్ర జరుగుతోందన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, తెలంగాణకు చెందిన నీటి హక్కులను దెబ్బతీసే విధంగా ఈ నిర్మాణాలు చేపడుతున్నారని విమర్శించారు.గతంలో సమైక్య పాలనలో పోతిరెడ్డిపాడు వద్ద గండి కొట్టి శ్రీశైలం నుంచి నీటిని తరలించారని, ఇప్పుడు నాగార్జునసాగర్ వద్ద అదే తరహా జలదోపిడీకి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆనాడు ఆంధ్ర పాలకులు చేసిన ద్రోహం కంటే నేడు తెలంగాణకు జరుగుతున్న అన్యాయం మరింత తీవ్రమైనదని ఆవేదన వ్యక్తం చేశారు.నాగార్జునసాగర్ నుంచి డెడ్ స్టోరేజ్ నీటిని తరలించే ప్రయత్నాలు జరుగుతుంటే నల్గొండ జిల్లాకు చెందిన నీటిపారుదల శాఖ మంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ నీటి హక్కులకు నష్టం కలిగించే ఈ వ్యవహారానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ద్వారాలు తెరిచిందని, ముఖ్యమంత్రి వ్యక్తిగత బలహీనతలు దీనికి కారణమా అన్న అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. ఆదిత్యనాథ్ దాస్ అనే ఐఏఎస్ అధికారిని సాగునీటి సలహాదారుగా నియమించుకోవడంపై కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. తెలంగాణకు మిగిలిన 40 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాలకు కేటాయించాలని, ఏపీ చేపడుతున్న నీటి తరలింపును అడ్డుకోవాలని కేఆర్ఎంబీకి లేఖ రాశారా లేదా స్పష్టం చేయాలని అన్నారు.హైదరాబాద్‌తో పాటు పాలమూరు, నల్గొండ, ఖమ్మం జిల్లాల తాగునీటి అవసరాలకు కృష్ణా జలాల కేటాయింపులపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ఏపీ నీటి తరలింపుపై అక్టోబర్‌కు ముందే ప్రభుత్వం మేల్కొందా? కేఆర్ఎంబీ వద్ద కనీసం నిరసన తెలిపిందా? తెలంగాణకు నీటి హక్కులు కాపాడేందుకు ఏ కార్యాచరణ రూపొందించింది? అని ప్రశ్నించారు.కెఆర్ఎంబీలో తెలంగాణకు సరైన ప్రాతినిధ్యం లేకుండా పోయిందని, రాష్ట్ర హక్కుల గురించి మాట్లాడేవారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేయాలని, ఏపీ చేపడుతున్న అక్రమ నీటి తరలింపు ప్రాజెక్టును నిలిపివేయాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లో నీటి కొరత ఉందని ముఖ్యమంత్రి చెబుతుంటే, నీటిపారుదల శాఖ మంత్రి మాత్రం నీటి కొరత లేదని ప్రకటించడం ప్రభుత్వ గందరగోళానికి నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు. అక్టోబర్ నెలలో హైదరాబాద్‌లో సుమారు 2.50 లక్షల వాటర్ ట్యాంకర్లు బుక్ అయ్యాయని, రోజుకు దాదాపు 8 వేల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రజల నీటి కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. శ్రీశైలంలో డెడ్ స్టోరేజ్ పైన కేవలం 3.5 టీఎంసీల నీరు మాత్రమే తాగునీటి అవసరాలకు అందుబాటులో ఉన్న పరిస్థితుల్లో, నాగార్జునసాగర్ నుంచి 9 టీఎంసీల నీటిని తరలించే ప్రయత్నాలను ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు.

ఎపిని ఎప్పుడో అడ్డుకొన్నాం

>> ప్రాజెక్టు అని పేర్కొన్నారు. లక్షలాది ఎకరాల ఆయకట్టుకు ఆధారమైన ప్రాజెక్టు గురించి మాట్లాడే ముందు, పదేళ్ల పాలనలో తాము పూర్తి చేసిన సాగునీటి ప్రాజెక్టులేమిటో బిఆర్ఎస్ చెప్పాల్సి అని సవాల్ విసిరారు.సాగునీటి రంగంలో రూ.1.83 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్, ఆ వ్యయానికి తగిన ఫలితాలను రైతులకు అందించలేకపోయిందని ఉత్తమ్ ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, ఆర్డీఎస్ ఆధునికీకరణ, ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టుల పురోగతిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ సాగునీటి వ్యయంలో దాదాపు 75 శాతం గోదావరి బేసిన్‌కే కేటాయించి, కృష్ణా బేసిన్‌కు సుమారు 25 శాతమే వెచ్చించారని పేర్కొన్నారు. దీనివల్ల మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల రైతులకు అన్యాయం జరిగిందన్నారు.కృష్ణా జలాల విషయంలోనూ బీఆర్ఎస్ వైఖరి తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని మంత్రి విమర్శించారు. 811 టిఎంసి నీటిలో ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎంసిలు, తెలంగాణకు 299 టిఎంసిలు కేటాయించే నిష్పత్తికి గత ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. తమ ప్రభుత్వం మాత్రం పరీవాహక ప్రాంతం, సాగునీటి అవసరాలు, జనాభా తదితర అంశాల ఆధారంగా తెలంగాణకు 555 టీఎంసీలు రావాలని కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ ముందు వాదిస్తోందని వివరించారు.బిఆర్ఎస్ పాలనలో ఆంధ్రప్రదేశ్ 4,464 టిఎంసిల కృష్ణా జలాలను వినియోగించుకోగా, తెలంగాణ వినియోగం 1,993 టిఎంసిలకే పరిమితమైందని ఉత్తమ్ పేర్కొన్నారు. ప్రస్తుత జల సంవత్సరంలో అక్టోబరు 30 నాటికి ఆంధ్రప్రదేశ్ 98.16 టిఎంసిలు వినియోగించుకోగా, తెలంగాణ 122.74 టిఎంసిలు వినియోగించుకుందని చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని 2014లో ప్రకటించినప్పటికీ, దాని సమగ్ర ప్రాజెక్టు నివేదికను 2022లోనే సమర్పించారని, అనుమతుల సాధనలో జరిగిన జాప్యంతో ప్రాజెక్టు వ్యయం పెరిగిందని ఆరోపించారు.నాగార్జునసాగర్ జలాశయం నుంచి సుమారు 1.8 టిఎంసి నీటిని తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన తాగునీటి పథకంపై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తీవ్ర అభ్యంతరాలు తెలిపిందని మంత్రి వెల్లడించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తమ అభ్యంతరాలను పంపినట్లు చెప్పారు. తెలంగాణ నీటి హక్కులను ప్రభావితం చేసే ఏ పథకాన్నైనా వ్యతిరేకిస్తామని, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఉత్తమ్ స్పష్టం చేశారు.



ఇటలీలో అటిటెక్ ఛైర్మన్, సిఇఒ గియానీ లెట్టియరీతో సమావేశమైన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

ఆ ముగ్గురూ చేతులు కలిపారు!

>> ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ (ఎపిఇసి) సదస్సు సందర్భంగా, షీ, ఆయన భార్య పెంగ్ లియువాన్ ఆతిథ్యం ఇచ్చిన విలాసవంతమైన విందుకు ముందు రెడ్ కార్పెట్‌పై ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ క్షణం ఆవిష్కృతమైంది. నాయకులు గ్రూప్ ఫోటోకు ఫోజులివ్వడానికి ముందు, పుతిన్ రెడ్ కార్పెట్‌పై ట్రంప్, షీల వైపు నడిచారు. షీ చూస్తుండగా, ట్రంప్, పుతిన్ కరచాలనం చేసుకుని, ఒకరినొకరు పలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఒకరి భుజంపై ఒకరు తట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను క్రెమ్లిన్ పూల్ బృందం టెలిగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఆ వీడియోలో పుతిన్ వారితో చేరడానికి ముందు ట్రంప్, షీ జిన్‌పింగ్, షీ భార్య కలిసి నిలబడి ఉన్నారు. గురువారం ముగ్గురు నాయకుల మధ్య జరగనున్న త్రైపాక్షిక సమావేశానికి ముందు ఈ భేటీ జరిగింది.

పుతిన్, ట్రంప్ తొలి భేటీ: రష్యా అధ్యక్షుడు పుతిన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య జరిగిన ఈ సమావేశం ఒక విశేషం. ఆగస్టు 2025లో అలస్కాలో జరిగిన రష్యా-అమెరికా శిఖరాగ్ర సమావేశం తర్వాత ఈ ఇద్దరు నాయకులు కలుసుకోలేదు. షెన్‌జెన్‌లో వారి సంభాషణ స్నేహపూర్వకంగానే కనిపించింది. అయితే నాయకులు గ్రూప్ ఫోటో వైపు వెళ్ళే ముందు అది కొద్దిసేపు మాత్రమే కొనసాగింది. ట్రంప్ కంటే కొన్ని గంటల ముందు పుతిన్ షెన్‌జెన్‌కు చేరుకుని షీతో చర్చలు జరిపారు. మాస్కో, బీజింగ్ అనుసరిస్తున్న విదేశాంగ విధాన వ్యూహం పనిచేస్తోందని రష్యా నాయకుడు అన్నారు. ఆ తర్వాత ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో చైనా నగరానికి చేరుకున్నారు. అక్కడ షీ స్వయంగా టార్మాక్‌పై ఆయనకు లాంఛనప్రాయంగా స్వాగతం పలికారు. చైనా ప్రభుత్వ మీడియా ఈ స్వాగత కార్యక్రమాన్ని ఆత్మీయంగా అభివర్ణించింది. ఇందులో సైనిక గౌరవ వందనం, పూలు సమర్పిస్తున్న పిల్లలు, తలపైన ఎగురుతున్న యుద్ధ విమానాలు ఉన్నాయని పేర్కొంది.

ట్రంప్- పుతిన్ సంప్రదింపు రంగం సిద్ధం: ఈ శిఖరాగ్ర సమావేశంలో ట్రంప్, పుతిన్ అనేకసార్లు సమావేశం కావచ్చని, బహుశా అధికారిక త్రైపాక్షిక సమావేశానికి మించి కూడా జరగవచ్చని క్రెమ్లిన్ సంకేతాలు ఇచ్చిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. క్రెమ్లిన్ సీనియర్ సహాయకుడు యూరీ ఉషకోవ్ మాట్లాడుతూ, ఈ ఇద్దరు నాయకులు గాలా డిన్నర్‌లో సమావేశం కావచ్చని, గురువారం నాటి ఏపెక్ (ఎపిఇసి) సమావేశాల సందర్భంగా ఖచ్చితంగా కలుస్తారని అన్నారు. "ఏపెక్ శిఖరాగ్ర సమావేశం ప్లీనరీ సెషన్‌లోనూ, అది ముగిసిన వెంటనే కూడా."సందర్భం ఏదైనప్పటికీ, నాయకులు ఒక సవివరమైన సంభాషణ జరుపుతారని ఉషకోవ్ అన్నారు. అంతేకాకుండా, పెద్ద ప్రతినిధి బృందాలకు దూరంగా కూడా కొన్ని చర్చలు జరిగే అవకాశం ఉందని, తద్వారా ట్రంప్, పుతిన్‌లకు మరింత నేరుగా మాట్లా డుకునే అవకాశం లభించవచ్చని ఆయన సూచించారు.

ఆ ప్రకృతి విపత్తులో వికసించిన మానవత్వం

గుర్తు చేసుకున్న మాజీ గవర్నర్ దత్తాత్రేయ

హైదరాబాద్,నవంబరు18,ప్రభాతవార్త: 1977 నవంబర్ 19న దివిసీమ ప్రాంతాన్ని అతలాకుతలం చేసిన పెను ఉప్పెన నా జీవితంలో ఎప్పటికీ మరచిపోలేని అనుభవమని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రహదారులు, విద్యుత్, సమాచార వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. తాగునీరు, ఆహారం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు అని గుర్తు చేశారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రతి సంవత్సరం నవంబర్ 19వ తేదీ వచ్చిందంటే దివిసీమ ప్రాంత ప్రజల మనసుల్లో తెలియని భయం, ఆవేదన కలుగుతాయి. ఆ తేదీని గుర్తుచేసుకున్నప్పుడల్లా 49 సంవత్సరాల క్రితం జరిగిన ఆ మహా విషాదం వారి కళ్లముందు కదలాడుతుంది' అని పేర్కొన్నారు. ఆ సమయంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రాంత ప్రచారక్ సోంపల్లి సోమయ్య సూచనల మేరకు నేను కొంతమంది స్వయంసేవకులం నవంబర్ 21వ తేదీన అవనిగడ్డ ప్రాంతానికి చేరుకుని సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నాం. యువకులమైన మేమంతా ఆ విపత్కర పరిస్థితుల్లో బాధిత ప్రజలకు అండగా నిలవాలని, ఆపదలో ఉన్నవారికి సేవ చేయాలని దృఢంగా సంకల్పించుకున్నాం అని చెప్పారు. అక్కడికి వెళ్లి చూసిన దృశ్యాలు ఇప్పటికీ నా కళ్లముందు కదలాడుతూనే ఉంటాయి. ఎటుచూసినా జనజీవనం ఛిన్నాభిన్నమైపోయి, ఆ ప్రాంతమంతా ఒక మరుభూమిని తలపించేది.
గుర్తుపట్టలేని స్థితిలో ఎక్కడపడితే అక్కడ కుప్పలుగా మృతదేహాలు కనిపించేవి అని పేర్కొన్నారు. ఆ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడానికి బంధువులు సైతం ముందుకు రాలేని అత్యంత హృదయవిదారక పరిస్థితి నెలకొంది. అలాంటి సమయంలో ఆ మృతదేహాలకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించాల్సిన బాధ్యతను మేము స్వీకరించాం. ఒక బృందంగా ఏర్పడి, ప్రతి మృతదేహాన్ని వెదురు కర్రలతో కట్టి, నలుగురం కలిసి భుజాలపై మోస్తూ, రామనామ స్మరణ చేస్తూ తీసుకెళ్లి దహన సంస్కారాలు నిర్వహించేవాళ్లం. ఆప్తులెవరో తెలియని అనాథ మృతదేహాలకు కూడా ఆఖరి వీడ్కోలు పలకడం మా బాధ్యతగా భావించామని అన్నారు.

పిఆర్‌టిఎస్‌కు సమగ్ర ప్రణాళిక

-సిఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్,నవంబరు18,ప్రభాతవార్త: జంటనగరాల్లో పెరుగుతున్న ప్రజా రవాణా అవసరాలు, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (పిఆర్‌టిఎస్) ఏర్పాటుకు సమగ్ర కార్యాచరణ ప్ర

చెక్ బౌన్స్ కేసులో నిర్మాత బండ్ల గణేశ్‌కు యేడాది జైలు



హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, నటుడు బండ్లగణేశ్‌కు న్యాయస్థానంలో ఎదురు దెబ్బ తగిలింది. చెక్ బౌన్స్ కేసులో ఆయనకు ఒంగోలు కోర్టు బుధవారం యేడాది సాధారణ జైలు శిక్ష విధించింది. శిక్షతోపాటు 95లక్షల రూపాయల జరి మానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పువెలువరించారు. 2018లో ప్రకాశం జిల్లా నాగుప్పల పాడు మండలం మద్దిరాలపాడు గ్రామానికి చెందిన జానకి రామయ్య వద్ద బండ్ల గణేష్ 95 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. అయితే జానకి రామయ్య మర ణించడంతో ఆయన తండ్రి జెట్టి వెంకటేశ్వర్లుకు బండ్ల గణేశ్ తన నిర్మాణ సంస్థ పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్ పేరిట రూ.95లక్షల చెక్ ఇచ్చారు. అయితే, బ్యాంక్ ఖాతాలో సరిపడా నిధులు లేకపోవడంతో ఆ చెక్ బౌన్స్ అయింది. నగదు చెల్లింపు విషయంలో న్యాయం జరగకపోవడంతో బాధితుడు ఒంగోలుకోర్టును ఆశ్రయించారు. ఈకేసుపై న్యాయస్థానంలో సుదీర్ఘంగా విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం గణేశ్‌ను దోషిగా తేల్చి యేడాదిసాధారణ జైలుశిక్షతోపాటు రూ.95లక్షల జరిమానా విధించింది. జరిమానా మొత్తంతో పాటు, ఈ కేసు విచారణ నిమిత్తం బాధితుడికి అయిన కోర్టుఖర్చులను కూడా భరించాలని న్యాయమూర్తి తెలిపారు. ఈ కేసులో అప్పీల్ చేసుకునేందుకు గణేష్‌కు న్యాయస్థానం నెల రోజుల గడువిచ్చింది.

నటి అనితా చౌదరి ఖాతా నుంచి రూ.4.14లక్షలు కాజేసిన కేటుగాళ్లు

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: తక్కువ ధరకే విమాన టికెట్లు బుక్ చేస్తామంటూ నమ్మించి, సినీ నటి గోగినేని అనిత (అనితా చౌ దరి)ని సైబర్ కేటుగాళ్లు మోసగించారు. బిజినెస్ క్లాస్ టికెట్ పేరుతో ఆమె బ్యాంకు ఖాతా నుంచి ఏకంగా రూ.4,14,180 కాజేశారు. దీనిపై బాధితురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మాదాపూర్ కావూరి హిల్స్‌లో నివాసం ఉంటున్న నటి అనిత, అమెరికాలోని వాషింగ్టన్‌లో ఉన్న తన కుమారుడి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. అందుకోసం విమాన టికెట్లు బుక్ చేసుకునేందుకు నవంబర్ 12న ఆమె ఆన్‌లైన్‌లో ట్రావెల్ ఏజెన్సీల కోసం వెతికారు. ఈ క్రమంలో ఫ్లై టూర్స్ అండ్ ట్రావెల్స్ పేరిట రాజేశ్ అనే వ్యక్తి ఆమెను సంప్రదించాడు. వాషింగ్టన్ ప్రయాణానికి తమ వద్ద బిజినెస్ క్లాస్ టికెట్లు తక్కువ ధరకే లభిస్తాయని నమ్మబలికాడు. రౌండ్ ట్రిప్ టికెట్ ధర రూ. 4,14,180 అవుతుందని చెప్పి, బుకింగ్ నిమిత్తం డెబిట్ కార్డు వివరాలు ఇవ్వాలని కోరాడు. అతడి మాటలను నమ్మిన అనిత తన కార్డు వివరాలను అందించారు. ఆ తర్వాత టికెట్ ప్రాసెసింగ్ కోసమంటూ ఆమె మొబైల్ ఫోన్‌కు వచ్చిన ఓటిపిలను కూడా అడిగి తీసుకున్నాడు. ఆమె ఓటిపిలు చెప్పిన వెంటనే క్లియర్‌ట్రిప్ ద్వారా ఖాతానుంచి రూ.4,14,180 డెబిట్ అయ్యాయి. అయితే, ఎంతసేపటికీ టికెట్ కన్ఫర్మేషన్ రాకపోవడంతో పాటు సదరు వ్యక్తి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో తాను మోసపోయినట్లు ఆమె గ్రహించారు. దీనిపై ఆమె సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు నిందితుడు రాజేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జగన్ ఆస్తుల కేసులో 10వ చార్జిషీట్ దాఖలు

హైదరాబాద్‌లోని సిబిఐ ప్రత్యేక కోర్టులో అభియోగపత్రం దాఖలు

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: వైసిపి అధినేత జగన్ ఆస్తుల కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. దాల్మియా సిమెంట్స్ వ్యవహారానికి సంబంధించి హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టులో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పదవ చార్జిషీట్ దాఖలు చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఈడీ అధికారులు బుధవారం నాడు ఈ ఛార్జిషీట్‌ను నాంపల్లిలో సిబిఐ కోర్టులో సమర్పించారు. ఇందులో జగన్‌తో పాటు దాల్మియా సిమెంట్స్ ప్రతినిధి పునీత్ దాల్మియా తదితరులను నిందితులుగా పేర్కొంది. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి గనుల లీజుల కేటాయింపున కు ప్రతిఫలంగా జగన్‌కు చెందిన రఘురాం సిమెంట్స్ (తర్వాతి కాలంలో భారతి సిమెంట్స్‌గా పేరు మార్చుకుంది)లో దాల్మియా సంస్థ రూ. 95 కోట్ల మేర పెట్టుబడులు పెట్టినట్లు సిబిఐ గతంలోనే కేసు నమోదు చేసింది. ఆ కేటాయింపుల ద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర లబ్ధి పొందారని సిబిఐ ఆరోపించించడం తెలిసిందే. అనంతరం రఘురాం సిమెంట్స్ వాటాలను ఫ్రెంచ్ కంపెనీ పార్సిసిమ్‌కు విక్రయించగా వ చ్చిన మొత్తంలో రూ.55 కోట్లు హవాలా మార్గంలో జగన్‌కు చేరాయని సిబిఐ, ఈడీలు పేర్కొన్నాయి. ఈ అంశాలపైనే ఈడీ మనీలాండరింగ్ కోణంలో లోతైన విచారణ జరిపింది. గతంలో కొన్ని సాంకేతిక కారణాలతో అభియో గపత్రాలు వెనక్కి రాగా, తాజాగా ఈడీ పూర్తి స్థాయి ఆధా రాలతో న్యాయ స్థానంలో చార్జిషీట్ సమర్పించింది. న్యాయస్థానం దీనిని పరిగణనలోకి తీసు కున్న తర్వాత నిందితులకు సమన్లు జారీ చేసే అవకాశముంది.



ఈగల్ పోలీసులకు పట్టుబడ్డ డ్రగ్స్ ముఠా

స్నాప్‌చాట్‌లో ఆర్డర్లు, క్రిప్టోకరెన్సీ ద్వారా చెల్లింపులు

హైదరాబాద్‌లో డ్రగ్స్ దందా గుట్టురట్టు

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: హైదరాబాద్ కేంద్రంగా కొనసాగు తున్న డ్రగ్స్, గంజాయి రవాణా, విక్రయాల దందా గుట్టును ఈగల్ పోలీ సులు రట్టుచేశారు. ముంబాయినుంచి హైదరాబాద్‌కు బస్సుల్లో ఈ గం జాయిని, ఓజి కుష్‌ను తరలించి ఇక్కడ పలురకాల పద్ధతుల్లో విక్రయిస్తుండగా పక్కా సమాచారంతో రాయదుర్గం పరిధిలో ఈగల్ పోలీసులు పట్టుకున్నారు. ఈసందర్భంగా ముగ్గురు అరెస్టవగా వారి వద్దనుంచి 1.240 కేజీల గం జాయి, 16.59 గ్రాముల కుష్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈగల్ డైరక్టర్ సందీప్ శాండిల్యా దీనికి సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రంగా డ్రగ్స్, గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్న సమాచారం మేరకు ఈగల్ పోలీసులు, హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు కలిసి మరో ఆపరేషన్ నిర్వహించారు. ముంబై నుంచి డ్రగ్స్‌ను బస్సుల ద్వారా హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు గుర్తించారు. ఓజి డ్యూడ్ 420, డ్యూడ్ఓజి 420 పేర్లతో స్నాప్‌చాట్ కేంద్రంగా ఈ దందా కొన సాగుతున్నట్లు నిర్ధారించారు. ఆన్‌లైన్‌లో ఆర్డర్లు తీసుకుని క్రిప్టో కరెన్సీ ద్వారా చెల్లింపులు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. యుఎస్‌డిటి, రెడ్‌పే ప్లాట్ ఫామ్‌ల ద్వారా ఆర్థిక లావాదేవీలు కొనసాగినట్లు పోలీసులు గుర్తించారు. టోలిచౌకికి చెందిన మహమ్మద్ ఇద్రిస్ కలీం (28), ఆసిఫ్‌నగర్‌కు చెంది న సయ్యద్ అబ్బాస్ హుస్సేని (30), గోల్కొండకు చెందిన మహమ్మద్ షేక్ (23)లు కారులో లాంకోహిల్స్ ప్రాంతంలో వెళుతుండగా పట్టుబ డ్డారు. వీరి వద్ద 1.240కేజీల గంజాయి, 16.59గ్రాముల కుష్‌ను స్వాధీనం చేసుకు న్నారు. వీరు స్నాప్‌చాట్ ద్వారా గతంలోనూ డ్రగ్స్ దం దాలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. వారి బ్యాంకు అకౌంట్లను గుర్తించి బ్లాక్ చేయడంతో మరో కొత్త అకౌంట్ ద్వారా ఈ దందాకు తెరలేపి నట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితుల్లో ఇద్రిస్‌పై గతంలోనూ పలు కేసులు ఉన్నాయి. దీంతో పాటు 2022లో బెంగళూరు ఎన్‌సిబి కేసు, 2025 డిసెంబర్‌లో శంషాబాద్ విమానాశ్రయంలో మరో కేసు వుంది. ఈ కేసుల్లో బెయిల్‌పై వచ్చిన తరువాత కూడా ఇతను డ్రగ్స్ దందానే కొనసాగిస్తున్నట్లు గుర్తించారు. ఈ కేసులో పరారీలోఉన్న ముంబాయికి చెందిన షేక్ ఫరహాన్ కోసం గాలింపు చేబట్టారు. ఈ ఘటన తరువాత తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా పెట్టాలని ఈగల్ డైరక్టర్ సందీప్ శాండిల్యా కోరారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం 1908 లేదా 87126 71111కు తెలపాలని ఆయన కోరారు.

భూమి నుంచి ఒక కాంతిరోజు ప్రయాణించిన వాయేజర్



పాలపుంత రహస్యాలను బహిర్గతం చేస్తున్న అంతరిక్ష నౌక

న్యూఢిల్లీ, నవంబరు 18: దాదాపు 49 యేళ్ల క్రితం భూమి నుంచి ప్రయోగించిన వాయేజర్1 అంతరిక్ష నౌక విశ్వంలో మరో మైలురాయిని చేరుకుంది. నేటితో భూమి నుంచి ఒక కాంతి రోజు ప్రయాణించిన చరిత్ర సృష్టించింది. నవంబర్ 18న మధ్యాహ్నం 3:46 గం టలకు వాయేజర్1 ఒక లైట్ డే దూరాన్ని చేరుకుంది. మానవుడి చేత నిర్మితమైన విశ్వంలో అత్యంత దూరం ప్రయాణించిన స్పేస్ క్రాఫ్ట్‌గా నిలిచింది. దాదాపు 5 దశాబ్దాల క్రితం పంపించిన ఈ అంతరిక్ష నౌక ఇప్పటికీ భూమికి అంతరిక్ష రహస్యాలను చేరవేస్తోంది. సూర్య మండలం దాటిన వయోజర్1 కాంతి ఒక రోజులో(24 గంటల్లో) ఎంత దూరం ప్రయాణిస్తుందో దానిని లైట్‌డేగా పరిగణిస్తారు. ఇది సుమారు 25.9 బిలియన్ కిలోమీటర్లు. కాంతి సెకన్‌కు 3 లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. గంటకు సుమారు 61 వేల కిలో మీటర్లు ప్రయాణించే వయోజర్1 ఈ దూరాన్ని చేరుకో వడానికి 50 యేళ్ల పట్టింది. దీనిని బట్టి చూస్తే విశ్వం ఎంత పెద్దదో అర్థమవుతుంది. ఇంత దూరం ప్రయా ణించినా వయోజర్ కేవలం సూర్య మండలంలోని వెలుపల ఇంటర్‌స్టెల్లార్ స్పేస్‌లో ప్రయాణిస్తోంది. 1977లో ప్రయోగం వాయేజర్1ను 1977 సెప్టెంబర్ 5న ప్రయోగించారు. దీనిని ప్రయోగించిన తర్వాత 16 రోజులకు వయోజర్2 ప్రయోగించారు. సౌర కుటుం బంలో గురుడు, శని, యూరేసన్, నెప్ట్యూన్ వంటి బయటి గ్రహాలను పరిశీలించేందుకు వీటిని ప్రయో గించారు. ఈ రెండు అంతరిక్ష నౌకలు గ్రహాల గురుత్వాకర్షణ శక్తినిఆసరాగా చేసుకుని ముందుకు సాగాయి. ఈ పద్ధతినే గ్రావిటేషనల్ అసిస్ట్ అంటారు. 1979లో వాయేజర్1 బృహస్పతి (జూపిటర్) గ్రహాన్ని, 1980లో శని (సాటర్న్) గ్రహాన్ని సమీపంగా పరిశీలిం చింది. ఈ గ్రహాలు, వాటి ఉపగ్రహాలు, వలయాలకు సంబంధించిన అద్భుతమైన సమాచారాన్ని భూమికి పంపించింది. 2012లో వయోజర్1 హీలియోపాజ్‌ను దాటింది. సూర్యుడి నుంచి వెలువడే కణాలు, అయ స్కాంత క్షేత్రాలతో ఏర్పడిన రక్షణ కవచంలో వెలుపలి సరిహద్దునే హీలియోపాజ్ అంటారు. ఆ తర్వాత దీనిని దాటేసి ఇంటర్‌స్టెల్లార్ స్పేస్‌లోకి ప్రవేశించింది. వాయేజర్1 1970 నాటి టెక్నాలజీతో ఇప్పటికీ పనిచే స్తోంది. దీనికి ఉండే థర్మోఎలక్ట్రిక్ జనరేటర్ల సోలార్ ప్యానెల్స్ లేకుండా అంతరిక్ష నౌకకు విద్యుత్ ను అం దిస్తున్నాయి. ఇదే సమయంలో విశ్వంలోని అత్యంత శీతల ఉష్ణోగ్రతల నుంచి నౌకను కాపాడేందుకు వేడిని విడుదల చేస్తున్నాయి. ప్లూటోనియం238 అనే రేడియో ధార్మిక పదార్థం క్షీణించడం వల్ల విడుదలయ్యే వేడిని ఈ జనరేటర్లు విద్యుత్ శక్తిగా మారుస్తాయి. ప్రతీ ఏడాది ఇలా విడుదలయ్యే విద్యుత్ తగ్గుతూ వస్తోంది. రేడియోధార్మిక పదార్థం క్షీణిస్తున్న కొద్దీ ప్రతి ఏడాది ఉత్పత్తి అయ్యే విద్యుత్ పరిమాణం తగ్గిపోతోంది. ఈ పరిస్థితుల్లో నౌకకు సంబంధించిన కీలక పరికరాలు పనిచేసేలా, మిగతా పరికరాలను ఆపేశారు. అప్పటి సాంకేతికతతో ఇప్పటికీ విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి సందేశాలను పంపిస్తోంది. 2030 వరకు వయోజర్ మిషన్లు కొనసాగేలా నాసా చర్యలు తీసు కుంటోంది. వయోజర్1 సూర్యమండలాన్ని దాటి విశ్వంలో ప్రయాణి స్తోంది. ప్రస్తుతం ఇది గ్లీసే 445 అనే నక్షత్రం దిశగా ప్రయాణిస్తోంది. సుమారు 40 వేల ఏళ్ల తర్వాత ఆ నక్షత్రానికి దాదాపుగా 1.7 లైట్ ఇయర్స్ దూరం నుంచి వెళ్లే అవకాశం ఉంది. ఈ అంతరిక్ష నౌకలో గోల్డెన్ రికార్డ్ ఉంది. ఇందులో భూమిపై జీవజాలానికి సంబంధించిన శబ్దాలు, సంగీతం, వివిధ భాషల్లో పలకరింపులు, చిత్రాలు ఉన్నాయి. భవిష్యత్తులో ఏదైనా గ్రహాంతర నాగరికత ఈ వ్యోమనౌకను కనుగొంటే భూమి గురించి తెలు సుకునే సందేశంగా వీటిని రూపొందించారు.

జైళ్లలో పెరుగుతున్న లంచగొండి అధికారుల సంఖ్య

సర్కారు నుంచి అనుమతి లభించకపోవడంతో మూడేళ్లలో 23 కేసుల మూసివేత

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: రాష్ట్రం లోని జైలులో సాధారణ ఖైదీలతో పాటు ఎసిబి కేసుల్లో అరెస్టయిన వారి సంఖ్య క్రమేపి పెరుగు తోంది. గడచిన ఏడాది కాలంలో 100 మందికి పైగా సర్కారీవిభాగాల అధికారులు ఎసిబి కేసుల్లో అరెస్టయి ఈ జైలుకు రాగా వీరిలో ఇ ప్పుడు 60 మందికి పైగా రిమాండులో వుండగా వీరిలో చం చల్‌గూడ జైలులోనే సుమారు 35మంది ప్రభుత్వ సిబ్బందివున్నారు. వీరిలో ఎక్కువ మంది ఉన్నతా ధికారులే ఉండడం, అనేక మంది లంచాలు తీసు కుంటూ పట్టుబడడం విశేషం.

2025 అక్టోబర్ నుంచి 2026జూన్ వరకు 107 మంది అధికా రులు జైలుకు రాగా వీరిలో కొందరు రెండు నెలల నుంచి మూడునెలల వ్యవధిలో బెయిలుపై విడుదలవగా మరికొందరు అంతకన్నా ఎక్కువ సయ యం జైల్లో వున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అవినీతి ఆరోపణలతో జైళ్లలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య గరిష్ఠ గడచిన ఏడాదికాలంలో గరిష్ట స్థాయికి చేరింది. హైదరాబాద్‌తో పాటు ఖమ్మం, కరీంనగర్ జైళ్లలో మరికొందరు అధికారులు ఉన్నారు.

పోలీస్, ఇరిగే షన్, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు అవినీతి కేసుల్లో అరెస్టవడం గమనార్హం. ఇటీవలి కాలంలో అవినీతి నిరోధక శాఖ చేపట్టిన దాడుల్లో కీలక విభాగాలకు చెందిన బడా అధికారులు పట్టుబడడం తెలిసిందే.

నాగర్‌కర్నూల్ ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇం జినీర్ సత్యనారాయణ, రోడ్లు భవనాలశాఖ ఇం జినీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ రవీందర్, నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నోరి లక్ష్మీ భాస్కర్, కీనరలో ఇన్‌స్పెక్టర్,ఎస్ఐ సహా హోంగార్డు, మరో వ్యక్తి అరెస్టవగా తాజాగా మొయినాబాద్ మున్సి పల్ టౌన్‌ప్లానింగ్ అధికారి గుండు వాణి పట్టు బడ్డారు.

మరోవైపు ప్రభుత్వ అనుమతి నిరాకరణతో 2023నుంచి ఇప్పటివరకు 23కేసులను ఎసిబి మూసివేసింది. అవినీతి నిరోధక చర్యలు, కేసుల మూసివేత రెండూ చర్చనీయాం శంగా మారాయి.

గడ్చిరోలిలో మావోయిస్టుల ఆయుధాల డంప్ స్వాధీనం

అడవిలో పాతిపెట్టిన తుపాకులు, గ్రెనేడ్లు, పేలుడు పదార్థాలు గుర్తించిన పోలీసులు



నాగ్‌పూర్, నవంబరు 18: మహారాష్ట్రలోని గడ్చి రోలి జిల్లాలో మావోయిస్టుల ప్రభావాన్ని పూర్తిగా నిర్మూలించే దిశగా భద్రతా బలగాలు మరో కీలక విజయాన్ని సాధించాయి. మంగళవారం మారు మూల హిక్కర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు రహస్యంగా పాతిపెట్టిన ఆయు ధాలు, పేలుడు పదా ర్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భద్రతా బల గాలపై దాడులకు ఉపయో గించేందుకు మావోయిస్టులు ఈ ఆయుధాలను దాచినట్లు పోలీ సులు వెల్లడించారు. విశ్వస నీయ సమాచారం మేరకు గడ్చిరోలి, ప్రాణహిత ప్రత్యేక కూంబింగ్ బృందాలు బాంబు నిర్వీర్య బృందాలతో కలిసి అటవీ ప్రాంతంలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. గడ్చిరోలి ఎస్పీ ఎం. రమేష్ ఆదేశాల మేరకు ఈ ఆపరేషన్ నిర్వహించారు. పోస్ట్ గార్దేవాడ పరిధిలోని దట్టమైన హిక్కర్ అడవిలో జల్లెడ పట్టిన పోలీసులు మావోయిస్టులు దాచిన ఆయుధాల నిల్వను గుర్తించారు. ఈ తనిఖీల్లో రెండు తుపాకులు, భారీ మొత్తంలో లైవ్ బుల్లెట్లు, గ్రెనేడ్లు, సెల్స్‌తో కూడిన బారెల్ గ్రెనేడ్ లాంచర్లు, డిటోనేటర్లు, విద్యుత్ జనరేటర్, వైర్ల కట్టలు, ఇతర మావోయిస్టు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. గ్రెనేడ్ లాంచర్లు, డిటోనేటర్లు, జనరేటర్ లభించడం చూస్తే అటవీ ప్రాంతంలో సమన్వయంతో కూడిన దాడులకు మావోయిస్టులు ప్రణాళికలు రూపొందించినట్లు తెలుస్తోందని అధికారులు భావిస్తున్నారు. జిల్లాలోని మారు మూల సరిహద్దు ప్రాంతాల్లో మిగిలి ఉన్న మావోయిస్టుల దాడి సామర్థ్యాన్ని ఈ స్వాధీనం మరింత బలహీనపరుస్తుందని గడ్చిరోలి ఎస్పీ ఎం. రమేష్ తెలిపారు. ఈ చర్యలతో స్థానిక ప్రజల్లో భద్రతపై మరింత నమ్మకం పెరుగు తోందని ఆయన పేర్కొన్నారు.

ట్రంప్‌ను ఆలింగనం చేసుకున్న జిన్‌పింగ్

చైనా పర్యటనలో అమెరికా అధినేతకు రెడ్‌కార్పెట్



షెంజెన్, నవంబరు 18: చైనాపర్యటనకు వెళ్లిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్ ట్రంప్‌కు స్వాగతం పలికారు. విమానం దిగిన తర్వాత ట్రంప్‌ను జిన్‌పింగ్ హత్తుకున్నారు. ట్రంప్ రాక సందర్భం గా రెడ్‌కార్పెట్ పరిచారు. ఇదే సంవత్సరం జిన్ పింగ్ అమె రికాలో టూర్ చేసిన విషయం తెలి సిందే. ఆ సమయంలో వాషింగ్టన్‌లో విమానాశ్ర యానికి వెళ్లి ట్రంప్ స్వాగతం పలి కారు. అయితే ఎపెక్ సమావేశాల్లో పాల్గొనేందుకు ట్రంప్ షెంజెన్ చేరు కున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కలిసి రేపు ముగ్గురు సమావేశం కానున్నారు. జపాన్ ప్రధాని సనేయి టకాయిచి కూడా షెంజెన్ చేరుకు న్నారు. తొలిసారి ఆమె చైనాలో పర్య టిస్తున్నారు. తైవాన్ అంశంలో ఈ రెండు దేశాల మధ్య ఇటీవల మాటల యుద్ధం సాగింది. మరో వైపు అమెరికాకు చెందిన ఎన్విడియా కంపెనీ తన ఏఐ చిప్స్ సరఫరాను చైనాకు నిలిపివేసింది. చైనా మహిళతో రిలేషన్‌లో ఉన్నట్లు చెప్పిన ఎన్విడియా సీఈవో జేన్సన్ హువాంగ్ కొన్ని రోజుల క్రితం ఆ కంపెనీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అలిస్ హువాంగ్ వ్యాపారి కాదు అని, ఆమెకు చైనా ఇంటెలిజెన్స్‌తో సంబం ధాలు ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయి. అయితే చిప్స్ తయారీలో నెంబర్ వన్ అయిన ఎన్విడియా తన కంపెనీ ఉత్ప త్తులను చైనాకు అమ్మరాదు అని నిర్ణయించింది.



యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు అరోబిందో ఫార్మా ఫౌండేషన్ కోటి రూపాయల చెక్కును విరాళంగా డిజిపి ఆనంద్‌కు అందజేస్తున్న దృశ్యం. చిత్రంలో మహిళా భద్రత విభాగం డిజి సౌమ్యా మిశ్రా, సిటీ కొత్వాల్ మహేష్ భగవత్, శాంతి భద్రతల అదనపు డిజి అకున్ సబర్వాల్ తదితరులున్నారు.

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు అరోబిందో ఫార్మా ఫౌండేషన్ రూ.కోటి విరాళం

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: మంచిరేవులలోని యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ మౌలిక వసతుల అభివృద్ధికి అరోబిందో ఫార్మా ఫౌండేషన్ కోటి రూపాయల విరాళాన్ని బుధవారం డిజిపి సి.వి. ఆనంద్‌కు అందజేశారు. అరోబిందో ఫార్మా లిమిటెడ్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, అరోబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్ కె. నిత్యానంద రెడ్డి తరఫున ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ ఎస్. సదానంద రెడ్డి, అరోబిందో ఫా ర్మా లిమిటెడ్ కార్పొరేట్ వ్యవహా రాల ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఐ.ఎస్.ఆర్. రావు ఈ చెక్కును డిజిపికి అందించారు. ఈ విషయంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్, సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రత్యేక చొరవ చూపారు. ఫౌం డేషన్‌తో నిరంతరం సం ప్రదింపులు జరుపుతూ, విరాళం అందేలా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో డిజిపి సి.వి. ఆనంద్, మహిళా భద్రతా విభాగం డిజి సౌమ్య మిశ్రా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్, శాంతిభద్రతల అదనపు డిజి అకున్ సబర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ కింద చికిత్స ప్యాకేజీలు 112కి పెంపు



నేషనల్ హెల్త్ అథారిటీ పరిశీలనలో ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, నవంబరు 18: ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద ప్రభుత్వ ఆస్పత్రులకు ప్రత్యేకంగా కేటాయించిన చికిత్సల పరిధిని గణనీయంగా పెంచాలని మోడీ సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆరోగ్య ప్రయోజన ప్యాకేజీల సంఖ్యను ప్రస్తు తమున్న 23 నుంచి 112కు పెంచాలని ప్రతి పాదించినట్లు నేషనల్ హెల్త్ అథారిటీ వర్గాలు తెలిపాయి. ఆరోగ్య సంరక్షణ సేవలను లబ్ధిదా రులకు మరింత చేరువ చేయడం, ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయడం కోసం ఆరోగ్య ప్రయోజన ప్యాకేజీల సంఖ్యను ప్రస్తుతమున్న 23 నుంచి 112కు పెంచాలని కేంద్రం యోచిస్తున్నట్లు నేషనల్ హెల్త్ అథారిటీ వర్గాలు స్పష్టం చేశాయి. ప్రభుత్వ ఆస్పత్రులలో ఇప్పటికే అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, పరికరాలు, శిక్షణ పొందిన వైద్యసిబ్బందితోనే వీటిలో చాలా చికిత్స లను అందించవచ్చని వెల్లడించాయి. రోగులకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావ డంతో పాటు ఈ ప్రతిపాదన ప్రభుత్వ ఆరోగ్య సంస్థల బలోపేతానికి కూడా ఊతమి స్తుందని పేర్కొన్నాయి. ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు నగదురహిత చికిత్స అందించి నందుకు ప్రభుత్వ ఆస్పత్రులకు రీయింబర్స్‌మెంట్ లభిస్తుందని వెల్లడించాయి. ఈ నిధులను ఆస్పత్రిలో మౌలిక సదుపాయాల బలోపేతానికి, వైద్యపరికరాల కొనుగోలుకు, మందులు, విని యోగవస్తువుల లభ్యతను నిర్ధరించడానికి, నిర్వ హణ ఖర్చులను భరించడానికి, అదనపు ఆరోగ్య నిపుణులను నియమించుకోవడానికి వినియోగిం చుకోవచ్చని చెప్పాయి. వైద్య, శస్త్రచికిత్సలకు సంబంధించి నేషనల్ హెల్త్ అథారిటీ అదనంగా 89 ప్యాకేజీలను గుర్తించింది. దీంతో ప్రతిపాదిత ప్యాకేజీలసంఖ్య 112కు చేరింది. ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ సంస్థల ప్రస్తుత క్లినికల్ సామర్థ్యాల పరిధిలో నిర్వహించగల వైద్య చికిత్సలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం. అయితే దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉండటం ముఖ్యం. ఈ నిర్ణయం వల్ల ముఖ్యంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. దూర ప్రాంతాల్లోని ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరం తగ్గడం వల్ల ప్రయాణ ఖర్చులు తగ్గుతాయి. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఇప్పటికే పెట్టిన పెట్టుబడులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ఎక్కువ మంది రోగులకు సేవలు అందించేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామ ర్థ్యాన్ని క్రమంగా పెంచడమే ఈ చొరవ ఉద్దేశ్యం" అని నేషనల్ హెల్త్ అథారిటీ వర్గాలు పేర్కొ న్నాయి. రాష్ట్రాల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిశీలించిన తర్వాత సవరించిన ఈ విధానం 2026 డిసెంబర్ 1 నుంచి అమల్లోకి రావొచ్చని పేర్కొన్నాయి. ఇతర అవసరమైన సౌకర్యాల లభ్యతను బట్టి ముందస్తు అనుమతితో రిజర్వ్ చేసిన ప్యాకేజీల సంఖ్యను తగ్గించుకునే వెసు లుబాటు రాష్ట్రాలకు ఉంటుందని స్పష్టం చేశాయి. నేషనల్ హెల్త్ అథారిటీ ప్రతిపాదిత వ్యాధుల జాబితాలో హిస్టరెక్టమీ, సున్తీ, బయాప్సీ, హైడ్రో సీల్, హెమరాయిడ్స్, సిస్ట్‌లు, లిపోమాల చికిత్స తో పాటు డయాబెటిక్ రెటినోపతి, గ్లకోమా స్క్రీనింగ్ వంటివిఉన్నాయి. రక్తహీనత, బీపీ, బ్రాంకైటిస్, డయేరియా, రక్తవిరేచనాలు, గ్యాస్ట్రో ఎంటరైటిస్, మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు, రీనల్ కోలిక్, తీవ్రమైన జ్వర సంబంధిత అనారోగ్యాలు, కొన్ని మధుమేహ సంబ

వార్త

చిత్త చాంచల్యం గలవారికి, పెద్దలను గౌరవించలేని వారికి మిత్రులు దొరకడం అతికష్టం.

న- జి.మురై

తీరంపై ముప్పేట దాడి!

ఈ సీజన్‌లో మూడో వరుస తుపాన్ 'అక్వాన్' తీరం దాటడానికి ఇంకా సంకోచిస్తోంది. ఇప్పటికే రెండు తుపాన్‌లు కోస్తా రైతును చావికొట్టి మరీ సెలవు తీసుకున్నాయి. గత రెండు తుపాన్లతో పోలిస్తే 'అక్వాన్' దరువు తక్కువేమీ కాదన్న హెచ్చరికలు రైతును అయోమయంలో పడేసాయి. అదే దిగులుతో రైతు బెంగపెట్టుకుపోయాడు. అర్నాబ్, మురసు, తాజాగా అక్వాన్‌లు ఏమాత్రం ఆంధ్రా రైతుకు కనికరించలేదు. చెప్పుకోదిగిన విషయమేమిటంటే కోస్తాతీరం ఆ చివర్నించి ఈ చివరి వరకు ఆ మూడూ మూడు చోట్ల కేంద్రీకృతమయ్యాయి. పర్యవసానం విధ్వంసమే. 'అక్వాన్' తొలి వాతావరణ హెచ్చరికలను బట్టి నెల్లూరు, తునిల మధ్య తీరాన్ని దాటే అవకాశాన్ని వాతావరణ శాఖ సూచించింది. కానీ ఆ చివర్నించి ఈ చివరకు 'గాలం గొర్రి'లా తిరుగుతూనే ఉంది. అలా తీరాన్ని తాకే సమయాల్లో గంటకు 120 నుంచి 145 కిలో మీటర్లతో పెనుగాలులతో బీభత్సం సృష్టించే అవకాశంఉందని వాతావరణ హెచ్చరికలను జారీ చేయడంతో జనం ఆందోళన పడ్తున్నారు. ఇలాంటి హెచ్చరికలతో రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉంది. ఒక నెల రోజుల వ్యవధిలో అర్నబ్, మురసు రూపంలో ఇప్పటికే 2 తుపాన్‌లు ఆంధ్రా తీరప్రాంతాన్ని అతలాకుతలం చేశాయి. ముందస్తు చర్యలతో ప్రాణనష్టం లేకుండా గట్టెక్కారు. ఈ తుపానులతో దాదాపు 520 కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు ధ్వంసమయ్యాయి. ఆ రోడ్స్‌ను వెంటనే పునరుద్ధరించే చర్యలు తీసుకుంటున్నారు. తీరం దాటేవేళ తీవ్రత ఎక్కువగా ఉండే ఎన్టీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. ఆంధ్రాపల్లెల్లో 'వరి' పంట చేతికి వచ్చే సమయంలో 'అక్వాన్' తుపాను రూపంలో విపత్తు సంభవించడం దురదృష్టకరం. పంట తడిసిపోయిందనిబాధపడి లాభం లేదు. ఎన్ని విధాలుగా చెప్పినా రైతుకు తప్పించుకునే మార్గం లేదు. ఇటీవల తుపాను గాలుల్లో వెళ్లవద్దని హెచ్చరికలున్నా సముద్రంలోకివెళ్లి చిక్కుకున్న తమిళనాడు మత్స్యకారులు జీవితాలు విషాదమయ్యాయి. ఈ నేపథ్యంలోనే తీరం పొడవునా గ్రామాల్లో ఉండే మత్స్యకారులె వరూ 'వేట'కు వెళ్లడాన్ని నిషేధించారు. ఆ మేరకు జాగ్రత్తలు పాటించాల్సిందే. ఈ తుపాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో గురువారం కూడా అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎల్‌నినో పర్యవసానాలు ఫలానాలా ఉంటాయని తేటతెల్లమైన పరిస్థితుల్లో ఇప్పుడొచ్చినమూడు వరుస తుపానులు భయంకర అనుభవాలు, ఫలితాలు చూపిస్తాయనడంలో సందేహం లేదు. గతంలో ఎల్‌నినో లేని, రాని సమయంలో కూడా నాలుగు తుఫానులు నలువైపుల నుంచీ దాడిచేశాయి. అయినా అప్పుడు వాటిని కొద్దిపాటి నష్టంతో సరిపెట్టుకున్నాయి. రుతుపవనాల అనంతర కాలంలో ఫైలిన్, హెలెన్, లెహర్, మాడి అనే పేరుగల నాలుగు తుపానుల తాకిడికి కోస్తాతీరం విలవిల్లాడగా రెండు తుపానులు ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకాయి. ఇంకొకటి ఒడిశా తీరాన్ని, మరొకటి తమిళనాడు తీరాన్ని ప్రభావితం చేశాయి. ఈ 2026లో బంగాళాఖాతంలో మూడు వారాల పరిధిలో మూడు తుపానులు విధ్వంసం సృష్టించాయి. ఈ తుపానులకుకారణమవుతున్న అంశాలన్నీ మానవాళికి ఇబ్బందికరమే. కానీ తరుచు తీర ప్రాంతాల మీద పడుతున్నందున వాటిని సంసిద్ధత చేయడంలో ఆంధ్రాపాలకుల వైఖరి ప్రత్యేకమే. తొలి రెండు తుపానుల వల్ల 4.5లక్షల హెక్టార్లలో పంట దెబ్బతింది. 14 మంది ప్రాణాలుగాలిలో కలిసిపోయాయి. అక్వాన్ విషయమై వాతావరణ శాఖహెచ్చరికలు జనాన్ని భయకంపితుల్ని చేస్తున్నాయి. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లా, ఏలూరు, కృష్ణా,బాపట్ల జిల్లాలతోపాటు యానాంకు భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. ఇప్పటికే ఈ తుపాను ప్రభావంతో చెన్నై, తిరువళ్లూరు, చెంగల్పట్టులలో భారీ వర్షాలు కురుస్తుండగా గురువారం నుంచిబడిశా తీరప్రాంతాన్ని అల్లకల్లోలం చేసే అవకాశముందని ముందే ప్రకటించినందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. తమ పంట ఉత్పత్తులను జాగ్రత్త చేసుకున్నారు. ఆ ప్రాంతంలో దాదాపు 55 గ్రామాల్లో కొండచరియలు విరిగిపడే అవకాశమున్నందున జనాన్ని ఆయా ప్రభుత్వాలు అప్రమత్తం చేశాయి. ఒకే తీరప్రాంతాన్ని వరుసగా 3తుపాన్‌లు దాడిచేస్తే వాతావరణ తీవ్రమార్పులు జరిగే అవకాశముంది. అర్నాబ్, మురసు తుపానులవల్ల గోదావరి డెల్టా, ఉత్తర కాంధ్ర, దక్షిణ కోస్తాలో నీట మునిగిన పంట పొలాలు ఇంకా ఆరలేదు. ఈప్రాంతంలో ధాన్యం మొలకలెత్తేసాయి. వాటన్నిటినీ ఒబ్బిడి చేయక ముందే మళ్లీ మరో తుపాను విరుచుకుపడుతుండడమొక్కటే ఆందోళనకరం. నేల ఇప్పటికే పూర్తిగా తడిసి ఉండడంతో 'అక్వాన్' ప్రభావంతో కురిసే వాననీరు భూమిలోకి ఇంకినట్లయితే ఆకస్మిక వరదలకు దారితీసే ప్రమాదముంది. ఇప్పటికే ఎంతో సాగు ఉత్పత్తులను పోగొట్టుకున్నా కోస్తాతీరం తమ వ్యక్తిగత భద్రతకు మాత్రమే తాపత్రయపడ్తోంది. మురసు తుపాను నష్టం రూ. 2,484 కోట్లకు చేరుకోగా అక్వాన్ ప్రభావం నుంచి కాపాడేందుకు రాష్ట్రప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు చెప్పుకోదగినవి. 16 జిల్లాలో 2.69 లక్షల హెక్టార్ల ఉద్యానపంటలకు ముందస్తురక్షణకు ప్రభుత్వం సన్నద్ధమైంది. 23.87 లక్షల హెక్టార్ల వ్యవసాయ పంటలను కూడా ముందస్తు భద్రతా ప్రణాళికలతో కాపు కాస్తున్నారు. గత రెండు తుపానుల నష్టాల అంచనాల నివేదిక కేంద్ర ప్రభుత్వానికి చేరనేలేదు. మళ్లీ మూడో విపత్తు. రైతుకు చివరకు మిగిలిందేమిటో తెలిసే సరికి కొన్నాళ్లు పడ్తుంది. ఈలోగా చాతనైనంత జాగ్రత్తలు తీసుకోవడమే మన ముందున్న కర్తవ్యం. శుక్రవారం మధ్యాహ్నం కానీ తీరం దాటేట్లు లేదు. ఈ రెండు రోజులూ సముద్రంలోనే తీరం దాటుతూ 'అతి తీవ్ర తుపాను'గా మారే అవకాశం ఉంది.

షాంఘై సమావేశం భారత్ ఆహ్వానించ తగ్గదే!

ఇండియా ఈ పరిస్థితులలో ఆచితూచి జాతీయ దృక్పథాన్ని ప్రదర్శిస్తూనే, ఈ సమ్మిట్లో బహుళ దేశాల సహకారం గుర్తించి,మనకు అనుకూలంగా పాకిస్థాన్, చైనాల సహకారాన్ని గూడా పొందే అవకాశాలను జారవిడు చుకోకూడదు! రానున్న వాతావరణ మార్పుల దృష్ట్యాహైడ్రో ఎలక్ట్రికల్ ఎనర్జీ పెంపుదలలో మన దేశం లాభం పొందేలా భాగస్వామి కాకతప్పదు! షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సివిలిజేషన్ డైలాగ్ ఫోరం లాంటి సమావేశాల్లో ఒక్కొక్క ప్పుడు వాస్తవ పరిస్థితుల అంచనాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసే అవకాశాలు లభిస్తాయి! విజ్ఞతతో ఆ దేశాల ప్రతి నిధులు ప్రపంచ ఆర్థిక భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోగలుగుతే అందరికీ లాభం చేకూరుతుంది! అలాంటి సామరస్య పూర్వక, సుహృద్భావ వాతావరణాన్ని అభిలషిస్తూనే దౌత్యపరంగా జాగ్రత్తగా మన దేశం ఈ సమావేశంలో అడుగులు వేయగలుగుతే కొన్నాళ్ళపాటు చైనా, పాకిస్థాన్తో వచ్చే ముప్పు దూరం అవుతుంది!



రావులపాటి సీతారాంరావు

మన దేశం ఇతర దేశాలతో ముఖ్యంగా మన సరిహద్దులలో వున్న దేశాలతో సఖ్యతతోపాటు సహకారం నిర్వఘ్నంగా పొందటంప్రస్తుత పరిస్థితులలో అవసరంగా మారింది. పాకిస్థాన్ ఎంత కాదనుకున్నా చైనాతోనే దగ్గరగా వుండటానికి అలవాటు పడింది! చైనాకు భారత్ బలోపేతం కావటం ఇష్టంగా వుంటుందని అనుకోవటం అవివేకమే! అయితే చైనాను కనీసం శత్రుపక్షంలో చేరకుండా వుండేందుకు దౌత్య విధానాలు ఆలోచించాల్సిన అవసరం భారత్‌కు వుంది! ప్రస్తుతం భారత్‌కు గుండెల మీద కుంపటి వుంది! అది బంగ్లాదేశ్ వ్యవహారం. ఆ దేశ పూర్వ ప్రధాని షేక్ హసీనా, తన స్వదేశాన్ని వదిలి మన దేశంలోఆశ్రయం పొందింది కానీ రాబోతున్న బంగ్లాదేశ్ ఎన్నికలల్లో తనసత్తా చూపించుకోవాలనే ప్రయత్నంలో తిరిగి వెళ్ళాలని నిర్ణయించుకుంది! అక్కడి ప్రస్తుత ప్రభుత్వం ఆ వీలు కల్పించటానికి ఇష్టపడటం లేదు! అదొక సమస్యగా మారింది భారత్‌కు! పాకిస్థాన్లోని బెలూచిస్థాన్ స్వతంత్ర ప్రతిపత్తి కానీ వీలుంటే స్వతంత్ర దేశంగా మారాలనే ప్రయత్నంలో అక్కడి ప్రజలు గొరిల్లా యుద్ధాలుచేస్తునే వున్నారు. పాకిస్థాన్లో ప్రభుత్వం యధావిధిగా ఆర్మీ చేతుల్లోనే వుంది! ప్రపంచ దేశాలలో ఎదురైన సంఘర్షణల వల్ల ఆ దేశంలో ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే వున్నాయి! క్రాస్ బార్డర్ టెర్రరిజం (సీమాంతర ఉగ్రవాదం) పట్ల ఎప్పటిమాదిరే భారత్ కఠిన వైఖరి అవలంబిస్తూనే పాకిస్థాన్ కనీస స్నేహపూర్వక సంబంధాలు ఏర్పరుచుకోటానికి ఒక అవకాశం భారత్ ముందు అనుకోకుండా ప్రత్యక్ష మయింది. న్యూఢిల్లీలో జరగబోయే షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్.సి.ఓ) సివిలిజేషనల్ డైలాగ్ ఫోరమ్లో పాల్గొనేందుకు పాకిస్థాన్ మంత్రి ముసాదిక్ మసూద్ మాలిక్ రాబోతున్నారు. పహల్గామ్ దాడితో ఉగ్రవాదం ఇరు దేశాల మధ్య సంప్రదింపులకు అవకాశాలు చాలా తక్కువ అయ్యాయి!మన ప్రధాని మోడీ పాకిస్థాన్తో భారత్ సంబంధాలు క్రాస్ బార్డర్ టెర్రరిజంను పరిగణనలోకి తీసు కుంటూనే వాణిజ్యం నీటి విషయాల్లో సంప్రదింపులకు ఈ సందర్భంగా అవకాశం వుందన్న సూచన చేయటం గమనార్హం! దక్షిణ ఆసియా ప్రాంతాలలో ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే వుండటంతో చైనా ఆధిపత్యం చెలాయించాలని చూస్తున్నది. ఈ షాంగై సమావేశాన్ని ఢిల్లీలో ఏర్పాటు చేయటం వల్ల (ఆగస్టు 2027 ఇస్లామాబాద్ సమ్మిట్‌కు ముందుగా) ఒక విధంగా భారత్ విజ్ఞతను ప్రద ర్శించింది! పాకిస్థాన్ కూడా వాస్తవ పరిస్థితులను గుర్తించి ఈ సమావేశంలో పాల్గొన



టానికి నిర్ణయించుకోవటంతో ప్రధాని మోడీ దౌత్యపరంగా కొన్ని అడ్డంకులను తొలిగించు కున్నట్లయింది!ప్రస్తుత వాతావరణ పరిస్థితులవల్ల అన్ని ఆసియా దేశాలు నీటి విషయంలో పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాల్సినఅవసరం ఏర్పడింది. బంగ్లాదేశ్లో పద్మా బ్యారేజ్ నిర్మాణాన్ని చైనా మనకుచెందాల్సిన నీటిని టిబెట్లోని కుదించే మెడాగ్ మిగా డామ్ నిర్మాణాన్ని భారత్ ఒప్పు కోవటం లేదు. వాతావరణ మార్పులవల్ల సహజంగానే ఈదేశాలు హైడ్రోఎలక్ట్రిక్ పవర్ను అభివృద్ధి చేయాల్సిన అగత్యాన్ని గుర్తించాయి! అయితే ఈ సమ్మిట్ వల్ల టెర్రరిజం,వాణిజ్యం, నీటి సమస్యలు పరిష్కరించబడతాయి అనుకోవటం తెలివి తక్కువ తనమే! కానీ ప్రభావితమవుతున్న దేశాలు కలిసి ఈ జఠిల సమస్యలను కొంతలో కొంత అయినా పరిష్కరించే దిశగా అడుగులు వేసే అవకాశం లభిస్తుంది! ఏ దేశమైనా తక్షణమే తమకేదో లాభం వస్తుందని గ్లోబల్ నాయకత్వం లభిస్తుందని ప్రస్తుతం వున్న ఇరాన్ ఇజ్రాయిల్, రష్యా, ఉక్రెయిన్ అమెరికా దుందుడుకు విధానాలు ఘర్షణల నేపథ్యంలో విజ్ఞతగా బావిస్తుందని భావిం చటం అవివేకమే! చైనా, ముఖ్యంగా వాస్తవ పరిస్థితులను గమనంలోకి తీసుకోటానికే దౌత్య పరంగా ప్రాముఖ్యతను ఇస్తుంది. భారత దేశం మీద పాకిస్థాన్‌ను అడ్డం పెట్టుకొని చీటికి మాటికి కయ్యానికి కాలుదువ్వుతే, ఇతర ప్రపంచదేశాలు ముఖ్యంగా రష్యాఅమెరికా, ఇండియాను ఆపద సమయాలల్లో ఆదుకోటానికి వెనక్కి పోవన్న సంగతి పట్ల పూర్తి అవగాహన వుంది! అందుకే ట్రేడ్తో పాటు ఎగుమతులు దిగుమతుల వ్యాపార అవసరాలను చైనా దృష్టిలో వుంచుకొనే అవసరం మేర ఇండియాతో సఖ్యతగా వుండటానికే ప్రయత్నిస్తుంది! అందుకే ఈ యస్.సి.ఓ సమావేశం భారత్లో జరుగుతుండటం వల్ల స్నేహపూర్వక హస్తాన్ని పాల్గొంటున్న ఇతర దేశాలతోపాటు చైనా కూడా అందించటం తథ్యం! పాకిస్థాన్ ఇవ్వన్నీ అవగాహన చేసుకొనే తమ మంత్రిని సమావేశంలో పాల్గొనేందుకు పంపుతున్నది! ఇండియా ఈ పరిస్థితులలో ఆచితూచి జాతీయ దృక్పథాన్ని ప్రదర్శిస్తూనే, ఈ సమ్మిట్లో బహుళ దేశాల సహకారం గుర్తించి,మనకు అనుకూలంగా పాకిస్థాన్, చైనాల సహకారాన్ని గూడా పొందే అవకాశాలను జారవిడు చుకోకూడదు! రానున్న వాతావరణ మార్పుల దృష్ట్యాహైడ్రో ఎలక్ట్రికల్ ఎనర్జీ పెంపుదలలో మన దేశం లాభం పొందేలా భాగస్వామి కాకతప్పదు! షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సివిలిజేషన్ డైలాగ్ ఫోరం లాంటి సమావేశాల్లో ఒక్కొక్క ప్పుడు వాస్తవ పరిస్థితుల అంచనాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసే అవకాశాలు లభిస్తాయి! విజ్ఞతతో ఆ దేశాల ప్రతి నిధులు ప్రపంచ ఆర్థిక భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోగలుగుతే అందరికీ లాభం చేకూరుతుంది! అలాంటి సామరస్య పూర్వక, సుహృద్భావ వాతావరణాన్ని అభిలషిస్తూనే దౌత్యపరంగా జాగ్రత్తగా మన దేశం ఈ సమావేశంలో అడుగులు వేయగలుగుతే కొన్నాళ్ళపాటు చైనా, పాకిస్థాన్తో వచ్చే ముప్పు దూరం అవుతుంది!

పోక్సో కేసుల్లో సత్వర విచారణ అవసరం

తూలుగు రమణారావు

ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని మన ప్రాచీన ఆర్షధర్మం ఘోషించింది. కానీ, నేటి ఆధునిక సాంకేతిక యుగంలో,శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశం అగ్రగామిగా దూసుకుపోతున్న తరుణంలో, ఆడబిడ్డలకు మాత్రం కనీస భద్రత కరువవ్వడం అత్యంత విచారకరం. పుట్టిన బిడ్డ ఆడపిల్ల అని తెలిస్తేనే అభద్రతా భావంతో తల్లిదండ్రులు వణికిపోయే దుస్థితి నేడు సమాజంలో నెలకొంది. నిత్యం ఏదో ఒకమూల పసిమొగ్గల నుండి పండు ముసలి వారి వరకు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, కిరాతక దాడులు నాగరిక సమాజాన్ని తలదించుకునేలా చేస్తున్నాయి.కేవలం చట్టాలు కాగితాలపై ఉండటమే కాదు, వాటిని అత్యంత వేగంగా, నిర్దాక్షిణ్యంగా అమలు చేసినప్పుడే ఈ కీచక పర్వానికి తెరపడు తుంది. 2024 నుండి 2026వరకు నేషనల్ క్రైమ్‌రికార్డ్స్ బ్యూరో,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖలు విడుదల చేసిన వార్షిక నేర నివేదికలను నిశితంగా పరిశీలిస్తే,మహిళలపై నేరాల తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఎన్‌సిఆర్‌బి నివేదిక ప్రకారం, 2024లో దేశవ్యాప్తంగా మహిళలపై ఏకంగా 4,41,534 నేరాలు నమోదయ్యాయి.ఈ గణాంకాలను విశ్లేషిస్తే,మన దేశంలో ప్రతి రోజు సగటున 1,210 కేసులు,అంటే ప్రతి 71 సెకన్లకు ఒక మహిళపై ఏదో ఒక రూపంలో దాడి జరుగుతోందన్న చేదు నిజం బయటపడుతోంది.ఇందులో సుమారు 29,536 అత్యంత హేయమైన అత్యాచార కేసులు ఉండటం గమనార్హం. దేశవ్యాప్తంగా నమోదైన అత్యాచార కేసులలో 96.8శాతం నిందితులు బాధితులకు తెలిసిన వారే కావడం సమాజంలోని నైతిక పతనానికి పరాకాష్ట. బయటి వ్యక్తుల కంటే ఇంటి చుట్టుపక్కల ఉన్న వారి నుంచే ఆడబిడ్డలకు ఎక్కువ ముప్పు పొంచి ఉందనే విషయం తల్లిదండ్రులను కలవరపెడుతోంది. తెలంగాణ డీజీపీ వార్షిక నేర నివేదిక ప్రకారం, 2024లో రాష్ట్రంలో 2,945 అత్యాచార కేసులు నమోదుకాగా, పోలీసుల ప్రత్యేక నిఘా, 'షీ టీమ్స్', 'భరోసా' కేంద్రాల నిరంతర కృషి వల్ల 2025లో ఆసంఖ్య 13.45శాతం తగ్గి 2,549 కేసులకు చేరింది. ఇది కొంత ఊరటనిచ్చే అంశమే అయినప్పటికీ, 2025లో మొత్తం మహిళలపై జరిగిన నేరాలు 20,551గా నమోదయ్యాయి. పైగా, రాష్ట్రంలో నమోదైన అత్యాచార కేసులలో 98.03 శాతం తెలిసిన వారి వల్లే జరిగాయని నివేదిక స్పష్టం చేయడం ఆందోళనకరం. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ గణాంకాల ప్రకారం, 2024లో మహిళలపై 16,994 నేరాలు నమోదు కాగా, 2025లో 3.8 శాతం తగ్గుదలతో 16,347 కేసులు నమోదయ్యాయి. సంఖ్యాపరంగా స్వల్ప తగ్గుదల కనిపిస్తున్నప్పటికీ, 2026లో కూడా బాలికలపై జరుగుతున్న లైంగికదాడులు, హత్యాయత్నాల తీవ్రత ఏమాత్రం తగ్గకపోవడం వ్యవస్థల వైఫల్యాన్ని ప్రశ్నిస్తోంది. విద్యాదేవాలయాల్లోనూ కరువైన భద్రతకు రాప్తాడు ఘటన ఓ పెచ్చరిక. ఒకప్పుడు ఇల్లు, పాఠశాల అనేవి పిల్లలకు అత్యంత సురక్షితమైన ప్రదేశాలుగా భావించేవారు. కానీ నేడు విద్యాదేవాలయాల్లోనూ ఆడబిడ్డలకు రక్షణ లేకుండాపోయింది. అంతకు ముందే ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడులో ఆరేళ్ల పసికందుపై జరిగిన హత్యాచారం, తెలంగాణలోనిబొల్లారంలో మైనర్ బాలికపై జరిగిన పైశాచిక దాడి వంటి ఘటనలు మృగాళ్లలో చట్టంపట్ల భయం పూర్తిగా చచ్చిపోయిందనడానికి నిలువెత్తు నిదర్శనాలు. నేడు యువతలో గంజాయి, సింథటిక్ డ్రగ్స్, మద్యం వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. మత్తులో జోగుతున్న యువకులు విచక్షణ కోల్పోయి, మానవత్వాన్ని మరచి మృగాలుగా ప్రవర్తిస్తున్నారు. పాఠశాలలు,కళాశాలల సమీపంలోనే మత్తుపదార్థాలు సులభంగా లభ్యమవ్వడం నేరాల పెరుగుదలకు ప్రధాన కారణమవుతోంది. స్మార్ట్‌ఫోన్లు, చౌకగా లభిస్తున్న ఇంటర్నెట్ విస్తృతితో అశ్లీల వెబ్‌సైట్లు ,హింసాత్మక కంటెంట్ యువత,కౌమార దశలో ఉన్న పిల్లల చేతుల్లోకి సులభంగా వెళ్లిపోతోంది. ఇది వారి మెదళ్లలో వికృత ఆలోచనలను రేకెత్తించి, మహిళలను కేవలం భోగవస్తువులుగా చూసే ప్రమాదకర మనస్తత్వాన్ని పెంచుతోంది. మన దేశంలో నేరం జరిగిన తర్వాత నిందితుడికి శిక్ష పడటానికి ఏళ్ల తరబడి సమయం పడుతోంది. సాక్ష్యాధారాలతోసేకరణలో పోలీసుల నిర్లక్ష్యం,ఫోరెన్సిక్ నివేదికల ఆలస్యం,లేదా రాజకీయ,ఆర్థిక ఒత్తిళ్లతో బాధితులను రాజీకి ఒప్పించడం వంటి కారణాల వల్ల నిందితులు సులభంగా బెయిల్‌పై బయటకు వచ్చి తిరుగుతున్నారు.శిక్ష పడదనే ధీమా కొత్త నేరగాళ్లకు ధైర్యాన్నిస్తోంది. ఆడపిల్లలపై ఏదైనా అఘాయిత్యం జరిగితే, తప్పు చేసిన వాడిని వదిలేసి బాధితురాలిని,ఆమె కుటుంబాన్ని వేలెత్తి చూపే దుస్థితి నేటికీ సమాజంలో ఉంది. పరువు పోతుందనే భయంతో,పెళ్లిళ్లుకావనే ఆందోళనతో చాలాకుటుంబాలు పోలీసులకు ఫిర్యాదుచేయడానికి వెనుకాడుతున్నాయి.ఈ మౌనమే నేరగాళ్లకు వరంగా మారుతోంది. కఠిన చట్టాల ఆవశ్యకత,తక్షణ సంస్కరణలు తప్పనిసరి. భారత ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహిత,పోక్సో చట్టాల ప్రకారం మైనర్లపై అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష విధించే కఠిన నిబంధనలు ఉన్నాయి.అయినప్పటికీ,చట్టం ఎంతకఠినంగా ఉన్నా, దాని అమలులో వేగంలేకపోతే ఆశించిన ఫలితం దక్కదు. ఆచరణలో మార్పురావాలంటే సంస్కరణలు తక్షణమే అమలు కావాలి.అత్యాచారం,మహిళలపై హత్యాయత్నం,పోక్సో కేసులను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్‌కోర్టులలో విచారించి,గరిష్టంగా 60 నుండి 90 రోజుల్లోపు తీర్పు వెలువడేలా కఠినమైన చట్టపరమైన నిబంధనలు విధించాలి.దర్యాప్తును 15 రోజుల్లో పూర్తి చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేసేలా పోలీసు యంత్రాంగానికి జవాబుదారీతనం నిర్ణయించాలి.

> ఒక అవకాశం చేజారిపోతే కళ్లనీళ్లు పెట్టుకోకు. మరొక అవకాశం చేజారిపోకుండా జాగ్రత్తపడు.
>
> అబ్రహంలింకన్



> ఎప్పుడు గొప్పగా చెప్పుకోవాలో, ఎప్పుడు చెప్పకూడదో తెలిసున్న కళనే చాతుర్యం అంటారు.
>
> ఆడిసన్



ప్రజావాక్కు



వణికిస్తోన్న ద్రవ్యోల్బణం

ప్రస్తుతం మన దేశంలో ధరలుమండుతూ,ప్రజల్ని ద్రవ్యోల్బణం వణికిస్తోంది. రిజర్వు బ్యాంకు లెక్కల ప్రకారం భరింప దగ్గ గరిష్ట పరిమితిని దాటి రెండేళ్ల రికార్డు గా నమోదైంది. నిత్యావసరాల వినియోగ ధరల సూచీనను సరించి లెక్కించే ద్రవ్యోల్బణం 6 శాతం కన్నా పెరిగితే రిజర్వు బ్యాంకు ఆందోళనకర స్థితిగా గుర్తిస్తుంది.తగిన చర్యలకు ఉపక్రమిస్తుంది. అయితే ఇప్పుడు అది 6.09 శాతంగానమోదైంది.ఈస్థితికికారణం అందరూ కొనాల్సిన ఆహార దినుసులు, నూనెలు,పాలు తదితర నిత్యావసరాలధరలు పెరిగిపోవడం.సాధారణ జీవనం సాగించడం మరింత ఖరీదైన వ్యవహారం కావడం. నేరుగా ప్రజా జీవనాన్ని ప్రభావితం చేస్తున్న ఈ ద్రవ్యోల్బణం ప్రజలు ఆర్థికంగా ఎంత కష్టంలో ఉన్నారో తెలియజేస్తుంది. అందుకనే రిజర్వ్ బ్యాంకు అప్రమత్తమై తన పరిధిలోని చికిత్సా చర్యలు చేపడుతుంది. అదేమిటంటే వడ్డీ రేట్లు పెంచడం. అయితే ఇలాపెంచడం గతనెలలోనే జరిగింది.

- డా.డి.వి.జి.శంకర రావు, విజయనగరం

భూముల ఆక్రమణలు

ప్రజల గోడు ప్రభుత్వానికి పట్టదు అధికారులకు తెలిసినా మంత్రులకు చెప్పరు. వందలాది ఎకరాలు ప్రభుత్వ భూములను దొంగ స్వాములు ఆక్రమించి ఆశ్రమాల పేరుతో మోసంచేస్తుంటే, తన్నితరిమి వేయాల్సిన ఎమ్మార్వోలు, కలెక్టర్లు, క్రింది స్థాయి అధికారులు ప్రలోభాలకు లొంగి, ఆక్రమణ భూములను స్వాధీనం చేసుకోరు.పై అధికార్లకు ఫిర్యాదు చేస్తే , ఆ ఫిర్యాదులు తిరిగి ఎవరైతే బాధ్యత రహితంగా అంటున్నారో వారికే పరిష్కరించండి ఆనీ పంపుతున్నారు. ముఖ్యమంత్రులకు వ్రాసినా,చీఫ్ సెక్రెటరీలకు వ్రాసినా ,అదే తంతు. ఎంతకాలం ఇలా.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశంజిల్లా

పథకాలపైన శ్రద్ధ ఉంచాలి

వీబీజీ రామ్‌జీ పథకం విజయానికి రాష్ట్రాల ప్రత్యేక శ్రద్ధ అవసరం. రాష్ట్రాలు తమ వాటాను అందజేస్తే వీబీజీ రామ్‌జీ పథకం విజయం సాధిస్తుంది. ఇతి అతిపెద్ద సంక్షేమ పథకం. డబ్బులన్నీ పప్పు బెల్లంలాగ డీబీటీ రూపంలో పంచకుండా ఇలాంటి పథకాల మీద ఖర్చు చేయడం వల్ల గ్రామ పంచాయితీ లలో ఆస్తుల సృష్టి సాధ్యం అవుతుంది. అలాగే ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెంపొందించే అవకాశం ఉంటుంది.

-భారత అవినాష్, జనగామ

ఐటీ ఉద్యోగాల్లో కోతలు

దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న సమాచార సాంకేతిక రంగంలో పెరుగుతున్న ఉద్యోగాల కోతలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకప్పుడుఉద్యోగ భద్రతకు, ఆకర్షణీయమైన వేతనాలకు చిరునామాగా నిలిచిన ఐటీ రంగంలో ఇప్పుడు అనిశ్చితి నెలకొంది. అంతర్జాతీయ ఆర్థికపరిస్థితులు, సంస్థల వ్యయ నియంత్రణ చర్యలు,కృత్రిమ మేధ విస్తరణ కారణంగా ఉద్యోగ అవకాశాల స్వరూపం వేగంగా మారుతోంది.ఏళ్ల తరబడి పనిచేసిన ఉద్యోగులు అకస్మాత్తుగా ఉపాధి కోల్పోవడం కుటుంబాల ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తోంది. గృహరుణాలు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు భరించడం కష్టమవుతోంది. కొత్త ఉద్యోగం లభించే వరకు పొదుపుపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కృత్రిమ మేధను ఉద్యోగాలకు ముప్పుగా కాకుండా కొత్త అవకాశాలకు మార్గంగా మలచుకోవాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

గ్యాస్ బ్లో అవుట్

ఈ మధ్య సంభవించిన రెండు పెను తుఫాన్లు ఆంధ్ర రాష్ట్రాన్ని ఆర్థికంగా జన జీవనాన్ని, పంటలను, ఇళ్ళను సర్వానాశనం చేసాయి. పులిమీద పుట్రలా మరల మూడో తుఫాన్ అక్వాన్ (అంటేహానిపనులు) తరుముకొస్తోంది.ఇప్పటికే ఇళ్ళు వాకిళ్ళు కొట్టుకుపోయాయి. ముఖ్య జీవనాధారమైన కొబ్బరి, అరటి, కూరగాయ మొక్కలు తుదముట్టికుపోయాయి. బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. బీద, బిక్కి నానాఅవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ఎంత వరకు ఎన్నాళ్ళు ఆదుకోగలదు. ప్రతీ 15కిలోమీటర్ల పరిధిలో అన్నా క్యాంటిన్లను నెలకొల్పగలిగితే అదే పదివేలని సామాన్య జీవన స్రవంతి కోరుకుంటున్నారు. మరో ఉపద్రవం ఏమంటే ఇక్కడ మామిడికుదురు గ్రామంలో గాస్ బ్లోఅవుట్ అయింది. అక్కడి ప్రజలు ప్రక్క గ్రామాలకు వలస వెళ్ళిపోతున్నారు.

- ఎన్. రామలక్ష్మి, మలికిపురం

క్రికెటర్ల దురుసుతనం, క్రీడాస్ఫూర్తిపై ఒక మచ్చ!

శనివారం'అల్ అమరత్'లోజరిగిన భారత్'అండర్19 ఆసియా కప్' క్రికెట్ ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్పై యువ భారతజట్టుసాధించిన ఉత్కం

ఆసియాన్ అధినేతలకు మోడీ భారీ కానుకలు

- హస్తకళా వస్తువులకు వరల్డ్ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు
- మనీలా టూర్ సక్సెస్: ప్రధాని

మనీలా, నవంబరు 18: ప్రపంచ దేశాల మధ్య సాంస్కృతిక బంధాలను బలపడటంలో మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎప్పుడూ ముందుంటారు. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన ప్రతిష్టాత్మక అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొని స్వదేశానికి తిరిగొచ్చిన ఆయన, పర్యటనలో భాగంగా ప్రపంచ దేశాల అధినేతలకు అందించిన బహుమతులు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆసియాన్ ఇండియా సదస్సు, తూర్పు ఆసియా సదస్సుతో పాటు క్వాడ్ నేతల సమావేశంలో పాల్గొన్న ప్రధాని మన దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన అరుదైన చేనేత, హస్తకళల వస్తువులను ఆయా దేశాల ప్రధానులు, అధ్యక్షులకు కానుకలుగా అందజేశారు. దీని ద్వారా భారతదేశం యొక్క ఘనమైన సాంస్కృతిక వారసత్వాన్ని, అద్భుతమైన ఆర్టిసానల్ లెగసీని ప్రపంచానికి గర్వంగా చాటిచెప్పారు. ఆతిథ్య దేశమైన ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్ మార్కోస్ జూనియర్‌కు మోడీ కాశ్మీరీ సిల్క్ కార్పెట్‌ను బహుమతిగా ఇచ్చారు. సున్నితమైన సిల్క్ దారాలతో, వేలాది ముడులతో నిపుణులైన కళాకారులు చేతితో అల్లే ఈ తివాచీలు వాటి మృదువైన ఆకృతికి, మన్నికకు అంతర్జాతీయంగా పేరుగాంచాయి. అలాగే ఫిలిప్పీన్స్ ప్రథమ మహిళ లీజా అరానేటామార్కోస్‌కు కాశ్మీరీ పష్మినా షాల్‌ను అందమైన పేపియర్‌మాచే బాక్స్‌లో ఉంచి బహూకరించారు. చాంగ్తాంగీ మేకల ఉన్ని నుంచి తయారయ్యే ఈ పష్మినా కప్పుకోవడానికి ఎంతో తేలికగా, వెచ్చగా ఉంటుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు రాజస్థాన్‌లోని నాద్వారాకు చెందిన గోల్డెన్ పిచ్వాయ్ పెయింటింగ్‌ను అందజేశారు. జపాన్ ప్రధాని సనాయె తకైచికి వారణాసికి చెందిన రాయల్ బ్లూ బనారసి కటాన్ సిల్క్ స్టోల్‌ను సాంప్రదాయ బాక్స్‌లో ఉంచి అందజేశారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌కు జైపూర్ బ్లూ పాటరీ ఆర్టిఫాక్ట్‌ను, థాయ్ ప్రధాని ఆన్టిన్ చర్న్విరాకుల్‌కు గుజరాత్ కచ్ ప్రాంతానికి చెందిన రోగన్ ఆర్ట్ పెయింటింగ్‌ను ఇచ్చారు. కంబోడియా ప్రధాని హున్ మానెట్‌కు 4వేల ఏళ్ల నాటి ప్రాచీన లాస్ట్‌వ్యాక్స్ కాస్టింగ్ పద్ధతిలో తయారైన దోక్రా ఆర్ట్‌వర్క్ బోట్‌ను అందించారు. టిమూర్‌లెస్టే ప్రధాని జనానా గుస్మావోకు గుజరాత్‌లోని ఖంభాత్ ప్రాంతానికి చెందిన జిఐ ట్యాగ్ పొందిన అగేట్ బౌల్‌ను బహుమతిగా ఇచ్చారు.



ఆర్థిక సంక్షోభంలో భారత్

దేశంలో నిరుద్యోగం కూడా అధికం

కొలంబియా వర్సిటీలో రాహుల్ గాంధీ





న్యూఢిల్లీ, నవంబరు 18: భారత్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోబోతున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. దేశంలో నిరుద్యోగం కూడా అధికంగా ఉన్నట్లు చెప్పారు. ఉత్పత్తి వ్యవస్థ దెబ్బతిన్నదని, విద్యా వ్యవస్థలో అనేక సమస్యలు ఉన్నాయని విపక్ష నేత రాహుల్ అన్నారు. ప్రస్తుతం ఉన్న ఆర్థిక దిశలోనే కొనసాగితే.. దేశంలో తీవ్ర సమస్యలు ఉత్పన్నం అవుతాయని అన్నారు. అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో ఆయన మీడియాతో మాట్లాడారు. భారతీయ ఆర్థిక మోడల్ గత దశాబ్ధం నుంచి ఫలితాలు ఇవ్వడం ఆపేసిందన్నారు. మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా లాంటి ప్రభుత్వ స్కీమ్‌లను రాహుల్ తప్పుట్టారు. దెబ్బతిన్న ఆర్థిక వెన్నుముకను ఆ పథకాలు కాపాడలేకపోయాయన్నారు. ఆర్థిక సంక్షోభం అంచుల్లో భారత్ ఉందని, అదే వాస్తవం అని, మీడియా కానీ, ఎవరైనా కానీ ఆ అంశాన్ని పక్కన పెట్టారని, కానీ ఇండియాలో నిరుద్యోగం భీకర స్థాయిలో ఉందన్నారు. భారతీయ విద్యా వ్యవస్థతోనూ సమ్యలు ఉన్నట్లు చెప్పారు. మంగళవారం న్యూయార్క్ చేరుకున్న రాహుల్ గాంధీ కొలంబియా వర్సిటీలోని వందల సంఖ్యలో ఉన్న విద్యా ర్థులను, ఫ్యాకల్టీ సభ్యులను ఉద్దేశించి మాటా ్లడారు. చిన్న, మధ్యతరహా వ్యాపారులే భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక అని, ఉద్యోగ కల్పనలో, వ్యవసాయానికి ఆధారమని, ఇండియాలో ఇదే మూలమని, కానీ ఆర్థిక వ్యవస్థ వెన్ను విరిచారని రాహుల్ అన్నారు. దేశంలో ప్రైవేటు పెట్టుబడులు తగ్గిపోయాయని ఆరోపించారు. కేవలం అదానీ, అంబానీ పెట్టుబడులు ఉన్నాయన్నారు. ఉత్పత్తి వ్యవస్థ లేకుండా సక్సెస్ కాలేమన్నారు. భారత్‌లో చోటుచేసుకున్న విద్యార్థుల నిరసన ప్రదర్శన గురించి చెబుతూ ఆ నిరసనలు అప్పుడే పుట్టినవికావన్నారు. పదేళ్లుగా జరుగుతున్న రాజకీయ, ఆర్థిక అణిచివేత వల్ల విద్యార్థులు ఉద్యమించినట్లు చెప్పారు. సంపద, అధికారం కేంద్రీకృతం కావడం వల్ల ఆదివాసీలు, దళితులు, రైతులు తీవ్ర ప్రభావానికి లోనైనట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని, దీనిలో భాగంగానే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తప్పించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల వ్యవస్థను సుస్థిరం చేయాలని, లేదంటే ఏమీ జరగబోదన్నారు. అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలపై స్పందిస్తూ.. పెరిగిన ఇంధన ధరల ప్రభావం వల్లే రిపబ్లికన్ పార్టీ ఓడిందన్నారు.

అమెరికాలో గ్రీన్‌కార్డు నిబంధనలు మరింత కఠినం

న్యూయార్క్, నవంబర్ 18: అమెరికాలో విదేశీ ఉద్యోగులకు గ్రీన్ కార్డుల మంజూరులో నిబంధనలను మరింత కఠినతరం చేసేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతోంది. ఫిజికల్ థెరపిస్టులు, నర్సుల నుంచి అత్యంత నైపుణ్యం గల నిపుణుల వరకు వివిధ రకాల ఉద్యోగాల నియామకంలో తమ దేశ పౌరులకు ప్రాధాన్యం కల్పించాలని కీలక నిర్ణయం తీసుకుంది. ప్రోగ్రామ్ ఎలక్ట్రానిక్ రివ్యూ మేనేజ్‌మెంట్ ఇమ్మిగ్రెంట్ వీసా ప్రక్రియలో భాగంగా లేబర్ మార్కెట్ పరీక్షను ఆధునీకరించడానికి అమెరికా కార్మిక శాఖ కొత్త నిబంధనలను తెరమీదకు తెచ్చింది.

కీలక మార్పులు తథ్యం!

విదేశీ ఉద్యోగులకు మాత్రమే సరిపోయేలా ఉద్యోగ అర్హతలను రూపొందించకుండా యజమానులపై నిషేధం పడనున్నది. ఉద్యోగ ప్రకటనలు ఇచ్చేటప్పుడు అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఈ కొత్త నిబంధన సూచిస్తోంది. జాబ్ మేళాలు, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఆన్‌లైన్ నియామకాలను ప్రోత్సహించాలని నిర్దేశిస్తోంది. ఉద్యోగ ఖాళీలను ప్రకటించే కనీస కాలాన్ని ప్రస్తుతమున్న 30 రోజుల నుంచి 90 రోజులకు పొడిగించనున్నది. అర్హులైన అమెరికన్ ఉద్యోగులను నియమించుకోవడానికి తాము నిజమైన ప్రయత్నాలు చేశామని యజమానులు కొత్త ప్రతిపాదన ప్రకారం నిరూపించుకోవాల్సి ఉంటుంది.

కార్మిక శాఖ ఏం చెప్పిందంటే?

ఉద్యోగ అవకాశాల విషయంలో విదేశీ కార్మికుల కంటే అమెరికన్ కార్మికులకే తొలి ప్రాధాన్యం కల్పిస్తోందని యూఎస్ కార్మిక శాఖ కార్యదర్శి కీత్ సోండర్లింగ్ వెల్లడించారు. నిర్దిష్ట వృత్తులకు చట్టబద్ధమైన లేబర్ మార్కెట్ పరీక్షను దాటవేయడానికి యజమానులకు అనుమతించే పరిపాలనా మినహాయింపును రద్దు చేయాలని ఇప్పటికే ప్రతిపాదనలు చేశామన్నారు.

ఇటలీ నేత వ్యాఖ్యలపై రేపు సుప్రీంలో విచారణ

హైదరాబాద్ 'భారత్ సమ్మిట్'లో అనుచిత వ్యాఖ్యలు చేశారని పిటిషన్





న్యూఢిల్లీ, నవంబరు 18: హైదరాబాద్‌లో జరిగిన 'భారత్ సమ్మిట్ 2026'లో ఇటలీకి చెందిన గియాకోమో ఫిలిబెక్ భారత్ అంతర్గత రాజకీయాల్లో జోక్యం చేసుకున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరపనుంది. గియాకోమో ఫిలిబెక్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన ఈ వ్యాజ్యాన్ని బుధవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట న్యాయవాది రిజ్వాన్ ప్రస్తావించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ధర్మాసనం శుక్రవారం విచారణకు అనుమతించింది. తెలంగాణ ప్రభుత్వం, సమృద్ధ భారత్ ఫౌండేషన్ తదితర సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో 'పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్' సెక్రటరీ జనరల్ ఫిలిబెక్ పాల్గొని భాంత్ ప్రజాస్వామ్య వ్యవస్థలో నేరుగా జోక్యం చేసుకున్నారని న్యాయవాది రిజ్వాన్ కోర్టు దృష్టికి తెచ్చారు. ప్రతిపక్షాల నినాదమైన 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్' (ఓట్ల దొంగ, గద్దె దిగు) అనే అభ్యంతరకర నినాదాన్ని ఆయన ఇంగ్లీషులోకి అనువదించి ఇతర ప్రతినిధులకు వినిపించారని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇండియా ప్రభుత్వం అవినీతిమయమని, దేశ ప్రజాస్వామ్య ప్రక్రియను కాపాడేందుకు ఇక్కడి ప్రతిపక్షాలతో కలిసి పనిచేస్తానని ఫిలిబెక్ తన ప్రసంగంలో వ్యాఖ్యానించినట్లు పిటిషనర్ కోర్టుకు వివరించారు.

జాతి వ్యతిరేకి రాహుల్ గాంధీ

భారత్ వ్యతిరేక ప్రచారానికి ఆయనే సారథి : బిజెపి ఫైర్



న్యూఢిల్లీ, నవంబరు 18: భారత్ వ్యతిరేక ప్రచారానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వం వహిస్తున్నారని బిజెపీ ఆరోపించింది. కొలంబియా యూనివర్సిటీలో దేశ ఆర్థిక వ్యవస్థపై రాహుల్ చేసిన వ్యాఖ్యలపై మండిపడింది. ప్రపంచ దేశాలు భారత్‌ను అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా గుర్తిస్తుంటే, రాహుల్ మాత్రం భారత్‌పై విష ప్రచారం చేస్తున్నారని బిజెపి నేత ఆశిశ్ ఉషా అగర్వాల్ దుయ్యబట్టారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన రాహుల్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లిన ప్రతిసారీ తప్పుడు ప్రకటనలు చేస్తారని ధ్వజమెత్తారు. ప్రపంచ ఆర్థిక అనిశ్చితిలోనూ గోల్డ్‌మన్ శాక్స్ దేశ జిడిపి వృద్ధిని 6.9 శాతంగా అంచనా వేసిందని ఆశిశ్ వివరించారు. మోలిక సదుపాయాలు, డిజిటల్ పరివర్తన రంగాల్లో భారత్ దూసుకుపోతుంటే, విదేశీ గడ్డపై రాహుల్ ఎందుకు ప్రతికూల భాటియా అన్నారు. రాహుల్ గాంధీని భారతదేశపు మీర్ జాఫర్‌అని అభి వర్ణిస్తూ, ఆయన వ్యాఖ్యలు విద్వేషపూరిత ైమైనవని భాటియా పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

విదేశాలకు వెళ్లడం రాహుల్‌కు ఓ అలవాటు

పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముందు రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లడం ఒక అలవాటుగా మారిందని భాటియా విమర్శించారు. త్వరలో శీతాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఆయన అమెరికా పర్యటనకు వెళ్లారని గౌరవ్ భాటియా ఎత్తిచూపారు.

యుపిలో బిజెపి ఎన్నికల వ్యూహం సిద్ధం

డిసెంబర్ నుంచి మోడీ, అమిత్ షా ప్రచారం!

న్యూఢిల్లీ, నవంబరు 18: ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకోసం బిజెపి వ్యూహాలను సిద్ధం చేసింది. వచ్చే నెల నుంచే ఎన్నికల ప్రచారం ప్రారంభించబోతోంది. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రి అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్‌నబీన్ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిం చనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 6 జన ఆశీర్వాద్ యాత్రలతో పాటు బూత్ స్థాయి సమా వేశాలు, పార్టీ కార్యకర్తలతో సంప్రదింపులు, సోషల్ మీడియా ప్రచారంపై బిజెపి ప్రత్యేక దృష్టిసారించాయి. యుపి ఎన్నికల కోసం బిజెపి ప్రధాన నేతలు మధురలో రెండురోజులపాటు సమావేశమయ్యారు. దీని తర్వాత ఎన్నికల వ్యూహాలకు తుదిరూపు వచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ సంసాగత వ్యవస్థను బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో కార్యకర్తల్ని సమాయత్తం చేయడం, ప్రభుత్వ పథకాలు, విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకున్నారు. బిజెపి ఆరు ప్రాంతాల్లో జన ఆశీర్వాద్ యాత్రల్ని ప్లాన్ చేస్తోంది. బ్రజ్, పశ్చిమ యూపి, కాన్పూర్, బుందేల్‌ఖండ్, కాశీ, అవధ్, గోరఖ్‌పూర్ ప్రాంతా ల్లో ఈ సమావేశాలు జరుగనున్నాయి. ప్రతియాత్రను రాష్ట్రంలోని సీనియర్ నాయకులు పర్యవేక్షించనున్నారు. ఈ యాత్రలన్నీ చివరగా లక్నోలో జరిగే భారీ బహిరంగ సభతో ముగియ నున్నాయి. ఈ సభలో ప్రధాని మోడీ ప్రసంగిస్తారు. క్షేత్రస్థాయిలో బిజెపి తన బలాన్ని మరింత పెంచుకోవడమే లక్ష్యంగా బూత్‌స్థాయి సమావేశాలు, శక్తికేంద్రాల సదస్సులు నిర్వహించాలని నిర్ణయించింది. కార్యకర్తే ప్రథమం అనే నినాదంతో ఎన్నికల వ్యూహాన్ని రూపొందిస్తున్నాయి.అభ్యర్థుల ఎంపికలో కార్యకర్త అభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వను న్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యూట్యూ బర్లు, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల సహకారం తీసుకోనున్నారు. ప్రభుత్వ పనితీరును ప్రముఖంగా ప్రస్తావించాలని బిజెపి భావిస్తోంది.

ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేసిన మధ్యప్రదేశ్

భోపాల్, నవంబరు 18: మధ్యప్రదేశ్‌లోని మోహన్ యాదవ్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి గత 25 సంవత్సరాలుగా అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను పూర్తిగా రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. మందసౌర్‌లోని గాంధీసాగర్‌లో జరిగిన ప్రత్యేక కేబినెట్ సమావేశంలో జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ సివిల్ సర్వీసెస్ రూల్స్, 1961కి సవరణ చేసే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయంతో ఇకపై మూడో సంతానం ఉన్నప్పటికీ ఏ ఉద్యోగిని సర్వీసు నుంచి తొలగించరు. అలాగే కొత్త ఉద్యోగాల నియామకాల్లోనూ ముగ్గురు పిల్లలున్న అభ్యర్థులు అనర్హులు కారు. దీనివల్ల ఒక్క స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లోనే 30 వేలకు పైగా ఉపాధ్యాయులకు ప్రత్యక్ష ప్రయోజనం కలగనుంది. వివిధ విభాగాల్లో ఈ నిబంధనకు సంబంధించి సుమారు 8 నుంచి 10 వేల పెండింగ్ కేసులు పరిష్కారమయ్యే అవకాశం ఉంది. ప్రత్యేకించి స్కూల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్, హెల్త్ అండ్ మెడికల్ ఎడ్యుకేషన్ విభాగాలకు చెందిన ఉద్యోగులకు భారీ ఊరట లభించనుంది.ఈ నిబంధనను ఎత్తివేసినప్పటికీ ప్రభుత్వం ఒక కీలకమైన షరతు విధించింది. 2001 సంవత్సరం తర్వాత ఎవరైతే ఉద్యోగులపై ఇప్పటికే అంతిమ ఉత్తర్వులు జారీ చేయబడి సర్వీసుల నుంచి తొలగించబడ్డారో, వారి పాత కేసులను మాత్రం తిరిగి తెరిచి విచారించరు. అంటే గతంలో ఉద్యోగాలు కోల్పోయిన వారికి ఈ సడలింపు వర్తించదు. ఈ కఠిన నిబంధనను 26 జనవరి 2001న అప్పటి సీఎం దిగ్విజయ్‌సింగ్ హయాంలో జనాభా నియంత్రణ ఉద్దేశంతో అమలు చేశారు. గతంలో ఈ నిబంధన ఎంత కఠినంగా ఉండేదంటే, ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ సంతానం ఉన్న కారణంగా కొందరు జ్యుడీషియల్ అధికారులను కూడా ఉద్యోగాల నుంచి తొలగించారు. కాగా, మధ్యప్రదేశ్ కంటే ముందే రాజస్థాన్ (2016), ఛత్తీస్‌గఢ్ (2017) రాష్ట్రాలు కూడా ఈ నిబంధనను రద్దు చేశాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అయితే మూడో సంతానం ఉన్నవారికి ఏకంగా రూ.25,000 ప్రోత్సాహకం ప్రకటించడం గమనార్హం.

సంక్షిప్త వార్తలు

కాశ్మీర్‌లో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ లతీఫ్ భట్ హతం



శ్రీనగర్, నవంబర్ 18: జమ్మూకాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన భారీ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తొయిబా మోస్ట్ వాంటెడ్ 'కేటగిరి-ఎ' ఉగ్రవాది లతీఫ్ భట్ (23) హతమయ్యాడు. స్థానిక మసీదులో నక్కి ఉన్న అతడిని ప్రాణాలతో పట్టుకునేందుకు వీడియోకాల్ ద్వారా లొంగిపోవాలని బలగాలు అవకాశమిచ్చినా నిరాకరించాడు. బలగాలపైకి కాల్పులు జరపడంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి అతడిని అక్కడికక్కడే మట్టుబెట్టారు. ఈ ఆపరేషన్‌లో మసీదుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా బలగాలు అత్యంత సంయమనం పాటించాయి.

కోళ్లలో బర్డ్‌ఫ్లూ నివారణకు తొలి స్వదేశీ టీకా రెడీ



భోపాల్, నవంబర్ 18: కోళ్లలో ప్రాణాంతక బర్డ్‌ఫ్లూ వైరస్‌ను అడ్డుకునేందుకు భారతదేశం చారిత్రక విజయాన్ని సాధించింది. దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ హెచ్5ఎన్1 (క్లేడ్ 2.3.2.1ఎ) బర్డ్‌ఫ్లూ టీకాను కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నవంబరు 20న జాతికి అంకితం చేయనున్నారు. భోపాల్‌లోని ఐసిఎఆర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసిజెస్ (ఐసిఎఆర్‌నిహ్సాడ్) శాస్త్రవేత్తలు ఈ ఇన్యాక్టివేటెడ్ టీకాను పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేశారు. మన దేశంలో చెలరేగుతున్న క్లేడ్ 2.3.2.1ఎ రకం హెచ్5ఎన్1 వైరస్‌పై సమర్థవంతంగా పనిచేసే తొలి స్వదేశీ టీకా ఇదే కావడం విశేషం.

ట్రంప్ హత్యకు కుట్ర..పాకిస్థానీకి 27 యేళ్ల జైలు





బ్రూక్లిన్, అమెరికా, నవంబరు 18: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు విఫలయత్నం చేసిన కేసులో పాకిస్థాన్ జాతీయుడైన ఆసిఫ్ మర్చంట్‌కు ఇరవై ఏడున్నర సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడింది. ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఆదేశాల మేరకు ఈ కుట్ర జరిగిందని అమెరికా ప్రాసిక్యూటర్లు వాదించారు. బ్రూక్లిన్‌లోని ఫెడరల్ కోర్టు మంగళవారం ఈ మేరకు 330 నెలల జైలు శిక్షను ఖరారు చేస్తూ తీర్పు చెప్పింది. ఇరాన్ కమాండర్ ఖాసీం సులేమానీని 2020లో ట్రంప్ హయాంలో అమెరికా డ్రోన్ దాడితో హతమార్చింది. దీనికి ప్రతీకారంగా ఒక అమెరికా రాజకీయ నాయకుడిని హత్య చేసేందుకు ఐఆర్‌జీసీ కుట్ర పన్నినట్లు ప్రాసిక్యూషన్ ఆరోపించింది.

ట్రక్కు డ్రైవర్‌కు రూ.12 కోట్ల జాక్‌పాట్

మొహాలి,నవంబరు 18: పంజాబ్‌కు చెందిన ఓ సాధారణ ట్రక్కు డ్రైవర్‌ను అదృష్టం వరించింది. రూ.500 పెచ్చించి కొనుగోలు చేసిన లాటరీ టికెట్ ఆయన జీవితాన్నే మార్చేసింది. ఏకంగా రూ.12 కోట్ల భారీ జాక్‌పాట్‌ను ఆయన సొంతం చేసుకున్నాడు. గత 15 ఏళ్లుగా ప్రతి పండుగ సీజన్‌లోనూ లాటరీ టికెట్లు కొనుగోలు చేస్తున్న ఆయనకు ఎట్టకేలకు ఈ విజయం లభించింది. మొహాలీ జిల్లా దేరాబస్సీ సమీపంలోని హమ్యున్‌పూర్ గ్రామానికి చెందిన బల్జీందర్ సింగ్ (45) టిప్పర్ ట్రక్కు నడుపుతూ జీవనోపాధి పొందుతున్నాడు. ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మీజిల్స్ నిర్మూలన హోదా కోల్పోయిన అమెరికా

వాషింగ్టన్, నవంబరు 18: ప్రజారోగ్య రంగంలో అమెరికాకు తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. 26 సంవత్సరాల తర్వాత "తట్టు (మీజిల్స్) నిర్మూలన దేశం అనే హోదాను కోల్పోయింది. వ్యాక్సినేషన్ కవరేజీలో ఏర్పడిన అంతరాల వల్ల ఒకే రకమైన వైరస్ 12 నెలలకు పైగా నిరంతరాయంగా వ్యాప్తి చెందుతున్నందున ఈ హోదాను రద్దు చేస్తున్నట్టు పాన్ అమెరికన్ హెల్త్ ఆర్గనైజేషన్ (పీఏహెచ్‌వో) మంగళవారం ప్రకటించింది. అమెరికాతో పాటు మెక్సికో, బొలీవియా దేశాలు కూడా ఈ హోదాను కోల్పోయినట్లు వెల్లడించింది.

సైబర్ దాడుల వెనుక విదేశీ కుట్ర



అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో

వాషింగ్టన్, నవంబరు 18: అమెరికాలో ఇటీవలి కాలంలో మైక్రోసాఫ్ట్ సేవలు, విమాన రాకపోకలు, బ్యాంకింగ్ రంగాన్ని కుదిపేసిన సాంకేతిక అంతరాయాల మధ్య ఎలాంటి సంబంధం లేదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టంచేశారు. మనీలా పర్యటనలో ఉన్న ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక అంశాలను వెల్లడించారు. ఈ వరుస వైఫల్యాల వెనుక సైబర్ దాడులు గానీ, శత్రు మూకల కుట్రలు గానీ ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని వివరించారు. మైక్రోసాఫ్ట్ క్లౌడ్‌సేవల అంతరాయానికి, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) ఎదుర్కొన్న సమస్యకు ఏమాత్రం సంబంధం లేదని రూబియో పేర్కొన్నారు. కొన్నిరోజుల క్రితం బ్యాంకింగ్ వ్యవస్థ స్తంభించడం కూడా వీటికి లింకు లేదని తేల్చిచెప్పారు. వరుస ఘటనలతో ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న మాట వాస్తవమేనని, అయితే వ్యవస్థలపై జరుగుతున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. కంప్యూటర్ వ్యవస్థల్లో లోపాలను సరిదిద్దే క్రమంలో తాత్కాలికంగా సమస్యలు తలెత్త వచ్చని, కృత్రిమ మేధ (ఏఐ) పాత్రపై ఊహా గానాలు చేయవద్దని కంపెనీలనే నేరుగా వివరాలు అడగాలని హితవు పలికారు. గత శుక్రవారం దేశవ్యాప్తంగా విమానాల రాకపోకలు నిలిచిపోవడంపై దర్యాప్తు జరిపిన ఎఫ్ఏఏ సైతం సైబర్ దాడి ఆనవాళ్లు లేవని నిర్ధారించింది. టెలికాం నెట్‌వర్క్‌లోకి డేటా విపరీతంగా పోటెత్తడంతో విమాన రాడార్, కమ్యూనికేషన్ వ్యవస్థల్లో సమస్యలు తలెత్తినట్లు తేల్చింది. అర్కాన్సాస్‌లోని నెట్‌వర్క్ కేంద్రంలో ఎల్3 హ్యారిస్ సంస్థ కొత్త రూటర్‌ను ఏర్పాటు చేసే సమయంలో సాంకేతిక లోపం తలెత్తినట్లు గుర్తించారు. దాదాపు ఐదు గంటల పాటు రాకపోకలు స్తంభించినప్పటికీ గాల్లో ఉన్న 3,500 విమానాలు సురక్షితంగా ల్యాండ్ అయ్యాయి. సెనేట్ ఇంటెలిజెన్స్ కమిటీ ఉపాధ్యక్షుడు మార్క్ వార్నర్ కూడా ఈ వైఫల్యాల వెనుక ఎలాంటి విదేశీ శక్తుల జోక్యం లేదని ధ్రువీకరించారు.

వాయు కాలుష్యానికి మేమే కారణం: గడ్కరీ

న్యూఢిల్లీ, నవంబరు 18: దేశంలో వాయు కాలుష్యానికి 40 శాతం మేర రవాణా రంగమే కారణమని, ఆ శాఖా మంత్రిగా దీనికి తానే పూర్తి బాధ్యత వహిస్తున్నానని కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీలో జరిగిన 14వ సీఐఐ బయో ఎనర్జీ సదస్సులో గడ్కరీ ప్రసంగించారు. "దేశవ్యాప్తంగా అత్యాధునిక రహదారుల నిర్మాణం జరుగుతోంది. ఫలితంగా వాహనాల సంఖ్య పెరిగి, వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. రవాణా శాఖ మంత్రిగా దేశంలో నెలకొన్న 40 శాతం వాయు కాలుష్యానికి నేనే బాధ్యత వహిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఆటోమొబైల్ పరిశ్రమ విలువ రూ. 14 లక్షల కోట్ల నుంచి రూ. 22 లక్షల కోట్లకు చేరిందన్నారు.

రష్యాలో కుప్పకూలిన సైనిక విమానం

- 19 మంది మృతి

మాస్కో, నవంబర్ 18: రష్యాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. సైబీరియాలోని కెమెరోవోలో సైనిక రవాణ విమానం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఇమానంలో ప్రయానిస్తున్న 19 మంది ప్రాణాలు కోల్పోయారు. రష్యా రక్షణ శాకను ఉటంకిస్తూ అక్కడి ప్రభుత్వ మీడియా ఈ విషయాన్ని వెల్లడించింది. మంగళవారం ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడించింది. రష్యాకు చెందిన ఎ ఎన్-12 సైనిక రవాణ విమానం ప్రయాణంలో ఉండా ఎయెరెవో ప్రాంతంలోని యగునోవోలో కూలిపోయింది. జనావాసాలకు దూరంగ ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ప



బుధవారం సిఎస్ సంజయ్ జాజుతో భేటీ అయిన ఆర్టీసీ ఎండి అనిల్ కుమార్

సిఎస్ సంజయ్ జాజుతో ఆర్టీసీ ఎండి అనిల్ కుమార్ భేటీ

హైదరాబాద్, నవంబరు 18ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) నూతన వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అనిల్ కుమార్ బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఈ భేటీ జరిగింది. నూతన బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో సీఎస్‌ను కలిసిన అనిల్ కుమార్, సంస్థ ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించారు. ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధి, ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాల కల్పన తదితర అంశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. టీజీఎస్ ఆర్టీసీని ఆర్థికంగా, పరిపాలనాపరంగా మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు, ఆర్టీసీ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరువ చేసే మార్గాలపై ఈ సమావేశంలో అభిప్రాయాలను పంచుకున్నారు.

బాధితుల రక్షణ గృహాల్లో నిందితులకు చోటు వద్దు

మానవ అక్రమ రవాణా కేసులపై తెలంగాణ హైకోర్టు కీలక మార్గదర్శకాలు

హైదరాబాద్ (జూబ్లీహిల్స్), నవంబరు 18, ప్రభాతవార్త: మానవ అక్రమ రవాణా, వ్యభిచార గృహాలపై దాడుల సందర్భంగా పట్టుబడిన నిందితులు, నిర్వాహకులను బాధితుల కోసం ఏర్పాటు చేసిన రక్షణ గృహాల్లో ఉంచరాదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. బాధితులు, నిందితులను ఒకే చోట ఉంచడం వల్ల బాధితుల భద్రతకు ముప్పు ఏర్పడటంతోపాటు పునరావాసానికి ఆటంకం కలుగుతుందని పేర్కొంది. నిందితుల కోసం ప్రత్యేక కరెక్టివ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి. సామ్ కోషి, జస్టిస్ నర్సింగ్‌రావు నందికొండలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేసింది. గత ఏడాది ఎస్సార్ నగర్ పోలీసులు ఓ స్పాపై దాడి చేసి తొమ్మిది మంది మహిళలను రక్షి ంచగా, వారిలో గతంలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్న ఓ మహిళను కూడా బాధితులతో కలిపి రక్షణ గృహంలో ఉంచడంపై ప్రజ్వల అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. బాధితులను రక్షణ గృహాలకు పంపే ముందు మేజిస్ట్రేట్లు పూర్తి విచారణ జరిపి కారణాలతో కూడిన ఉత్తర్వులు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. పోలీసు దాడుల సమయంలో బాధితులు, నిర్వాహకులను వేరు చేయాలని, బాధితుల వివరాలను గోప్యంగా ఉంచాలని డీజీపీని ఆదేశించింది. రక్షణ గృహాల్లో భద్రత, వసతులపై సంబంధిత స్వచ్ఛంద సంస్థలతో పోలీసులు సంప్రదింపులు జరపాలని పేర్కొంది. మైనర్ బాధితులను పెద్దల రక్షణ గృహాల్లో ఉంచకుండా బాలల సంక్షేమ కమిటీ ముందు హాజరుపరచాలని స్పష్టం చేసింది. సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో జరిగే మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు సైబర్ క్రైమ్ విభాగంతో సమన్వయం చేసుకోవాలని సూచించింది. విద్యాసంస్థల్లో ప్రతి సెమిస్టర్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు బాధితులకు ఉచిత న్యాయ సహాయం, నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఉత్తర్వుల అమలుపై మూడు నెలల్లో ప్రాథమిక నివేదిక, అనంతరం ప్రతి ఆరు నెలలకోసారి పురోగతి నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖలకు హైకోర్టు స్పష్టం చేసింది.



రాజ్యాంగం ఎస్సి,ఎస్టీలకు ఇచ్చిన రక్షణలు అమలు పరచండి

పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపి మల్లు రవి

హైదరాబాద్, నవంబరు 18.ప్రభాతవార్త: రాజ్యాంగం అణగారిన వర్గాల రక్షణ కోసం కల్పించిన ప్రతి చట్టం అమలు చేసి సమసమాజ నిర్మాణంకు అధికారగణం పూనుకోవాలని కులమత రహిత భారతావని నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని నార్‌కర్నూల్ ఎంపి మల్లు రవి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఎస్సి ఎస్టి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి పాల్గొన్నారు.షెడ్యూల్డ్ కులాలు , షెడ్యూల్డ్ తెగల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలను పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సమీక్ష చేసి వాటి వాటి పురోగతి అంశమై ఆరా తీశారు. ముఖ్యంగా ఉద్యోగ నియామకాల్లో అనుసరిస్తున్న రక్షణలపై కూడా ఆయన అడిగారు. ప్రత్యేకంగా ఒక నియమాకాలు చేపట్టాల్సిన ఆవకశ్యత కూడా ఆయన చెప్పారు. ఈ సమావేశంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ , న్యూ ఇండియా ఇన్సూరెన్స్,ఎన్ఎండిసి, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, మిథాని, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ తదితర సంస్థల ప్రతినిధులతో వివిధ అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు డిజిపి సివి ఆనంద్ ఎంపి డాక్టర్ మల్లు రవి కి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సమావేశంలో సంజయ్ జాజు ,డిజిపిఆనంద్, పార్లమెంట్ సభ్యులు, వివిధ సంస్థల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆత్మ బంధువు, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ: సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,నవంబరు18,ప్రభాతవార్త: భారతదేశ సమగ్రత, సమైక్యత, ఐక్యత కోసం తన జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకురాలు, పేదల ఆత్మ బంధువు, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసిన ధైర్యశాలి ఇందిరాగాంధీ అని స్మరించుకున్నారు. ఆమె చూపిన మార్గం, అమలు చేసిన సంక్షేమ విధానాలు నేటికీ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా దేశానికి ఆమె చేసిన సేవలను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు, 20 సూత్రాల కార్యక్రమం వంటి కీలక నిర్ణయాలతో దేశ ఆర్థిక, సామాజిక రంగాల్లో ఇందిరాగాంధీ అనేక మార్పులకు శ్రీకారం చుట్టారని సీఎం తెలిపారు. పేదలు, బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించాలన్న లక్ష్ యంతో ఆమె అమలు చేసిన పథకాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని చెప్పారు.

ఇందిరాగాంధీ ఆశయాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి స్ఫూర్తి

హైదరాబాద్,నవంబరు 18,ప్రభాతవార్త: భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, దేశ సమగ్రత సమైక్యత కోసం ప్రాణ త్యాగం చేసిన మహనేత ఇందిరాగాంధీ అని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా గురువారం ప్రభుత్వం అమలు చేయడానికి లాంఛనంగా ప్రారంభం చేసే సంక్షేమపథకాలపై ఒక ప్రకటన చేస్తూ దేశంలో పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయీకరణ, భూ సంస్కరణలు, పేదలకు సంక్షేమ పథకాలు అందించడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో ఇందిరా గాంధీ దేశ చరిత్రలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు.ఇందిరమ్మ ఆశయాలే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు మార్గదర్శకమని ఇందిరా గాంధీ పేరుతో తెలంగాణలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వం తీసుకురావడం అభినందనీయమని అన్నారు. కుటుంబంలో సంపాదించే



ఇందిరమ్మ బీమా, చీరెలు, సామాజిక పెన్షన్లతో పేదల సంక్షేమానికి పెద్దపీట..

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

వ్యక్తిని కోల్పోయినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలవాలన్నదే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అన్నారు. అలాగే ఇందిరమ్మ చీరలు తెలంగాణ ఆడపడుచులకు ఆత్మ గౌరవం, ఆత్మీయతకు ప్రతీకగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న గౌరవానికి నిదర్శనమని అన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.సామాజిక పెన్షన్లు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన నిరుపేదలకు సామాజిక భద్రత కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్ యం. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందిస్తూ వారి జీవనానికి భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందనిగతంలో ఇందిరాగాంధీ పేదల పక్షాన నిలబడి దేశంలో సంక్షేమ పాలనకు బలమైన పునాదులు వేస్తే, నేడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అదే స్ఫూర్తితో ప్రజా పాలనను కొనసాగిస్తోందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీకి సంక్షేమం అనేది కేవలం ఎన్నికల హామీ కాదు.. అది ప్రజల పట్ల ఉన్న బాధ్యత. పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడ టం, మహిళలకు భద్రత కల్పించడం, వృద్ధులకు గౌరవప్రదమైన జీవనం అందించడం, ప్రతి నిరుపేద కుటుం బానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరాగాంధీకి మనం అర్పించే నిజ మైన నివాళి అని అన్నారు. ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగిస్తూ తెలం గాణను సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయంలో దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

వ్యవసాయోత్పత్తుల తూకాల్లో మోసాలు

హైదరాబాద్,నవంబరు18,ప్రభాతవార్త: ఎల్‌నీనోతో ఒవైపు వ్యవసా యోత్పత్తుల దిగుబడి తగ్గి రైతులు దిగాలు పడుతుంటే మరోవైపు వ్యవసా యోత్పత్తులను తూకాలు వేసే వ్యాపారులు మోసాలతో దోపిడి చేస్తు న్నారు. ఖరీఫ్‌లో సాగుచేసిన పత్తి, వరి,సోయ, పసుపు, పెసలు,కందులు మిర్చి పెద్ద ఎత్తున మార్కెట్‌కు విక్రయానికి వస్తున్నాయి. వ్యాపారులు వ్యవసాయ మార్కెట్‌లతోపాటు అనేక కొనుగోలు కేంద్రాలలో ఎలక్ట్రానిక్ తూకంపు యం త్రాలను వారికి లభం కలిగే రీతిలో సవరణలు చేసి రైతులను మోసగిస్తున్నారని రైతుల నుంచి ఆందోళన వ్యక్తం అవుతోన్నది. ఎకరాకు ఇరువై క్వింటాళ్ళ దిగుబడి ప్రతికూల వాతావర్ణంలో కూడా ఆనందంలో ఉన్న రైతులకు దళారుల రూపంలో తూకపు అక్రమ విధానాల ఆచరణలో ఎదురవుతోంది. ధాన్యం, పత్తి కొనుగోళ్లలో కొందరు వ్యాపారులు కాంటాలనే ఆయుధంగా చేసుకుని రైతుల కష్టార్జితాన్ని కొల్లగొడుతున్నారు. ఎలక్ట్రానిక్ కాంటాల్లోనూ అక్రమంగా చిప్పులు అమర్చి మోసగిస్తున్న ఘటనలున్నాయి. ఈ వ్యవ

చోద్యం చూస్తున్న తూనికలు కొలతల అధికారులు

హారంపై తూనికలు, కొలతల శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది.పత్తి నాణ్యతను బట్టి క్వింటా రూ.8వేల నుంచి రూ.8500 వరకు పలుకుతోంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించాలంటే రవాణా, ముఠా కూలీల ఖర్చు అదనం కావడం, డబ్బులూ వారం పది రోజుల తర్వాత అందు తాయని భావించిన కొందరు ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నారు.దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు అక్రమ వ్యాపారులు ఎలక్ట్రానిక్ కాంటాల్లో చిప్పులను ఏర్పాటు చేసి కాంటా వేసే సమయంలో తమ జేబుల్లోని రిమోట్ ద్వారా నొక్కి బరువులను ప్రభావితం చేసి 50 కిలోలకు 42 కిలోలు, 44 కిలోలు చొప్పున చూపుతూ మోసాలకు పాల్పడుతున్నారు. దీనికితోడు తేమ, చెత్త, నాణ్యత పేరుతో అదనపు తరుగు తీస్తున్నారు. వీటిపై నిఘా పెడితేనే..అధికారులు ప్రైవేటు కొనుగోలు కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లోని కాంటాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. ఎలక్ట్రానిక్ కాంటాల సీల్స్, ధ్రువీకరణ పత్రాలు, రిమోట్ లేదా ఇతర అక్రమ పరి కరాల వినియోగంపై సాంకేతిక పరిశీలన చేపట్టాలి.రైతులకు న్యాయమైన తూకం, పారదర్శక కొనుగోళ్ల జరిగేలా చర్యలు తీసుకోవాలి.రైతులూ సాధ్యమైంత వరకు కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలిసొంతంగా కాంటాలు ఉంటే వాటి ద్వారా తూకాలు వేసుకోవాలి.పత్తి రైతులు దగ్గరలోని వేబ్రిడ్జిల వద్ద కాంటాలు వేయించుకోవడం మేలురైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చినా.. కాంటాల కుతంత్రాలతో చేతికి అందే సొమ్ము తగ్గిపోయే ప్రమాదం ఉంది. తూనికలు కొలతల అధికారులు ఎక్ట్రానిక్ తూకాలను తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది.

ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్‌లో సాంకేతిక ప్రదర్శన

మెరుగైన రోడ్లు, వంతెనల కోసం సాంకేతిక నైపుణ్య ఆవిష్కరణకు దోహదం

ఒకే చోట 104 కంపెనీలు నూతన సాంకేతికతలు, సామగ్రి, ఆలోచనల ప్రదర్శనలు



బుధవారం హైదరాబాద్‌లో ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సమావేశంలో సాంకేతిక ప్రదర్శనను ప్రారంభిస్తున్న మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త: ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ 85వ వార్షిక సమావేశం 2026 లో భాగంగా ఏర్పాటు చేసిన సాంకేతిక ప్రదర్శనను తెలంగాణ ప్రభుత్వ రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బుధవారం హైటెక్స్‌లో ప్రారంభించారు. రహదారుల రంగంలో అందుబాటులోకి వస్తున్న తాజా ఆలోచనలు ఈ ప్రదర్శనలో ప్రదర్శనకు ఉంచారు. ప్రాంగణంలోని పి.వి. నరసింహారావు హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో 401 స్టాళ్లు ఏర్పాటు చేయగా, 104 అంతర్జాతీయ, భారతీయ కంపెనీలు తమ ఆవిష్కరణలు ప్రదర్శించాయి. నూతన నిర్మాణ సామగ్రి, ఆధునిక పరికరాల నుండి సురక్షితమైన రోడ్ల కోసం ఇంజనీరింగ్ పరిష్కారాల వరకు, రోడ్లు, వంతెనల నిర్మాణం, నిర్వహణ పద్ధతులు ఎలా మారుతున్నాయో ఈ స్టాళ్లు ప్రదర్శి స్తున్నాయి .ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బలమైన, సురక్షితమైన, భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉండే రహ దారులు, మౌలిక సదుపాయాలను నిర్మించాలనే స్పష్టమైన లక్ష్యంతో తెలంగాణ ముందుకు సాగుతోం దన్నారు. ఇంజనీర్లు, విధాన రూపకర్తలు, పరిశోధకులు, పరిశ్రమల ప్రతినిధులు ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు విజ్ఞానాన్ని పంచుకోవడానికి, రహదారులను మరింత సురక్షితంగా, సుస్థిరంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే మార్గాలపై చర్చించడానికి ఈ ప్రదర్శన అవకాశం కల్పిస్తోంది.ఈ సాంకేతిక ప్రదర్శనలో ఒక ప్రధాన ఆకర్షణగా రామప్ప పెవిలియన్ నిలుస్తోంది. ఇది పాలంపేటలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన రామప్ప ఆలయ నమూనాని ప్రదర్శించడమే కాకుండా, తెలంగాణలో రహదారులు, భవనాల శాఖ నిర్మించిన ప్రతిష్టాత్మకమైన రహదారులు, భవనాలు , వంతెనలను కూడా ప్రదర్శిస్తుంది. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనే రైజింగ్ తెలంగాణ మిషన్ లక్ష్య సాధన దిశగా తెలంగాణా రాష్ట్రం పనిచేస్తోంది. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు గ్రామీణ ప్రాంతాల భాగస్వామ్యాన్ని పెంచి, అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయడానికి అవసరమైన అనుసంధానాన్ని రహదారులు, జాతీయ రహదారులు కల్పించనున్నాయి. 2030 నాటికి చిన్నారుల రహదారి భద్రతకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక కూడా ఈ విస్తృత కార్యక్రమంలో భాగంగా ఉంది. ఈ ప్రదర్శన, 2026 నవంబర్ 19 నుండి 22 వరకు జరిగే ఐఆర్‌సీ 85వ వార్షిక సమావేశంలో ఒక భాగం. నవంబర్ 19 నుండి 21 వరకు, ప్రతినిధులు పంతొమ్మిది సాంకేతిక సమావేశాలకు హాజరవుతారు. భారతదేశం, విదేశాల నుండి 3,000 మందికి పైగా ప్రతినిధులు హాజరవుతారని అంచనా.

అంతర్జాతీయ క్రియేటివ్ వాబ్‌గా హైదరాబాద్: మంత్రి జూపల్లి

ఎవిజిసిఎక్స్‌ఆర్ రంగానికి తెలంగాణలో అపార అవకాశాలు



గోల్ఫ్ క్లబ్‌లో పరిశ్రమ ప్రముఖులతో నిర్వహించిన ఏవీజీసీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

మెహిదీపట్నం, నవంబరు 18, ప్రభాతవార్త : యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్‌లో బుధవారం పరిశ్రమ ప్రముఖులతో నిర్వహించిన ఏవీజీసీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రైజింగ్2047 లక్ష్యాల సాధనలో ఏవీజీసీఎక్స్ఆర్, పర్యాటక రంగాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. 2034 నాటికి లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. తెలుగు సినిమా ఇప్పటికే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, డిజైన్, ఆధునిక సృజనాత్మక సాంకేతిక రంగాల్లోనూ హైదరాబాద్‌కు మంచి ప్రతిభ, అనుభవం ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. డిసెంబరు 7 నుంచి 13 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో ఇండియా జాయ్2026 నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబరు 7 నుంచి 9 వరకు జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏడు రోజుల పాటు జరిగే ఇండియా జాయ్2026కు 80 వేల మందికి పైగా బీ2సీ సందర్శకులు, 8,500 మందికి పైగా బీ2బీ ప్రతినిధులు, 20కి పైగా దేశాల నుంచి వచ్చే ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఇండియా జాయ్ విజయవంతం కావడంలో పరిశ్రమ వర్గాల భాగస్వామ్యం కీలకమని మంత్రి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ఫిల్మ్ స్కూళ్లు, యానిమేషన్, గేమింగ్ సంస్థలు తమ విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడంతోపాటు పరిశ్రమ నిపుణులతో నేరుగా మాట్లాడి, భవిష్యత్తు ఉపాధి అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కృత్రిమ మేధ (ఏఐ) కారణంగా వస్తున్న మార్పులను ప్రస్తావిస్తూ, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మరింత వైవిధ్యభరితంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఏవీజీసీఎక్స్ఆర్ రంగాన్ని వ్యూహాత్మక రంగంగా అభివృద్ధి చేయాలని మంత్రి పేర్కొన్నారు సమావేశంలో పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్, గ్రీన్ గోల్డ్ యానిమేషన్ డైరెక్టర్ టోమాజ్ వాల్జాక్, గ్రీన్ గోల్డ్ యానిమేషన్ సీఎంఓ భరత్ లక్ష్మీపతి, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ కవిత, రోటోమేకర్ సీఈఓ, టీవీఏజీఏ జనరల్ సెక్రటరీ, ఇండియాజాయ్ సహ వ్యవస్థాపకుడు మైక్ యాతం, పర్పుల్‌టాక్ సీటీఓ వంశీ, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ శ్రీ కె. కె. సెంథిల్ కుమార్, ఎక్స్ఫీరియం చైర్మన్ రాందేవ్, ఇన్వెస్ట్ తెలంగాణ ఏవీజీసీ ఆరెంజ్ ఎకానమీ డైరెక్టర్ వల్లభిలు పాల్గొన్నారు.

పేదల ఆత్మ బంధువు, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ: సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,నవంబరు18,ప్రభాతవార్త: భారతదేశ సమగ్రత, సమైక్యత, ఐక్యత కోసం తన జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకురాలు, పేదల ఆత్మ బంధువు, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసిన ధైర్యశాలి ఇందిరాగాంధీ అని స్మరించుకున్నారు. ఆమె చూపిన మార్గం, అమలు చేసిన సంక్షేమ విధానాలు నేటికీ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా దేశానికి ఆమె చేసిన సేవలను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు, 20 సూత్రాల కార్యక్రమం వంటి కీలక నిర్ణయాలతో దేశ ఆర్థిక, సామాజిక రంగాల్లో ఇందిరాగాంధీ అనేక మార్పులకు శ్రీకారం చుట్టారని సీఎం తెలిపారు. పేదలు, బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించాలన్న లక్ష్ యంతో ఆమె అమలు చేసిన పథకాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని చెప్పారు.



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్, నవంబరు 18,ప్రభాతవార్త: రాబోయే తెలంగాణ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కీలక అంశాలను వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు దేశం మొత్తం యువ రక్తాన్నే కోరుకుంటోందని, యువ నాయకత్వంతోనే మార్పు సాధ్యమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం సిపిఐ పార్టీ నేతలు, విద్యార్థి సంఘాలుకార్యకర్తలు ముందుండి నడిపిస్తారని స్పష్టం చేశారు.రాబోయే ఎన్నికల్లో రెండు గ్రాడ్యుయేట్ స్థానాల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడానికి తమ సర్వశక్తులు ఒడ్డుతామని, అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం తమ పార్టీ పూర్తి స్థాయిలో పనిచేస్తుందని కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు.తన అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, పార్టీ నాయకత్వానికి కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మిత్రపక్షమైన సిపిఐ మద్దతు తనకు మరింత బలాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సామా రామ్మోహన్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని మగ్దుం భవన్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతోపాటు ఆ పార్టీ సీనియర్ నాయకులను ప్రత్యేకంగా కలిశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం సిపిఐ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు కలిసి పనిచేయాలని కోరారు.ఈ సందర్భంగా సామా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్, సిపిఐ మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధాలు, రాజకీయ సమన్వయం ఈ ఎన్నికల్లో మరింత బలంగా ప్రతిబింబిస్తాయని అన్నారు. రెండు పార్టీలు సమన్వ



తిరుమల అన్నమయ్య భవనంలో సమావేశమైన టిటిడి సాధికారిక మండలి

డిసెంబర్ 20 నుంచి వైకుంఠ ద్వార దర్శనం

- పది రోజులు 8.34 లక్షల మందికి అవకాశం
- తొలి మూడురోజులు ఆన్‌లైన్‌లోనే ఎస్ఎస్‌డి టోకెన్లు

తిరుమల, నవంబర్ 18(ప్రభాతవార్త ప్రతినిధి): తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 20 నుండి 29వ తేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు కల్పించనున్నారు. ఇందుకోసం 8.34 లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించారు. తిరుమల అన్నమయ్య భవనంలో బుధవారం సాయంత్రం టిటిడి సాధికారిక మండలి తొలిసమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాధికారిక మండలి ఛైర్మన్ ,ఇఒ ముద్దాడ రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశికి సామాన్య భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజులకు సంబంధించి ఎస్ఎస్‌డి టోకెన్లను ఆన్ లైన్ లో విడుదల చేస్తారు.తొలి రెండు రోజులు సర్వ దర్శనం ఉండదు. తర్వాత 8 రోజులు భక్తులకు సర్వదర్శనం అమలు చేయడం జరుగుతుంది. అలిపిరి-ఎస్.వి. జూ పార్క్ రోడ్డుకు సమీపంలోని టిటిడి స్థలంలో 2,750 కోట్ల రూపాయలు శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మించనున్న యాత్రికుల టౌన్‌షిప్ కోసం డిపిఆర్, డిజైన్ల తయారీ, ప్రాజెక్టు పర్యవేక్షణ కోసం కన్సల్టెన్సీ సంస్థను ఎంపిక చేయాలని నిర్ణయంతీసుకున్నారు. ఇందులో భక్తులకు మెరుగైన వసతి, ఆధునిక మోలిక సదుపాయాలు కల్పించనున్నారు.టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయింపులో భాగంగా సీనియారిటీ జాబితా 2007 ఆధారంగా ఫేజ్ 3లో విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్లు, వారి వారసులకు పల్లం గ్రామంలో ప్లాట్లు కేటాయించడానికి ఆమోదించారు. దీంతోబాటు మిగిలిన అర్హులకు కేటాయింపు పరిశీలనకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పాదిరేడులో ఇంట స్థలాల అభివృద్ధిలో భాగంగా టిటిడి 65 శాతం, ఉద్యోగులు/కేటాయింపుదారులు 35 శాతం ఇప్పటికే కేటాయించిన 230 కోట్ల రూపాయలు ధృవీకరణకు ఆమోదం తెలిపారు.

రైతులకు 31 లక్షల మంది అన్నదాతలకు అందని రుణాలు

బ్యాంకుల గుండె కోత



- వానాకాలంలో లక్ష్యం రూ.1,81,035 కోట్లు
- ఇచ్చింది 53.55 శాతంగా రూ.96,942 కోట్లు
- సహకార బ్యాంకుల లక్ష్యం రూ.15,533 కోట్లు
- పంపిణీ చేసింది 29.41%తో రూ.5,318 కోట్లు
- అధిక వడ్డీలకు ప్రైవేట్ బ్యాంకులే దిక్కు!

హైదరాబాద్, నవంబరు 18,(ప్రభాతవార్త): వ్యవసాయంలో అత్యంత కీలకమైన వానాకాలం సీజనుకు సంబంధించి రుణాల విషయంలో తెలంగాణలో బ్యాంకులు ఉదాసీన వైఖరి అవలం బిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాల మేరకు ప్రధానంగా సన్న, చిన్నకారు రైతులకు రుణాలు అందించడంలో బ్యాంకులు లక్ష్యాలను చేరుకోవడం లేదు. అదే సహకార బ్యాంకులు మరీ రుణాల మంజూరులో దిగజారిపోయాయి. రైతులు, వ్యవసాయ పంటల కోసమే ఏర్పాటైన సహకార బ్యాంకులు రైతులకు రుణాలు ఇవ్వకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకుల నుండి అన్నదాతలకు సహకారం నామమాత్రంగానే ఉంటోంది. సహకార బ్యాంకుల పనితీరు మరీ దయనీయంగా ఉంది. పంట రుణాలు మంజూరుకు సహకార బ్యాంకులు ఆసక్తి చూపడం లేదు. సాగు సీజన్లలో రైతులకు పంట రుణాలు ఇవ్వడంలో వాణిజ్య బ్యాంకులతో పాటు, సహకార బ్యాంకులు సైతం మొండి చెయ్యి చూపుతున్నాయి. లక్ష్యాలు ఘనంగా ఉన్నా, వాటి ఆచరణలో మాత్రం వెనుకబడిపోతున్నాయి. రాష్ట్రంలో పట్టాదారుల సంఖ్య సుమారు 65 లక్షలు ఉండగా, బ్యాంకులు మాత్రం 33.85 లక్షల మంది రైతులకు మాత్రమే పంట రుణాలు అందచేస్తున్నాయి. ఇంకా 31 లక్షల మంది రైతుల పంట రుణాలు దూరంగా ఉంటున్నారు. ఇటీవల ముగిసిన వానాకాలం సీజనులో రాష్ట్రం మొత్తం మీద రూ.1,81,035 కోట్ల లక్ష్యానికి 53.55 శాతం చొప్పున రూ.96,942 కోట్లు మాత్రమే పంపిణీ చేశాయి. ఇందులో ప్రభుత్వ బ్యాంకుల లక్ష్యం రూ.1,15,359 కోట్లకు, 54.24 శాతంగా రూ.62,567 కోట్లు మాత్రమే ఇచ్చాయి. సహకార బ్యాంకులు అయితే పంట రుణాల లక్ష్యం రూ.15,533 కోట్లకు కేవలం 29.41 శాతం మేర రూ.5,318 కోట్లనే ఇచ్చి రైతులను తీవ్ర నిర్లక్ష్యం చేశాయి. ఇక 2025-26 వానాకాలంలో చూస్తే నిర్దేశించుకున్న రూ.1.65,298 కోట్ల రుణాల లక్ష్యంలో 50.87 శాతం మేర రూ.84,088 కోట్లను మాత్రమే బ్యాంకులు రైతులకు మంజూరు చేసి చేతులు దులుపుకొన్నాయి. ఇందులో ప్రభుత్వ బ్యాంకులు రూ.1,02,380 కోట్ల లక్ష్యానికి 52.07 శాతం చొప్పున రూ.53,307 కోట్లు రైతులకు రుణాలు మంజూరు చేశాయి. ఇదే కాలానికి సహకార బ్యాంకుల పరిస్థితి మరీ ఘోరంగా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సాగు రుణాల లక్ష్యం రూ.12,588 కోట్లకు గను, 33.94 శాతం మేర కేవలం రూ.4,273 కోట్లే పంపిణీ చేయడం గమనార్హం. అదే 2025-26 యాసంగి సీజనుకు సంబంధించి ఈ ఏడాది జూన్ నెలాఖరు వరకూ 1.81,053 కోట్ల రుణాలను మంజూరు చేయాలనే లక్ష్యానికి గాను, కేవలం 28.91 శాతంగా రూ.52,337 కోట్లను మాత్రమే రైతాంగానికి పంపిణీ చేశాయి. ఇందులో సహకార బ్యాంకులు అయితే రుణ లక్ష్యం రూ.15,533 కోట్లకు గాను అత్యంత దారుణంగా 8.52 శాతం చొప్పున రూ.1,323 కోట్లే రైతులకు పంపిణీ చేసి చేతులెత్తేశాయి. ఇక ప్రస్తుత రబీ సీజన్‌కు సంబంధించి అన్ని బ్యాంకులు రూ.38,268 కోట్ల పంట రుణాల పంపిణీ లక్ష్యంగా నిర్దేశించుకున్నాయి. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఈ యాసంగిలో లక్ష్యానికి మించి రైతులకు రుణాలు మంజూరు చేయడం అత్యవసరం కానుంది. కాని ఎంత మేరకు బ్యాంకులు పంట రుణాలు మంజూరు చేస్తాయనేది సందిగ్ధమే అవుతోంది. మరోపక్క రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ రుణ ప్రణాళికలో తీవ్ర జాప్యం జరుగుతోంది. రాష్ట్ర రుణ ప్రణాళికను ఆలస్యంగా విడుదల చేస్తున్నా, జిల్లాల్లో లీడ్ బ్యాంకుల ఆధ్వర్యంలో జిల్లా రుణ ప్రణాళికలు ఆమోదించడంలో మరింత తీవ్ర జాప్యమవుతోంది. దీంతో వానాకాలం రుణాలు ఇవ్వడం ఆలస్యంగా ప్రారంభమవడమే కాకుండా నిర్దేశించిన లక్ష్యాలను చేరక వెనుకబడి పోతున్నాయి. ఈ విధంగానే ప్రస్తుత వానాకాలం సీజన్ ప్రారంభమైన రెండు నెలలకు కూడా జిల్లా రుణ ప్రణాళికలు ఖరారు కాకపోవడంతో లక్ష్యం మేరకు రైతులకు పంట రుణాలు అంద లేదు. ఇదే సమయంలో పంటల సాగుకయ్యే పెట్టుబడికి, బ్యాంకులు అరకొరకగానే ఇస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులకు సాగు పెట్టుబడి ఖర్చుల కోసం అధిక వడ్డీలకు ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వద్ద అప్పులు చేస్తున్నారు. ఫలితంగా రైతులు మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.

ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలు కేంద్రంగా ఉండాలి

- వాటి ఫలాలు సామాన్యులకు అందేలా చూడాలి
- మంత్రివర్గ సమావేశంలో ప్రధాని నరేంద్రమోడీ
- మంత్రులకు నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్ష

న్యూఢిల్లీ, నవంబరు 18: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బుధవారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో కేంద్ర మంత్రుల మండలి సమావేశం నిర్వహించారు. ఫిలిప్పీన్స్‌లోని మనీలాలో జరిగిన ఇండియా-ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొని తిరిగి వచ్చిన కొద్ది గంటలకే సమావేశం ప్రారంభమైంది. మూడున్నర గంటల పాటు సాగిన సమావేశంలో సుపరిపాలన విధానపరమైన అంశాలు, కొనసాగుతున్న కార్యక్రమాలపై విస్తృత చర్చలు జరిగాయి. ప్రభుత్వ పథకాలన్నీ ప్రజల కేంద్రంగా ఉండాలని, వాటి ఫలాలు సామాన్యులకు అందేలా చూడాలని ప్రధాని మోదీ తన మంత్రులకు సూచించారు. సెప్టెంబరులో జరిగిన మంత్రుల మండలి సమావేశంలో మంత్రులకు నిర్దేశించిన లక్ష్యాల పురోగతిపై ఆయన వారి నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మూడు కీలక ప్రజెంటేషన్లు ఇచ్చారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను, ముఖ్యమైన ప్రజా సంక్షేమ పథకాల ప్రస్తుత స్థితిని వివరించాయి. వీటిలో పేదరిక నిర్మూలన, వామపక్ష తీవ్రవాద నిర్మూలనకు సంబంధించిన అంశాలు ఉన్నాయి. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చివరి వ్యక్తి వరకు చేరాలని, సుపరిపాలన లక్ష్యాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు కావాలని ఈ సమావేశంలో ప్రధానంగా నొక్కి చెప్పారు. 'వికసిత్ భారత్ 2047 కోసం రూపొందించిన రోడ్‌మ్యాప్ ఈ సమావేశంలో ప్రధానాంశంగా నిలిచింది. ఈ యేడాది సెప్టెంబరులో జరిగిన 'చింతన్ శిబిర్' సమావేశంలో కూడా ఇదే ప్రధాన అంశంగా చర్చించారు. మనీలా పర్యటన తర్వాత ప్రధాని మోదీ నిర్వహించిన మొదటి మంత్రివర్గ సమావేశం ఇది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగవచ్చనే ఊహాగానాల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. రాజ్యసభ సభ్యులుగా ఉన్న కొందరు మంత్రులు మంత్రివర్గంలో కొనసాగక పోవడంతో, పునర్వ్యవస్థీకరణ ఉంటుందని భావిస్తున్నారు. విద్యా శాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన తర్వాత, ఆ శాఖ అదనపు బాధ్యతలను ప్రహ్లాద్ జోషికి అప్పగించారు.

శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తికి బ్రేక్

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త : జలాశయంలో నీటి నిల్వలు సరిపోకపోవడం వల్ల శ్రీశైలం కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాలు విద్యుత్ ఉత్పత్తిలో అత్యంత క్లిష్టమైన సంవత్సరాల్లో ఒకదాన్ని ఎదుర్కొంటున్నాయి. జలాశయంలో ప్రస్తుతం కేవలం 48.2494 టీఎంసీల నీరు మాత్రమే మిగిలి ఉంది. దీంతో కుడి, ఎడమ ఒడ్డున ఉన్న జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కూడా నిలిచిపోయింది. ఈ ఏడాది ఇప్పటివరకు జలశయానికి 258.2222 టీఎంసీల నీరు రాగా, అందులో 119.07 టీసీలను విద్యుత్ ఉత్పత్తికి, 90.91 టీఎంసీలను సాగునీటి అవసరాలకు వినియోగించాయి. కుడి గట్టుకు సంబంధించి ఈ విద్యుత్ కేంద్రానికి 770 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉంది, ఇందులో ఏడు యూనిట్లు ఉండగా, ఒక్కొక్కటి 110 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగలవు. ఈ జలవిద్యుత్ కేంద్రం ఈ సంవత్సరం 1,100 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలనే లక్ష్యానికి బదులుగా, 11.132 టీఎంసీల నీటిని వినియోగించుకుని 73.26 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసింది. శ్రీశైలం డ్యామ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వేణు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత ఏడాదిలో ఇప్పటివరకు జలాశయానికి మొత్తం 258.2222 టీఎంసీల వరద నీరు చేరిందని తెలిపారు. ఈ మొత్తం నీటిలో 119.07 టీఎంసీలను రెండు రాష్ట్రాలు విద్యుత్ ఉత్పత్తికి వినియోగించుకున్నాయని ఆయన చెప్పారు.

మునుగోడు కోసం మరో కురుక్షేత్రం

ప్రభుత్వానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరిక



మునుగోడు, నవంబర్ 18 (ప్రభాత వార్త): తెలంగాణ కేవలం కొడంగల్, మధిర నియోజక వర్గాల అభివృద్ధికి పరిమితం కాదని, మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించకపోతే మరో కురుక్షేత్ర యుద్ధం తప్పదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తన క్యాంపు కార్యాలయం ఆవరణలో బుధవారం నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గంలో చేపట్టిన రహదారి అభివృద్ధి పనులకు నిధులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్లు 6నెలలకే పనులు నిలిపివేసి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొడంగల్‌కు రూ.10 వేల కోట్లు కాదు.. రూ.20 వేల కోట్లు తీసుకెళ్లిన అభ్యంతరం లేదని, మునుగోడు అభివృద్ధికి కూడా తగిన నిధులు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి నిధులు అడుగుతున్నప్పుడు సహకరించాల్సింది పోయి,పండబెట్టి తొక్కుతానడం సమంజసం కాదన్నారు.

ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణ

హైదరాబాద్, నవంబరు18, ప్రభాతవార్త: 'మీ ప్రధాన కార్యాలయం ముంబయిలోనే ఉంచుకోండి.. తయారీ, వ్యాపార విస్తరణ, అభివృద్ధి కార్యకలాపాలను తెలంగాణలో చేపట్టండి' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ముంబయి పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.తయారీ, సాంకేతికత, ఆవిష్కరణలు, వ్యాపార విస్తరణకు తెలంగాణను గమ్య స్థానంగా ఎంచుకోవాలని కోరారు. ముంబయిలోని వర్లీలో ఫోర్ సీజన్స్ హోటల్‌లో బుధవారం భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) సహకారంతో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026' రోడ్‌షోలో మంత్రి ప్రసంగించారు. ముంబయి నుంచి పెట్టుబడులను తరలించుకురావాలన్నది తమ ఉద్దేశంకాదని, అక్కడి సంస్థలు తమ ప్రధానకార్యాలయాలను కొనసాగిస్తూనే తెలంగాణలో ఉత్పత్తి, వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకునేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమన్నారు.తెలంగాణ, ముంబయి మధ్య కొనసాగుతున్న అనుబంధాన్ని గుర్తుచేశారు.

యాసంగిలో రైతు భరోసా అమలు

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త : తెలంగాణలో యాసంగి(రబీ) సీజన్‌లో రైతు భరోసా అమలుకు రాష్ట్ర సర్కార్ ముందుకొచ్చింది. ఎల్‌నినో ప్రతి కూల పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో యాసంగి సాగు సందిగ్ధంగా మారిన పరిస్థితుల్లో రైతు భరోసా అమలుపై తర్జన భర్జన పడుతోంది. అయితే రైతుల నుండి వ్యతిరేకతతో పాటు, ప్రతిపక్షాల విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతో ఎట్టకేలకు రైతుభరోసా అమలు చేయాలని నిర్ణయించినట్టు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు ఇందుకు గాను దాదాపు రూ.8,500 కోట్లు అవసరం ఉంటుందని అంచనా. ఈ నేపథ్యంలో నిధుల సేకరణ విడుదలపై ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఈసారి రైతుభరోసాను ఏ ప్రాతిపదికన అందించాలనే అంశంపై మల్లగుల్లాలు పడుతోంది. ప్రధానంగా ఈ సీజన్‌లో సాగు చేసిన భూములకే ఇవ్వాలా? లేక వానాకాలంలో సాగుచేసిన విస్తీర్ణాన్ని పరిగణలోకి తీసుకోవాలా? అనేదానిపై చర్చిస్తున్నారు. అయితే నిబంధనలతో సంబంధం లేకుండా అర్హులైన రైతులందరికీ రైతు భరోసాను సకాలంలో అందించాలని సీఎం పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది.

ఉత్తమ్‌ను కలిసిన సివిల్ సప్లై శాఖ కమిషర్

హైదరాబాద్,నవంబరు18,ప్రభాతవార్త: రాష్ట్ర పౌర సరఫరాల శాఖా కమిషనర్ గా నియమితులైన వై.నాగిరెడ్డి బుధవారం రోజున డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వంకు ఏలాంటి నష్టం లేకుండా మిల్లర నుంచి ప్రతిగింజ రాబట్టాలని మంత్రి కోరారు.

సీఎంతో సీపీ మహేష్ భేటీ



హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేబట్టిన మహేష్ భగవత్ బుధవారం సిఎం రేవంత్ రెడ్డిని ఆయన ఇంట్లో మర్యాద పూర్వకంగా కలిశారు. పోలీసు కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత సిఎంను ఆయన కలవడం ఇదే తొలిసారి. హైదరాబాద్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు, సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడికి కఠినంగా వ్యవహరించాలని కమిషనర్‌కు సీఎం రేవంత్ సూచించారు. అంతకుముందు మహేష్ భగవత్ చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజును. సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనర్లు రమేష్‌రెడ్డి, సుమతీని సీపీ మహేష్ భగవత్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

దివ్యాంగులకు సమాన అవకాశాలు

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త : దివ్యాంగులు అన్ని రంగాల్లోనూ సమాన అవకాశాలు పొందడమే వికసిత భారత్ లక్ష్యం కావాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా బుధవారం పాల్గొని మాట్లాడుతూ సుగమ్య భారత్ అభియాన్‌ను కేవలం మోలిక సదుపాయాల కల్పన కార్యక్రమంగా కాకుండా దివ్యాంగుల హక్కులు, ఆత్మగౌరవం, స్వావలంబనకు భరోసా కల్పించే జాతీయ ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. వికసిత భారత్-2047 లక్ష్య సాధనలో దివ్యాంగుల సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.దివ్యాంగుల హక్కుల పరిరక్షణ చట్టం-2016 నిబంధనలను పటిష్ఠంగా అమలు చేయాలని లక్ష్మణ్‌కుమార్ కోరారు.

డిజిపి, హోంశాఖకు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి రాష్ట్ర హోం శాఖ, డిజిపి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్, టాస్క్‌ఫోర్స్ డిసిపిలకు నోటీసులు జారీ చేశారు. ఈ ఆరోపణలపై పూర్తి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. బోరబండ ప్రాంతానికి చెందిన బి. బాలరాజ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై హైకోర్టు ఈ విచారణ చేపట్టింది. టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పోలీసు యూనిఫాం ధరించకుండా, సాధారణ పౌర దుస్తుల్లో వచ్చి తనిఖీలు, సోదాలు నిర్వహిస్తున్నారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే సోదాలు చేయడం, వస్తువులను స్వాధీనం చేసుకోవడం చట్టవిరుద్ధమని పిటిషనర్ పేర్కొన్నారు.ఎఫ్ఐఆర్ నమోదు చేయకముందే దర్యాప్తు చేపట్టడం బీఎన్ఎస్ఎస్ 2023 నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. సంబంధిత వ్యక్తులకు తమ వాదన వినిపించే అవకాశం ఇవ్వకుండా, పారదర్శకత లేకుండా పోలీసులు వ్యవహరిస్తున్నారని వాదించారు. అలాగే సెర్చ్ వారెంట్లు జారీచేసే అధికారం కేవలం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌లకు మాత్రమే ఉంటుందని, ఎసిపి స్థాయి అధికారులు ఈ సెర్చ్ వారెంట్లు జారీ చేయడం చట్టబద్ధం కాదని ఆయన తెలిపారు.

కృత్రిమ మేధతో పర్యావరణ రోడ్లు

హైదరాబాద్,నవంబరు 18,ప్రభాతవార్త: కృత్రిమ మేధ జోడింపుతో పర్యావరణ హితమైన రోడ్లను నిర్మించి దేశంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ సంతులిత అభివృద్ధికి బాటలు వేస్తామని రాష్ట్ర రోడ్లుభవనాలు, సినిమాటో గ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకరెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లో బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ గురువారం నుంచి 22 వరకు హైదరాబాద్, హైటెక్స్ వేదికగా 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సమావేశాలు జరుగనున్నాయన్నారు.ఈ ప్రతిష్టాత్మక ఐఆర్‌సి సమావేశాలకు మన తెలంగాణ ఆతిథ్యం ఇస్తోందన్నారు. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సదస్సు ఈ ఏడాది తెలంగాణలో నిర్వహించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని నేను వ్యక్తిగతంగా కలిసి కోరగా వారు అంగీకారం తెలిపారు. గడ్కరీ ఉదయం పదకొండున్నరకు సమావేశాలను ప్రారంభిస్తారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు,ఇతర రాష్ట్రాల మంత్రులు, ఎంపిలు ప్రముఖులు పాల్గొంటారని వివరించారు. ఓవర్ ఆల్‌గా 3500 మంది ప్రతినిధులు పాల్గొంటారని ఆయన అంచనా వేశారు ఇండియన్ రోడ్ కాంగ్రెస్ 1934 సంవత్సరంలో ఏర్పాటు చేశారని , ఇప్పటివరకు 6 సార్లు హైదరాబాద్ వేదికగా ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సమావేశాలు జరిగాయన్నారు. స్వాతంత్రానికి పూర్వం దక్కన్ సంస్థానం కాలంలో 1938లో 4వ ఐఆర్‌సి మొదటిసారిగా హైదరాబాద్‌లో జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా హైదరాబాద్‌లో 77వ ఐఆర్‌సి 2016లో జరిగిందని వివరించారు. ప్రస్తుతం 85వ ఐఆర్‌సి నేటి నుంచి 22 వరకు జరుగుతుందన్నారు. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ ఏర్పాటైనప్పటి నుంచి దేశంలో రోడ్లు, వంతెన నల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకరెడ్డి

హైటెక్స్ వేదికగా...

ఈసారి హైటెక్స్ వేదికగా సమావేశంలో పర్యావరణానికి అనుకూలమైన రోడ్ల నిర్మాణం, వాతావరణ మార్పులను తట్టుకునేలా మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఆధునిక రవాణా వ్యవస్థలపై డిస్కషన్ ఉంటుందన్నారు.ముఖ్యంగా ప్రతి ఒక్కరికీ సురక్షితంగా నడిచే హక్కు అంశంపై ప్యానల్ డిస్కర్షన్లో భాగంగా చర్చ జరగనుందని తెలిపారు. రాష్ట్రంలో పెరుగుతున్న పరిశ్రమలు, వ్యాపారాలు, పట్టణాలకు అనుగుణంగా మంచి రోడ్లు, మెరుగైన కనెక్టివిటీ కల్పించాలని నిర్ణయించామన్నారు.

- ప్రతికూల అనుకూల వాతావరణంలో ప్రమాద రహిత రోడ్ల ఏర్పాటు లక్ష్యం
- నేటి నుంచి 22 వరకు హైదరాబాద్‌లో 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సదస్సు
- నేడు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి, సీఎం రేవంత్‌రెడ్డిచే ప్రారంభం
- ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

ఆర్‌అండ్‌బికి రూ.5,677 కోట్లు ..

2026-27 బడ్జెట్‌లో రోడ్లు, బ్రిడ్జిల కోసం రూ.5,677 కోట్లు కేటాయించుకున్నాం. హైదరాబాద్-విజయవాడ హైవే విస్తరణ, హైదరాబాద్ ఎలివేటెడ్ కారిడార్ వంటి కీలక ప్రాజెక్టులపై దృష్టి పెట్టామఇ తెలిపారు. ఫ్యూచర్ సిటీ-బందర్ పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ హైవే, ఎన్‌హెచ్ 167 అభివృద్ధి, కరీంనగర్-వరంగల్ హైవే, హామ్ పద్ధతిలో గ్రామీణ రోడ్ల నిర్మాణం వంటి పనులు చేపడుతున్నామన్నారు. ఈ రోడ్లు పూర్తయితే హైదరాబాద్‌తోపాటు వివిధ ప్రాంతాల్లోని పారిశ్రామిక రంగం పురోగతి సాధిస్తోందని ఆయన అంచనా వేశారు.

తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా...

2025-26లో రాష్ట్ర జిఎస్‌డిపి సుమారు 17.82 లక్షల కోట్లకు చేరిందని వెంకరెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యంలో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందన్నారు. ఈ సదస్సులో సుమారు 400 ఎగ్జిబిషన్ స్టాళ్లు, 19 టెక్నికల్ సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాన్ని చేరుకోవడంలో రోడ్ల శాఖ కీలక పాత్ర పోషిస్తుందని వెంకటరెడ్డి అంచనా వేశారు.

రూ.1,087 కోట్ల మంజూరు

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త : కేంద్ర ప్రోత్సాహకం కింద వివిధ సందర్భాల్లో ఇప్పటి వరకూ రూ.1,087.64 కోట్లను తెలంగాణకు మంజూరు చేసిందని వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. వ్యవసాయ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు అమలు చేసిన వినూత్న విధానాలు, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా సాధించిన పురోగతికి ఈ గుర్తింపు నిదర్శనమన్నారు.

హోటళ్లు, రెస్టారెంట్లపై టిజి సేఫ్ దాడులు

హైదరాబాద్ నవంబరు 18, ప్రభాతవార్త: రాష్ట్ర స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టిజి సేఫ్) బుధవారం గ్రేటర్ హైదరాబాద్‌లో పది హోటళ్లపై దాడులు నిర్వహించింది. లైసెన్స్ లేకుండా నడుస్తున్న హోటళ్లు, అపరిశుభ్రంగా వున్న వంటశాలలు, రియూజ్డ్ వంట నూనె, లేబుల్స్ లేని ఆహార పదార్థాలు, గడువు ముగిసిన ఆహార పదార్థాలు, వంటలు చేసేవారు పరిశుభ్రంగా వుండక

భారత్ గెలుపు

బంగ్లాదేశ్ 8 వికెట్ల తేడాతో ఓటమి

పాకిస్థాన్‌తో టైటిల్ పోరుకు సిద్ధం



ఢాకా: బుధవారం ఢాకాలో జరిగిన ఆసియా కప్ క్రికెట్ ఫర్ ది బ్లైండ్ 2026 టోర్నమెంట్‌లో ఆతిథ్య బంగ్లాదేశ్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన భారత్, ఫైనల్‌లోకి దూసుకెళ్లింది. దీంతో ఈ నెల 20న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో టైటిల్ పోరుకు రంగం సిద్ధమైంది. లీగ్ దశలో పాకిస్థాన్ చేతిలో ఒక వికెట్ తేడాతో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడానికి ఫైనల్ భారత్‌కు ఒక అవకాశాన్ని కల్పిస్తోంది. ఇక టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న భారత్ బంగ్లాదేశ్‌ను 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 123 పరుగులకే పరిమితం చేసింది. భారత కెప్టెన్ టి. దుర్గారావు 3 ఓవర్లలో 10 పరుగులిచ్చి ఒక వికెట్ తీసి బౌలింగ్ దాడికి నాయకత్వం వహించగా, లోకేష, దేబరాజ్ బెహెరా, సునీల్ రమేష్ తలా ఒక వికెట్ పడగొట్టారు. భారత ఫీల్డర్లు మూడు రనౌట్లు కూడా చేసి ఆతిథ్య జట్టును కట్టడి చేశారు. మహమ్మద్ తహఫీజ్ అజేయంగా 36 పరుగులు చేసి బంగ్లాదేశ్ తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. భారత్ 124 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించి, కేవలం 13.2 ఓవర్లలోనే 124/2 స్కోరు సాధించి, ఇంకా 40 బంతులు మిగిలి ఉండగానే ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. సునీల్ రమేష్ 41 బంతుల్లో ఏడు బౌండరీలతో 153.66 స్ట్రైక్ రేట్‌తో అజేయంగా 63 పరుగులు చేసి బ్యాటింగ్ విభాగానికి నాయకత్వం వహించాడు. సంజయ్ కుమార్ షా 25 బంతుల్లో 32 పరుగులు చేయగా, సుక్రామ్ 15 బంతుల్లో 20 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

రెండో టెస్టులో పాకిస్థాన్ 227 పరుగుల

భారీ ఆధిక్యం

74/ 3తో కుప్పకూలిన శ్రీలంక



రావల్పిండి: బుధవారం జరిగిన రెండో, చివరి క్రికెట్ టెస్టులో శ్రీలంక టాప్‌ఆర్డర్ బ్యాటర్లు మరోసారి పేస్ బౌలింగ్‌ను ఎదుర్కొని విఫలమవడంతో 153 పరుగుల తేడాతో వెనుకబడ్డారు. దీంతో పాకిస్థాన్ మ్యాచ్‌పై గట్టి పట్టు సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో 227 పరుగుల భారీ ఆధిక్యాన్ని కోల్పోయిన శ్రీలంక, రెండో రోజు ఆట ముగిసే సమయానికి 74/3తో కష్టాల్లో పడింది.ఫూజీ ఫోరీ అర్ధ సెంచరీ,రజావుల్లా 42 పరుగుల సహాయంతో పాకిస్థాన్ 325 పరుగులకు ఆలౌట్ అయింది. లహిరు కుమార 5, అసిథా ఫెర్నాండో మూడు వికెట్లు పడగొట్టారు. తొలి సెషన్‌లో కుమార 3 వికెట్లు తీయడంతో పాకిస్థాన్ ఆధిక్యాన్ని తగ్గించుకోవచ్చనే ఆశ శ్రీలంకకు కలిగింది. కానీ ఆ తర్వాత ఫోరీ, రజావుల్లా ఓవర్‌కు 5.5 కంటే ఎక్కువ పరుగులు చేసి ఆధిక్యాన్ని 200 మార్కు దాటించారు. ఫోరీ 54 పరుగుల వద్ద కీపర్ చేతికి చిక్కి అవుటయ్యాడు. ఆ తర్వాత కుమార, రజావుల్లాను 42 పరుగుల వద్ద ఔట్ చేశాడు.

లహిరు ఉదార 7 పరుగుల వద్ద ఉండగా అతని వికెట్ తీసిన తర్వాత ఫాస్ట్ బౌలర్ సాకిబ్ ఖాన్ గాయంతో మైదానం వీడాడు. రజావుల్లా దినేష్ చండిమాల్‌ను డకౌట్ చేసి, ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేసి అతని పేలవమైన టూర్‌కు ముగింపు పలికాడు. వెలుతురు సరిపోకపోవడంతో ఆటను ముందుగానే నిలిపివేసే సమయానికి పసిందు సూరియబండార (18), ధనంజయ డి సిల్వా (24) నాటౌట్‌గా ఉన్నారు.

వరల్డ్ పారా ఛాంపియన్‌షిప్‌లో

సోనాల్‌కు కాంస్యం

థాయ్‌లాండ్: బుధవారం థాయిలాండ్‌లో జరిగిన 2026 ప్రపంచ పారా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో సోనాల్బెన్ పటేల్ మహిళల సింగిల్స్ క్లాస్ 3లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. దీంతో ఆమె పారా టేబుల్ టెన్నిస్ చరిత్రలో ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకం గెలుచుకున్న మొట్టమొదటి భారతీయురాలిగా నిలిచింది. 2020 టోక్యో పారాలింపిక్స్‌లో తొలిసారిగా కీర్తి గడించిన సోనాల్బెన్, ఇటలీకి చెందిన కార్లోట్టా రగజ్జినీ చేతిలో 9-11, 11-6, 7-11, 5-11 తేడాతో ఓడిపోయి మూడో స్థానంలో కాంస్య పతకాన్ని దక్కించుకుంది. ఈ పోటీ నుండి నలుగురు సెమీ ఫైనలిస్టులు కనీసం ఒక పతకంతో తిరిగి రాగా, ఆమె కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. అంతకుముందు జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో, సోనాల్బెన్ బ్రెజిల్‌కు చెందిన థాయ్ క్రీడాకారిణి ఫ్రాగా సెవెరోను 11-9, 11-4, 11-5 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించి, పారా టేబుల్ టెన్నిస్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో భారతదేశానికి మొట్టమొదటి పతకాన్ని ఖాయం చేసింది. దక్షిణ కొరియాకు చెందిన రెండుసార్లు ఆసియా పారా గేమ్స్ పతక విజేత లీ మి గ్యుపై రౌండ్ ఆఫ్ 16లో 12-10, 4-11, 9-11, 11-9, 11-7 తేడాతో హోరాహోరీగా పోరాడి గెలుపొంది పటేల్ ఈ పోటీలో తన ప్రస్థానాన్ని ప్రారంభించింది.



మరోవైపు, 2020 టోక్యో పారాలింపిక్స్ పతక విజేత భవినా దేవి మహిళల సింగిల్స్ క్లాస్ 45 క్వార్టర్ ఫైనల్స్‌లోనే నిష్క్రమించింది.



నేడు కివీస్‌తో టెస్ట్ పోరు

డబ్ల్యుటిసి ఫైనల్ బెర్త్‌కు కీలక సిరీస్



వెల్లింగ్టన్ (న్యూజిలాండ్): టీ20, వన్డే సిరీస్‌లు ముగిసిన అనంతరం, భారత్, న్యూజిలాండ్ ఇప్పుడు రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు సిద్ధమవుతున్నాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2025-27లో భాగంగా న్యూజిలాండ్‌తో ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్ ఈ నెల 19 ప్రారంభం కానుంది. వెల్లింగ్టన్‌లోని బేసిన్ రిజర్వ్ స్టేడియం ఈ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్త్ దక్కించుకోవాలంటే ఈ సిరీస్ గెలిస్తేనే భారత్‌కు ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉంటాయి. ఈ క్రమంలోనే ఈ సిరీస్‌కు టీమిండియా అత్యంత ప్రాధాన్యతను ఇచ్చింది.

టీ20, వన్డే సిరీస్‌లలో ఓటమి చవిచూసిన న్యూజిలాండ్, స్వదేశంలో జరిగే టెస్ట్ సిరీస్‌ను గెలిచి ఆ రెండు సిరీస్ ఓటములకు ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది. అయితే, న్యూజిలాండ్‌లో ఆడిన టెస్టుల్లో భారత జట్టు రికార్డు అంత ఆశాజనకంగా లేదు. 1968లో న్యూజిలాండ్‌లో జరిగిన తొలి టెస్టు నుంచి, ఆ జట్టు కేవలం ఐదు మ్యాచ్‌లలో మాత్రమే విజయం సాధించగలిగింది. భారత్, న్యూజిలాండ్‌ల మధ్య ఇప్పటివరకు మొత్తం 65 టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. ఈ కాలంలో భారత్ 22 మ్యాచ్‌లు గెలవగా, న్యూజిలాండ్ 16 మ్యాచ్‌లు గెలుచుకుంది. 27 టెస్టులు డ్రా అయ్యాయి.

ఈ రెండు జట్లు చివరిసారిగా 2024లో భారత్‌లో టెస్ట్ సిరీస్ ఆడాయి. ఆ సిరీస్‌లో న్యూజిలాండ్, భారత్‌ను 3-0తో వైట్‌వాష్ చేసింది. స్వదేశంలో న్యూజిలాండ్‌పై భారత్‌కు ఇదే తొలి టెస్ట్ సిరీస్ ఓటమి. కాగా ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ ప్రస్తుతం అగ్రస్థానంలో ఉండగా. భారత్ నాలుగో స్థానంలో ఉంది. ఈ సిరీస్‌ను గెలిస్తే, అది ఆ జట్టుకు పెద్ద లాభం చేకూరుస్తుంది. మరోవైపు, కివీస్ స్వదేశంలో తమ ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ప్రయత్నిస్తుంది. టామ్ లాథమ్ సారథ్యంలోని న్యూజిలాండ్, భారత్‌పై గత మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. ముఖ్యంగా, 2014 నుండి టీమ్ ఇండియా న్యూజిలాండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలవలేకపోయింది.

దీంతో కివీస్ భారత్‌పై తమ విజయ పరంపరను కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇక భారత జట్టులోని 16 మంది ఆటగాళ్లలో కేవలం ముగ్గురికి మాత్రమే న్యూజిలాండ్‌లో టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉంది. ఇక న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టులో శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, పర్దీష్ కృష్ణ, ఆకాశ్‌దీప్, సాయి సుదర్శన్, నితీష్ కుమార్, వాషింగ్టన్ సుందర్, మొహమ్మద్ సిరాజ్ సుందర్, గుర్నూర్ సిరాజ్ సుందర్ ఉన్నారు.

హాంగ్‌కాంగ్ ఓపెన్

ఫైనల్స్‌కు లక్ష్య

కౌలూన్: హాంగ్ కాంగ్ ఓపెన్ సూపర్ 500 ఈవెంట్ సెమీఫైనల్‌లో శ్రీకాంత్‌పై 21-16, 16-21, 21-9 తేడాతో విజయం సాధించిన భారత ఆటగాడు లక్ష్య సేన్ బుధవారం బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్ 2026లో బెర్త్ ఖరారు చేసుకున్నాడు. డిసెంబర్ 9 నుండి 13 వరకు చైనాలోని హాంగ్‌జౌలో జరిగే సంవత్సరాంతపు టోర్నమెంట్‌లో టాప్ ఎనిమిది మంది ఆటగాళ్లు పోటీపడతారు. ఈ టోర్నమెంట్‌కు అర్హత సాధించడానికి లక్ష్య (74,180 పాయింట్లు), వతనాబే (73,620 పాయింట్లు) హోరాహోరీగా పోరాడారు. వరల్డ్ టూర్ ఫైనల్స్‌కు ఎంపికయ్యే వారిని నిర్ణయించడానికి హాంగ్‌కాంగ్‌లో జరిగిన ఈవెంట్ చివరి క్వాలిఫైయింగ్ ఈవెంట్. అంతకుముందు ఫ్రెంచ్ ఆటగాడైన ఆర్నాడ్ మెర్కిల్‌పై లక్ష్య 14-21, 21-16, 25-23 తేడాతో కష్టపడి విజయం సాధించిన తర్వాత, హాంగ్‌జౌ రేసులో నిలవాలంటే వటనాబే శ్రీకాంత్‌ను ఓడించాల్సి వచ్చింది. హైలో ఓపెన్ మరియు జపాన్ మాస్టర్స్‌లో వరుసగా టైటిళ్లు గెలుచుకున్న తర్వాత, లక్ష్య ఈ సీజన్‌లో తన ఆటను మలుపు తిప్పుకుని, ఈ ఏడాది బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో స్థానం కోసం బలమైన పోటీదారుగా నిలిచాడు. జపాన్‌లో జరిగిన ఫైనల్‌లో అతను వటనాబేను ఓడించాడు, ఈ ఫలితం అతని అర్హతలో కీలకమైంది.



ఆరు నెలల్లో రూ.1.10 లక్షల కోట్ల

నికర రాబడులు

ప్రభుత్వ రంగ బ్యాంకుల రికార్డు



ముంబయి, నవంబరు 18: భారత ప్రభుత్వ రంగ బ్యాంకులు ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో రూ.1.10 లక్షల కోట్ల నికర లాభాన్ని నమోదు చేశాయి. ఆరు నెలల కాలానికి సంబంధించి ఇప్పటివరకు ఇదే అత్యధిక లాభం కావడం విశేషం. గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే లాభాల్లో 16.9 శాతం వృద్ధి నమోదైంది. కేవలం రుణాల ద్వారా వచ్చే ఆదాయం పెరగడమే కాకుండా రుణ వృద్ధి, మొండి బకాయిల తగ్గుదల, నిర్వహణ వ్యయాల నియంత్రణ వంటి అంశాలు ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభదాయకతను పెంచాయి. ఇదే సమయంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల మొత్తం వ్యాపారం తొలిసారిగా రూ.300 లక్షల కోట్ల మార్కును దాటింది. 2026 సెప్టెంబరు 30 నాటికి ఈ వ్యాపారం రూ.301.6 లక్షల కోట్లకు చేరుకుంది. గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 15.5 శాతం వృద్ధి. ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో బ్యాంకుల మొత్తం అడ్వాన్సులు వార్షిక ప్రాతిపదికన 18.8 శాతం పెరిగి రూ.136.4 లక్షల కోట్లకు చేరాయి. రిటైల్ రుణాలు 17 శాతం పెరిగాయి. వ్యవసాయ రంగానికి ఇచ్చిన రుణాలు 19.5 శాతం, ఎంఎస్ఎంఇ రంగానికి ఇచ్చిన రుణాలు 20.4 శాతం వృద్ధి చెందాయి. ఈ రంగాల్లో రుణాల పంపిణీ పెరగడంతో పెద్ద కార్పొరేట్ సంస్థలకే పరిమితం కాకుండా బ్యాంకులు తమ రుణ వ్యాపారాన్ని విస్తరించుకోగలిగాయి. మరోవైపు, బ్యాంకుల డిపాజిట్లు కూడా 13.1 శాతం పెరిగి రూ.275 లక్షల కోట్లకు చేరాయి. రుణాల వృద్ధితో పోలిస్తే డిపాజిట్ల పెరుగుదల కొంత తక్కువగా ఉన్నప్పటికీ, రుణాల పంపిణీకి అవసరమైన నిధుల సమీకరణకు ఇది తోడ్పడింది. తొలి అర్ధభాగంలో స్థూల నిరర్థక ఆస్తులు 1.69 శాతానికి తగ్గాయి. నికర నిరర్థక ఆస్తులు 0.33 శాతంగా నమోదయ్యాయి. బ్యాంకుల వ్యయ నియంత్రణ చర్యలు కూడా లాభాల వృద్ధికి దోహదపడ్డాయి. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య ప్రభుత్వ రంగ బ్యాంకుల నిర్వహణ లాభం 13.9 శాతం పెరిగి రూ.1.81 లక్షల కోట్లకు చేరింది. వ్యయఆదాయ నిష్పత్తి 191 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 47.38 శాతానికి తగ్గింది.ఒక్కో ఆస్తిపై బ్యాంకుల వ్యయం 1.60 శాతంగా నమోదైంది.

లాభాలకు బ్రేక్..భారీ నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



ముంబయి,నవంబరు 18: వరుసగా రెండు రోజుల లాభాలకు తెరదించుతూ భారత స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాలతో ముగిశాయి. ఇటీవలి ర్యాలీ తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలు దలాల్ స్ట్రీట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బిఎస్ఇ సెన్సెక్స్ 500.38 పాయింట్లు (0.61శాతం) క్షీణించి 82,031.81 వద్ద స్థిరపడగా ఎన్ఎస్ఇ నిఫ్టీ 159.45 పాయింట్లు (0.63శాతం) నష్టపోయి కీలకమైన 25,250 మద్దతు స్థాయి దిగువన 25,227.95 వద్ద ముగిసింది. ఉదయం మార్కెట్ ప్రారంభం నుంచే అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. మంగళవారం నాటి 25,387.40 ముగింపుతో పోలిస్తే బుధవారం ఉదయం 25,323.15 వద్ద బలహీనంగా మొదలైన నిఫ్టీ, ఇంట్రాడేలో ఒక దశలో 25,172.10 కనిష్ఠ స్థాయిని తాకింది. అదేవిధంగా సెన్సెక్స్ కూడా మధ్యాహ్నం ట్రేడింగ్‌లో ఏకంగా 723 పాయింట్లకుపైగా కుప్పకూలి 81,808.24 స్థాయికి పడిపోయినప్పటికీ, చివరి గంటలో బ్యాంకింగ్, ఫార్మా షేర్ల అండతో కొంతమేర నష్టాలను పూడ్చుకుంది. మార్కెట్ క్యాప్ కూడా బలహీనంగా నమోదైంది. బిఎస్ఇలో సుమారు 1,448 షేర్లు లాభపడగా, ఏకంగా 2,800 షేర్లు నష్టాల్లో ముగిశాయి, మరో 169 షేర్లలో ఎటు వంటి మార్పు లేదు. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 1.22 శాతం, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.35 శాతం మేర పడిపోయాయి. నిఫ్టీ 50 సూచీలో వినియోగ వస్తువులు, లోహాలు, ఆర్థిక రంగ షేర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ప్రధానంగా టైటాన్ కంపెనీ, హిందాల్కో ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, బిఎస్ఇ లిమిటెడ్, బజాజ్ ఫైనాన్స్ భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి.

మరోవైపు, ప్రభుత్వ రంగ దిగ్గజం ఎస్‌బిఐ, సిప్లా, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ఐటిసి,అపోలో హాస్పిటల్స్ వంటి షేర్లు కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో నిలిచి సూచీల పతనాన్ని కొంతవరకు అడ్డుకున్నాయి. రంగాల వారీగా పరిశీలిస్తే నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ సూచీ అత్యధికంగా 3 శాతం కుప్పకూలగా, నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 2.4 శాతం క్షీణించింది. అంతర్జాతీయ మార్కెట్లో లోహాల ధరల పతనం, డాలర్ బలోపేతం మెటల్ షేర్లను దెబ్బతీశాయి. ఆటో, ఐటీ రంగాల సూచీలు చెరో 1 శాతానికి పైగా నష్టపోయాయి. ఎఐ కాంట్రాక్టుల రీసెట్ ఒత్తిళ్లతో ఐటీ షేర్లలో అమ్మకాలు కొనసాగాయి. దీనికి భిన్నంగా, డిఫెన్సివ్ రంగాలైన ఫార్మా, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు చెరో 0.4 శాతం చొప్పున లాభపడి మార్కెట్‌కు కొంత ఊరటనిచ్చాయి. అంతర్జాతీయ పరిణామాలను గమనిస్తే మంగళవారం రాత్రి అమెరికా మార్కెట్లు భారీ నష్టాలతో ముగియడం ఆసియా, భారత మార్కెట్లపై ప్రభావం చూపింది. డౌ జోన్స్ 1.64 శాతం, ఎస్ పి 500 సూచీ 1.03 శాతం పడిపోయాయి. బుధవారం ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా కోస్పీ 1.9శాతం, తైవాన్ సూచీలు లాభపడటం, యూఎస్ ఫ్యూచర్స్ సానుకూలంగా కదలడం కొంత సానుకూల అంశం. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 92.97 డాలర్లవద్ద ట్రేడవుతుండగా డాలరుతో రూపాయి మారకం విలువలు 93.44గా కొనసాగింది. ఎంసిఎక్స్‌లో డిసెంబరు నాలుగునాటి సెటిల్‌మెంట్ ధరలు 2.44శాతం క్షీణించి పదిగ్రాములు రూ.1,31,079గా కొనసాగాయి. నవంబరు నెలలో ఇప్పటివరకు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు భారత ఈక్విటీలలో రికార్డు స్థాయిలో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టడం దీర్ఘకాలికంగా మార్కెట్‌కు బలమైన అండగా నిలుస్తోందని అంచనా.

12.3%కి టోకుధరల సూచీ ద్రవ్యోల్బణం

న్యూఢిల్లీ,నవంబరు 18: నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల సామాన్య, మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్‌ను పూర్తిగా కుదేలు చేస్తోంది. ఇప్పటికే ఆకాశాన్నంటిన కూరగాయలు, పప్పులు, వంట నూనెల ధరలతో సతమతమవుతున్న ప్రజలకు తాజా ద్రవ్యోల్బణం గణాంకాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో టోకు ద్రవ్యోల్బణం నాలుగేళ్ల గరిష్ట స్థాయికి చేరుకుంది. అక్టోబర్ నెలలో ఏకంగా 12.3గా నమోదవ్వడం, వరుసగా రెండో నెల కూడా రెండంకెల స్థాయిలోనే కొనసాగడం ఆర్థిక వర్గాలను కలవరపెడుతోంది. టోకు ధరల పెరుగుదల ప్రభావం క్రమంగా రిటైల్ మార్కెట్‌పై పడితే, రానున్న రోజుల్లో నిత్యావసరాల ధరలు మరింత భగ్గుమనే ప్రమాదం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దిగువ మధ్య తరగతి ప్రజలు బయట హోటళ్లలో తినడం పూర్తిగా మానేయగా, మధ్యతరగతి కుటుంబాలు షాపింగ్, వినోద ఖర్చులకు కత్తెర వేస్తున్నాయి. సగానికి పైగా కుటుంబాలు నిత్యావసర వస్తువులను చాలా పరిమితంగా కొనుగోలు చేస్తున్నాయి. చాలా మంది పాలు, పాల ఉత్పత్తులు, ఇతర ప్రోటీన్ ఆహార పదార్థాల వాడకాన్ని తగ్గించుకోగా పండ్లు, కూరగాయల కొనుగోళ్లపైనా నియంత్రణ పెట్టుకుంటున్నారు. ఖరీదైన బ్రాండ్లు వాడే వారంతా ఇప్పుడు తక్కువ ధరకు లభించే సాధారణ బ్రాండ్ల వైపు మొగ్గు చూపుతున్నారు.

ఇంటి ఖర్చులు గడవక కొందరు తమ పొదుపు సొమ్మును వాడుకుంటుంటే, మరికొందరు అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ద్రవ్యోల్బణం ఇంతలా పెరగడానికి ప్రధానంగా ఇంధనం, విద్యుత్, తయారీ రంగాల్లో ధరల పెరుగుదలే కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అక్టోబర్ నెలలో ఇంధనం, విద్యుత్ విభాగంలో ద్రవ్యోల్బణం 26 నుంచి ఏకంగా 33 శాతానికి ఎగబాకింది. ముఖ్యంగా ముడి చమురు, సహజ వాయువు ధరల పెరుగుదల ప్రభావం తీవ్రంగా ఉంది ఈ విభాగంలో ద్రవ్యోల్బణం 57.3 శాతం నుంచి 70.8 శాతానికి చేరుకుంది. మరోవైపు, మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలోనూ ద్రవ్యోల్బణం 9.5 శాతంగా నమోదైంది.

కనీస పింఛను రూ.3వేలు!

నేడు ఇపిఎఫ్‌వో సిబిటి భేటీ



న్యూఢిల్లీ,నవంబరు 18: కనీస పింఛన్ ను రూ.1000 నుంచి రూ.3000 వేలకు పెంచే అవకాశం కనిపిస్తోంది. ఇందుకు సంబంధించి నిర్ణయం తీసుకోవడానికి గురువారం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశం కానుంది. ఈ సమావేశంలో కనీస పెన్షన్‌పై ఒక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. అయితే కనీస పింఛన్ రూ.3000 సరిపోవని కార్మిక సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగులు చెబుతున్నారు. తమ మెడిసిన్స్ ఖర్చుకు కూడా అవి సరిపోవని చెబుతున్నారు. కనీస పెన్షన్ రూ.7,500 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇపిఎఫ్ఒ సంస్థ వద్ద 13 శాతంతో వృద్ధి చెందుతున్న రూ.11 లక్షల కోట్ల కార్పస్ ఉందని ఉద్యోగ సంఘాలు ఆరోపి స్తున్నాయి. అయితే 2018 నాటి లెక్కలు చూపిస్తూ ఆర్థిక లోటు అని అధిక పింఛన్ ఇవ్వడం లేదని పేర్కొంటున్నారు.

ఇవే కాకుండా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ముందు పలు డిమాండ్లు ఉంచారు. కాగా పింఛన్‌కు సంబంధించి పిఎఫ్ ఖాతా ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ రాదు. పింఛన్ పొందాలంటే 10 సంవత్సరాల పాటు పిఎఫ్ చందా చెల్లించాలి. అప్పుడు ఆ ఉద్యోగి ఇపిఎస్‌కు అర్హుడు అవుతారు. అతనికి 58 యేళ్ల నిండిన తర్వాత పింఛన్ వస్తుంది. ఒక వేళ పిఎఫ్ చందా 10 సంవత్సరాలు చెల్లించకుంటే ఆ ఉద్యోగి ఉద్యోగం మానేసినప్పుడు పిఎఫ్ డబ్బులతో పాటు ఇపిఎస్ లో జమ అయిన మొత్తాన్ని విత్ డ్రా చేసుకోవచ్చు. ఉద్యోగం మానేసిన రెండునెలల తర్వాత పిఎఫ్, ఇపిఎస్ ఫండ్‌ను విత్ డ్రా చేసుకోవచ్చు. ఇపిఎఫ్ఒ ఈ మధ్య పిఎఫ్ కనీస జీతాన్ని రూ.25 వేలకు పెంచింది. ఉదాహరణకు ఒక ఉద్యోగి జీతం రూ.25,000 అనుకుంటే అతని జీతంలో పిఎఫ్ ఖాతాకు రూ.3 వేలు చందాగా వెళ్తుంది. అయితే కొన్ని కంపెనీలు మొత్తం ఉద్యోగి ఖాత నుంచే కట్ చేస్తారు. దీంతో ఉద్యోగి జీతంలో దాదాపు రూ.6 వేలు కట్ అయ్యే అవకాశం ఉంది.

పెచ్చుతగ్గుల్లో బులియన్ మార్కెట్

వెండిధరల్లోను భారీ పతనం



ముంబయి,నవంబరు 18: దేశీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా పతనమయ్యాయి. గత కొన్ని రోజులుగా బులియన్ మార్కెట్ తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతూ వస్తోంది. దీనికి కారణం పశ్చిమాసియాలో నెలకున్న యుద్ధ పరిస్థితులు అని చెప్పవచ్చు. దీంతో పసిడి ధరలు గత వారం భారీగా ర్యాలీ నమోదు చేశాయి. అయితే ఈ వారం పసిడి ప్రియులకు ఊరట కలిగిస్తూ ధరలు భారీగా పతనమయ్యాయి. అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలు, ఫెడ్ రేట్ల వడ్డీ అంశాలు పెట్టుబడిదారులను డాలర్ వైపుకు మళ్లిస్తున్నాయి. దీంతో బంగారంమీద నుంచి పెట్టుబడులను అటు వైపు మళ్లిస్తున్నారు ఇన్వెస్టర్లు. బుధవారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే.. 24 క్యారట్ల గ్రాము ధర రూ.278 తగ్గి రూ.13,326 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.255 తగ్గి రూ.12,215 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.209 తగ్గి రూ.994 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే10 గ్రాముల24 క్యారట్లబంగారం ధర రూ.2,780 తగ్గి రూ.1,33,260 దగ్గర ట్రేడ్ అయింది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,550 తగ్గి రూ.1,22,150 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.2.090 తగ్గి రూ.99,940 గా నమోదైంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,33,260 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,22,150 పలుకుతోంది.

ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,00,000 గా నమోదైంది.ముంబై నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.2,780 తగ్గి రూ.1,33,260 లుగాను, 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.2,550 తగ్గి రూ.1,22,150 పలికితే 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.2.090 తగ్గి రూ.99,940 గా నమోదైంది. ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,33,410లుగాను, 22 క్యారట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.1,22,300లుగాను, 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,00,100 గా నమోదైంది. ఇక అహమ్మదాబాద్ లో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,33,310 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బ్ది ధర రూ.1,22,200 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.9,999గా నమోదైంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Superior Printers (P) Ltd. and published at Plot No.4-40/1, Alugunuru, 'X' Roads, Karimnagar-505527. Ph:2223355,2277034, 35, FAX: 2277036; Editor : *